
ఆంధ్రపత్రిక


సచిత్ర వార పత్రిక



అణాలు
3-9-54

NDHRA PATRIKA ILLUSTRATED





మలి సంజెలో
మబ్బుపింజెలు

★

మండుటెండలో
కుప్పనూర్పిళ్ళు

ఫొటోలు పి సి. ఎమ్
ఈశ్వర బాబు
(మద్రాసు)

సంవత్సర చందా
రు. 12-0-0
విడిప్రతిక 4 అ


ఆంధ్రపత్రిక

సచిత్రవారపత్రిక

Founder : K. NAGESWARA RAO

సంపుటము 48
సంచిక 2
8-9-54

జయ భాద్రపద శుద్ధ దశమి బుధవారం



తిరుపతి శ్రీ వెంకటేశ్వర విశ్వకళాశాల భవనం.

(సెప్టెంబరు 8-వ తేదీన తిరుపతి శ్రీ వెంకటేశ్వర విశ్వకళాపరిషత్తు స్థాపించ బడింది)

విషయానుక్రమణిక

ముఖచిత్రం: అశోకా వారి "ఎన్ మగళ్" తమిళ చిత్రములో ఎస్. వరలక్ష్మి.

కాలక్షేపం—	2
దొంగా - దొర—	5
వంతెనపై రిక్షా—	11
దావా ఎడబాటు—	12
చాకిరి—	19
వనితాలోకం—	21
విడాకులు: విమర్శలు	23
స్వయంసిద్ధ—	25
భార్యాభర్తలు—	32
మా చిట్టిపాప—	37
అన్నా-చిన్నా (సీరియల్)-	38
తోడు దొంగలు—	44
సినిమా—	50
విజ్ఞానవీథులు—	55

కాలక్షేపం

చింతితమున్ సుఖింపఁగ
జాలవె చాల విశాలసౌధముల్?
కాంతల సంగమున్, మధుర
గానములున్, వివరించిచూడ? సం
భ్రాంత పతంగ పక్ష భవ
మారుత మాత విధూత దీపికా
కాంతి చలంబు, సర్వ మని,
కానల కేగిరి పండితోత్తముల్.

తా॥ విశాలమైన మేడలు పటా సుఖము నియ్యజాలవా? కాంతలతోడి సాంగత్యము గాని, తియ్యని సంగీతముగాని, యోచించి చూడగా నిత్య సుఖము నియ్యజాలవా? సంభ్రాంతిచేత చుట్టూ మూగిన రెక్కల పురుగుల రెక్కల కదలికవల్ల పుట్టిన గాలి చేత అటూ ఇటూ కదిలింపబడిన దీప కాంతి వలె చలించేవి యీ సర్వమున్నూ అని ఎంచి పండితోత్తములైనవారు కానలకు అనగా అడవులకు వెళ్ళిరి.

ఇంటికంటె గుడిపదిలం కావచ్చు. కాని భగవంతుని సముఖంలో ఉన్నప్పటికీ, సాక్షాత్తు స్వామి సన్నిధానంలోనే ఉన్నప్పటికీ, అర్చకుడైనంతమాత్రంచేత అతనికి ఆత్మ సాక్షాత్కారం కాదు. దధ్యోదనం మీద ఉన్న ధ్యాన తత్పరత, చక్రపొంగలి కోసం చేసే జపం, పులిహోరయెడల ఉన్న పూజ్యభావం, స్వామిమీద ఉండదు. నిన్నటిదినం పులిహోరవు ఉన్నంత ఘాటు గాని, ఘుమఘుమగాని నేడు రాలేదనే చింత ఎక్కువైనకొద్దీ; పులిహోరలో చింతపండు ఎక్కువైనదనే చింత ఎక్కువైనకొద్దీ; భగవంతునిమీద చింత తక్కువవుతుంది. అంతేకాదు. యీ గుళ్లో అర్చకత్వం "నాది" అనే ధైర్యం అతని వృత్తికీ, ప్రవృత్తికీ అసలు పునాది. తన అర్చకత్వానికి పోటీగా యింకొకడు వస్తే సహించడు. ఈగుళ్లో ఉన్న స్వామి, "నాస్వామి" అనే భావం "సర్వస్వామ్య సంకలితం"— స్వామిమీద భక్తి ఆ అసామికి లేదు. తన "స్వామ్యం" యెడల, తన అర్చకత్వపు హక్కు భుక్తముల విషయంలో గట్టి పట్టుదల ఉంది. అది పొట్టకూటికోరకైన పట్టుదల. "సామి నిన్నే కోరియున్నానురా!" అని గాని, "సామి నీపై మరులుకొన్నానురా!" అని గాని జావళీలుపాడే దేవదాసీలు చేసే పని కూడా దేవుడు గుళ్లో జరిగే దేవతార్చనలో భాగమే—ఏదైనా పది ఎకరాల మాన్యం దేవునకు ఉంటే, ఆ మాన్యంవల్ల ధాన్యం లభిస్తే, ఆ దేవుని మీద ధ్యానం వారికి ఉంటుంది. ఉన్నమాట తిన్నగా సూటిగా చెప్పవలెనంటే, స్వామి సొత్తు మనకు భుక్తం అయినంతవరకూ స్వామిమీద మనకు భక్తి—అంతేకాదు. మన హక్కు, మన స్వామ్యం మనకు ఉన్నదంటే, మన కామ్యార్థం మనకు తీరినట్లే భావిస్తాం. తరించినట్లే భావిస్తాం—

"నాది" అనేభావప్రభావంవల్ల అనాది నుండియు మానవుడు పరమానందభరితుడవుతూ ఉన్నాడు. 'భగవంతుడు' కూడా నావాడు అయితేనే నాకు భగవంతుని మీద భక్తి. గోపికలుమాత్రమే వెర్రిగొల్ల వాళ్లు కారు. గోపికలవలె కోరికలున్న వాళ్లు లోకంలో కోరినంతమంది ఉన్నారు. "కృష్ణుడు నావాడు" అని ఒక గోపిక కృష్ణుణ్ని రిజర్వు చేసుకుంది. కాని, "శ్రీకృష్ణులవారి ఖాతా అంతా నావద్దనే ఉంది" అని ఇంకొక గోపిక చంక యెగరవేసింది. "కృష్ణుడంటే నే నేను,— నేనంటే నే కృష్ణుడు. ఆయనను నా కొంగుకు ముడివేశాను—స్వామి నాకొంగు బంగారం" అని రాధవంటి ధీర సవాలు చేసింది. "కృష్ణుడు నా వాడు—నా కృష్ణుణ్ని ఇంకొకతె వచ్చి మచ్చిక ఎట్లా చేయగలదో చూస్తాను" అని రాధ [illegible] కట్టింది. వ్రేపల్లెవాడలోని గోపిక లెవరికీ లేని సంపూర్ణమైనహక్కు తనకు ఉన్నదని చాటించి ఇందుకు అభ్యంతరముగాని, ఆక్షేపణగాని చెప్పగల వాళ్ళెవరో రండి అని ధిక్కరించినట్లుగా "బస్తీమే సవాల్" అంది. తన యావజ్జీవం తనస్త్రీ

ధనంగా అనుభవించడానికి తనకు అధికారం ఉన్నదన్నది. శ్రీకృష్ణుడంటే తనకు బిల్ మక్తా చేసిరాతుకం ట్రస్టు యిజారాకు తీసికొన్న బృందావనం అనినీ, శిస్తుదస్తులేని పర్యవసానం యీనాం అగ్రహారమనినీ, శాశ్వతజిరాయితీ హక్కు భుక్తం గల భూమి అనినీ భావించింది సత్యభామ. యింతకంటె యింకో మెట్టు పైకి వెళ్ళింది. శ్రీకృష్ణుడు "సారజాలగలదా నా యానతికి?" అని ఆకుటిలకుంతల తనకు మీసం లేకపోయినా మీసం దువ్వింది స్వామివారి మీసమే లాగి, ఆయన చెవులకు తాటియాకులు కట్టగలనని పందెముకట్టింది. ఆయనను అమ్మివేయుటకుకూడా సిద్ధమైంది. తనకు స్వామివారి తిరుజలనిధి నిక్షేపాదులయందున్నా ఆయనయందున్న విశ్వరూపమందున్నా దానాధమన వినిమయ విక్రయాధికారములు ఉన్నవన్నట్లుగా ప్రవర్తించింది. స్వామివారియందు తనకు సర్వాధికారములు సంక్రమించినవనే సంతోషం సత్యభామ నిత్యభావంగా ఉండేది ఈ విధంగా భక్తిభావంలోకూడా, మన ఐహిక, ప్రాపంచిక, లౌకిక హక్కు భుక్తములతో కూడిన ఆనందమే అవతరిస్తూ ఉంటుంది. "నాది" అనే హక్కు అధికారం లేకపోతే, ఆనందమే లేదన్నట్లుగా ప్రవర్తించడం మన చిత్తప్రవృత్తి. ప్రక్కయింట్లో గులాబి చెట్టుకు గంపెడు పూలు పూసినవని చూపించినప్పుడు, ఆ పూలచెట్లను చూచి సంతోషించదు సత్యభామ— "వాళ్ళ దొడ్లో గులాబి పూలు విచ్చితే నాకేమి? పుచ్చితే నాకేమి? వాళ్ళ రోజా చెట్టు వాళ్ళది—అరిగో జాలు నా శిరోజాలలోకి వస్తాయా?" అని ప్రశ్నిస్తుంది. పారిజాతపుష్పంకోసమయినా దేవి యీవిధంగా తగాదా చేసింది. కానీ, ఆ విరులు ఆమె కురులలో అలంకరించితే, ఆనందించి అంతటితో తృప్తి పడుతుందా? అదికూడా అనుమానమే. ఆ పారిజాత వృక్షాన్ని తన పెరటిలో నాటితే ఆ పెకరవు తీరుతుంది. కాని, సకలాభీష్టములను సిద్ధింపజేయగల్గిన ఆ దేవతా వృక్షము, "నా సొంత సొత్తుగా ఉండాలి" అనే భావంలో అహంభావం ఉంది. అదితన అధికారంలో ఉన్నదను ఆనందంలోనే మమకారం ఉంది. అటువంటి అధికారం చలాయించి ఆనందం అనుభవించాలని ఎంచి అమ్మగారు స్వామివారి విషయంలో భక్తి ప్రపత్తులతో ప్రవర్తించడం ప్రపంచానికి ప్రత్యక్షప్రమాణమైంది. ఈ హక్కు అధికారంలో ఉన్న ఆనందం తప్ప మరొక విధమైన ఆనందం అమ్మగారికి తెలియదు. ఆ విషయమే తులాభారం నాటకంలో తులతూచినట్లుగా సత్యభామకూ రుక్మిణీదేవికీ ఉన్నటువంటి వ్యత్యాసమును నారదులవారు సత్యభామకు చూపించవలసి వచ్చింది. అధికారానందంకంటె మించిన నిర్వికారానందం రుక్మిణీదేవి భక్తిలో ఉన్నదని నడిబజారులో కాటా వేసి బాహాటంగా వెల్లడించారు.

ప్రక్కయింట్లో నుంచి చక్కని నాగస్వర మేళం వీనులవిందుగా వినిపిస్తే ఆ సంగీతం విని ఆనందించవచ్చు— కాని, వాళ్ళ యింట్లో మంగళ వాద్య మేళము లు చేస్తే, మనయింట్లో మనం సంతోషించడం ఎందుకు? అని ప్రశ్నించే ప్రజ్ఞావంతులున్నారు. చక్కని సంగీతం శ్రావ్యంగా వినిపిస్తే, ఆ సంగీతం మన యింట్లోది కాదనే భావంతో విని ఆనందించక పోవడంవల్ల, మనకొక అసంతృప్తి అంతకంతకు అతివ్యాప్తమవుతూ ఉంటుంది. మేడలు, మిద్దెలు గల వీధి కంటికి యింపుగా ఉండదని చెప్పలేము నిలువుటద్దములవలె తళతళలాడుతూ నిగనిగలాడే చలువరాళ్లతో ఆగ్రానగరంలో యమునానది ఒడ్డున నిర్మింపబడిన తాజమహాలును చూచి అహా హా! యని ఆనందించడంలో అపసవ్యం ఏమైనా ఉన్నదనగలమా? మన యింటి ప్రక్కనున్న సాహుకారు మయసభవంటి రమ్యహార్మ్యం నిర్మించి, "గృహప్రవేశ మహోత్సవమునకు" మీరు విచ్చేసి నన్నానందింపజేయవలె"నని ఆహ్వానిస్తే, ఆ మేడ చూచి దాని శిల్పకళాసౌందర్యం చూచి "ధన్యోస్మి! ధన్యోస్మి!" అనగలిగినవాళ్ళే ఆ యింటి యజమానిని ఆశీర్వదించగల్గినవాళ్లు — ఆ రీతిగా ఆశీర్వదించలేనివాళ్ల కళ్లలో ఉన్నది కుళ్లు— "అంత పెద్ద మేడ కట్టినాడనే కన్నెఱ్ఱకు మించిన నేత్రవ్యాధి యింకొకటి లేదు. అది నేత్ర వైద్యుల శస్త్రచికిత్సలకు లోబడని లోలోపలి వ్యాధి — ఈ వ్యాధి ఉన్నంతకాలమూ సుఖం లేదు. ఆనందం లేదు.

అయితే అంత సొంతసౌధం తాము కట్టుకొన్న తర్వాత, ఆ విశాల సౌధంలో తాము కాపురం పెట్టిన తర్వాత, యీ కన్నెఱ్ఱ వ్యాధి క్రమేణా తగ్గవచ్చుననే భ్రమ ఒకటి ఉంటుంది. ఆ భ్రమ తీరడానికి పడేశ్రమ యింతా అంతా కాదు— అందుకనే యిల్లు కట్టి చూడు, పెళ్ళి చేసి చూడు అనే వాక్యం వేదవాక్యం అయిపోయింది. అవనిలో లీనమై పోయినవాడు ఆ శిల్పకల్పనలో ఐక్యమై పోలేడు. అశోక మహాకావ్యంగా నడుస్తుంది— ధననందనలోనే కవనం కూడా నడుస్తుంది. "వాణీ రాణీ" అంటారు కవి. ఆ రాణీ కాలి పారాణితో శోభాయమానంగా అలంకరింపబడిన పదరాజ విరాజితం నా కావ్యం అంటూ తాను, పద్మావతీ చరణ చారణ చక్రవర్తిని అని చెప్పుకున్నాడు, గీతగోవిందమును వ్రాసిన జయదేవ మహాకవి — పద్మావతి పాదములకు దాసుడైనట్లుగానే తన గీతపాదమునకు తాను దాసుడై, తన గానమునకు తానే లోబడినాడు. కవి బ్రహ్మ కల్పించిన కావ్యసారస్వతములో కవి లీనమై పోయినాడు. సరస్వతికి బ్రహ్మ కర్తయు భర్తయువాడు. దానిని విడనాడలేని దాసుడైనాడు. గిబ్బను అనే సుప్రసిద్ధాంగ్లేయ విద్వాంసుడు "రోమను సామ్రాజ్య పతనపర్యవసానము" అనే గొప్ప గ్రంథమును రచించాడు. ఆ గ్రంథ రచనలో గిబ్బను పండితుడు ఉబ్బి తబ్బిబ్బయిపోయినాడు. గ్రంథం పూర్తి అయిన రోజున అంతటితో ఆయన తన జీవితయాత్ర పూర్తి అయినట్లుగా దుఃఖించాడు. వెర్రిసంగతిలాగున [illegible]. కవిత్వంలో ఉన్న వైచిత్ర్యగుణం అది. ఇల్లు కట్టితే కూడా [illegible] ఆ శిల్పంలో మునిగితేలేవాళ్లున్నారు. కిటికీలు, ద్వారబంధాలు ఎంతెంతైనా ఉండాలో లెక్కలు వేస్తూ రాత్రి ఎంత పొద్దుపోయినా నిద్రపోకుండా మేస్త్రీలతో మంతనాలు చేస్తూ మేలుకొనేవాళ్లు ఉన్నారు. ఆ ద్వారబంధాలు భవబంధాలు లాగున రాత్రి నిద్దురలో కలలో కన్పిస్తాయి— ఏ దూలం ఎంత ఉండవలెనో సమూలంగా తెలిసికోవాలి.

కోటయ్యగారనే బ్రాహ్మణుడు చాలా కష్టపడే మనిషి— ఏ పని చేసినా స్వయంగా చేసుకుంటేనే గాని ఆయనకు తృప్తి లేదు. గంట చేసుకున్నా సరే స్వయంపాకం చేసుకోవాలి. అందువల్ల ఆయనను స్వయంపాకం కోటయ్యగారని పిలిచేవారు. ఆయన సంపాదించిన సొమ్ముతో సొగసైన మేడ కట్టవలెనని అదివరకే అనేక సంవత్సరాల నుంచీ పంచవర్ష ప్రణాళికలు తయారుచేస్తూ ఉండేవాడు. పునాదులు తీయించాడు ఏ గది ఎంత ఉండాలో, ఎట్లా ఉండాలో నిర్ధారణ చేయడానికి ప్రతి యింటిలోనికి ప్రవేశించి పరీక్షించి, పరిపరివిధాలు లెక్కలువేసేవాడు. పొడుగులు వెడల్పులు

★ కాలక్షేపం ★

లెక్కలు ఆయన మెదడులో పడుగు పేకల వలె అడుతూ ఉండేవి. మేడ చాలావరకు పూర్తి అవుతోంది. గోడలు లేచిన కొద్దీ, ఆయనకోరికలు, ఆయన ఉత్సాహంకూడా ఆకాశంలోకి వ్యాపించి మిన్ను ముట్టుతోంది. పైన డాబా వేయడం కూడా అయింది. రేపో ఎల్లుండో గృహప్రవేశం అనుకుంటున్నారు. కోటయ్యగారి యిల్లు కట్టడం పని అసంపూర్తిగా ఉండగానే గృహప్రవేశం కావాలని అనుభవజ్ఞులైన ఆప్తులందరూ అన్నారు. అందుకు ఆయన ఆక్షేపణ చెప్పలేదు. కాని రోడ్డు మీద ఏ పెద్దమనిషి అయినా వెళ్తూ ఉంటే "ఏమండోయ్! ఏదో పనిమీద వెళ్తున్నట్టున్నారు. రండి, లోపలికి. మా కుటీరం కొత్త చూచి వెళ్ళుదురు" అని పిలిచేవాడు.

రంగయ్యగారంటే కోటయ్యగారికి సన్నిహిత స్నేహం — ఆయన ఆప్తమిత్రులలో అపత్కాల మిత్రుడంటే రంగయ్యగారినే చెప్పి ఇంకొకరి పేరు చెప్పాలి. సాయంకాలం ప్రాదుర్భవించింది — ఆ కొత్త కట్టడం ముందుగా రంగయ్య ఏదో పనిమీద పోతూ ఉంటే కోటయ్య చూశాడు. "లోపలికి రాకుండానే, మామూలు తినన్నట్టుగా పోతావేం? రావోయి రంగయ్యా!" అని కోటయ్య పిలిచాడు. వెంటనే కొత్త యింటి డాబా మీదకు రంగయ్యను తీసికొని వెళ్ళి తన గృహ నిర్మాణమూ, దానిచుట్టూ ఉన్న ఆవరణ కొలప్రమాణమూ చర్చించడం ప్రారంభించాడు. చుట్టూ ఉన్న ఆవరణలో మేలైన కొబ్బరి చెట్లు వాటిస్తే మంచిదని రంగయ్య సలహా యిచ్చాడు. కాని కొబ్బరి చెట్లను అధికంగా అతి సమీపంగా నాటించవద్దని సలహాయిచ్చాడు. ఆ మాటమీద, కోటయ్య తనకు ఆమాత్రం ఆరామ ప్రతిష్ఠాజ్ఞానం లేదంటే అప్రతిష్ఠగా భావించి, రంగయ్యకు తెలియని కొల్తలూ లెక్కలూకూడా తనకు తెలియునని విషయం స్పష్టీకరించవలెనని సంకల్పించాడు. ఆ కొత్తడాబామీద చుట్టూ పిట్టగోడ యింకా కట్టలేదు. ఆ డాబా మీదనే రంగయ్య ఎదురుగా కోటయ్య నిల్చుండి సరదాగా సంభాషిస్తున్నాడు. ఒక్కొక్క కొబ్బరిమొక్కను ముఖ్యంగా మూడుగజాల దూరంగా నాటవలసి ఉంటుందని కోటయ్య వివరించి చెప్పవలెనని ఎంచి, అంగలు వెనుకకు వేస్తూ, "ఇదిగో ఇక్కడ ఒక మొక్క" అన్నాడు. ఇంకో రెండుమూడంగలు వెనుకకు వేసి "ఇదిగో ఇక్కడ రెండో మొక్క!" అన్నాడో లేదో, ఆ డాబా అంచుమీదనుంచి వెనుకకు పడిపోయినాడు కోటయ్య. కాని, అక్కడనే ఇసుకదిబ్బ ఒకటి ఉండడంవల్ల దానిమీదపడి ధ్యానముద్రలో పడినట్టుగా స్పృహతప్పి ఉన్నాడు. వెంటనే రంగయ్య కురంగంలాగున చంగున డాబా దిగి క్రిందకువెళ్ళి, కోటయ్య ముఖంమీద చన్నీళ్లు జల్లి, స్పృశించి స్పృహవచ్చేటట్టు చేసినాడు. అతనికి కొంతసేపటికి సేదతీర్చి యింట్లోకిచేర్చి మంచంమీద పరుండబెట్టి వైద్యులను రప్పించాడు. కోటయ్యకు గండం తప్పిందన్నారు కాని, కాలి ఎముక పూర్తిగా విరిగిందన్నారు. ఇంతకాలం బాగాలేదన్నారు. మరుసటిరోజుకు నిర్ణయింపబడిన గృహప్రవేశ ముహూర్తంలో గ్రహదోషం ఉన్నదన్నారు. కాదు కాదు. ఆ ముహూర్తం పెట్టిన సిద్ధాంతిగారిదే యీ బుద్ధిదోషం అన్నారు. అసలు యీ యిల్లు ప్రారంభించిన వేళావిశేషం మంచిదికాదని యిల్లాలు గగ్గోలు పెట్టింది. మేడ కట్టినంత కాలమూ యిటువంటి అపశ్రుతి రానేలేదు. ఆ భవనంలో, ఆ భవనం చుట్టూ వెలయవలసిన వనంలో ఆనందించాలని గాలిమేడలు కట్టినాడు. "ఆ" వైకుంఠపురంబులో నగరిలో నా మూల సౌధంబు దాపల మందార వనాంతరం అన్నట్టుగా కోటయ్యకు కోటికోరికలు లీల కలికలు లాగున అతని మనస్సుకొక తేజస్సు నిచ్చాయి.

కాని, ఆ కోరికలనెడి దీపపుకాంతుల చుట్టూ, "దాది" అనే భ్రాంతి కళల రెక్కల పురుగులుకూడా ఎగురుతున్నాయి. ఆ రెక్కల పురుగుల రెక్కలు కదలికవల్ల పుట్టినగాలిచేత ఒక్కక్షణంలో ఆ దీప కళిక అటూ యిటూ చలించింది. అంతటితో చాలించింది ఆ దీపం తన పటాటోపం.

"సంక్రాంత పతంగ పక్షధర మారుత ఘాత విధూత దీపికా కాంతి చలంబు, సర్వమును" కోటయ్య తేటతెల్లంగా గ్రహించి, స్వగృహం అనే మోహం తన్ను పీడించిన గ్రహం అన్నాడు. అధికారానందం అధికంగా అనుభవించాలని ఎంచి, "నాది" అనే పునాదిమీద కట్టినటువంటి, ఆకాశసౌధ మాలిక అక్కరలేదన్నాడు.

"సంతతమున్ సుఖంబొసగజాలవ చాల విశాలసౌధముల్" అనే ప్రశ్నకు కోటయ్య మాత్రమేకాదు పండిత కోటికూడా జవాబని తెలియజాలదు. ★

దొంగా - దొర

అందే నారాయణస్వామి

"కొంప కూలిపోయింది బాబో"

"యేం కొంప కూలిపోవడం యేమిటి సుబ్బయ్యా?" అన్నాడు సిగరెట్టు పొగ వదులుతూ వేణుగోపాలం

అవతల కుర్చీలో కూర్చున్న వేణుగోపాలం స్నేహితుడు మూర్తి కళ్లప్పగించి ఆలకిస్తున్నాడు

"వందరూపాయలు అడిపాట్టన పెట్టానండి రొద్దును మారకంయేసి మంచిది తెచ్చామని తిండికి వుంచుకున్న గింజలు గోడా అమ్మి వందరూపాయలు పెట్టెలో పెట్టి యింటికి తాలంయేసి మేమంతా పొలంలో కలుపు తియ్యపొయ్యామండి. సీకటిపడ్డాక యింటికొచ్చి సూసుకుంటే యేముందండి. తాలం పగలకొట్టి వందరూపాయలూ ఎత్తికెళ్లాడండి" అన్నాడు సుబ్బయ్య.

"ఎవరు ఎత్తికెళ్లింది?" అన్నాడు వేణుగోపాలం.

"ఎవరో నాకు తెలుసు" అన్నాడు మూర్తి

"అయితే నీకుగూడా యేదో వాటా వున్నదన్నమాట" అన్నాడు వేణుపాలం

"అంత అదృష్టమా మనకు" అన్నాడు మూర్తి

"లేకపోతే వాడిపేరు నీకెలా తెలుస్తుంది?" అన్నాడు వేణుగోపాలం.

"వాటాయిస్తే యీ కరువురోజుల్లో మహారాజులా తీసుకుంటాను యిచ్చి వాడ కసుగా నవ్వాడసి" అన్నాడు మూర్తి

"యీ పోసుకోలు కబుర్లకేం వచ్చె తీసికెళ్ళిందెవరు సుబ్బయ్యా? అని అడిగాడు వేణుగోపాలం.

"యింకెవరు ఆ పోగుంబొకో నోడు భరతాలుగాడు" అన్నాడు సుబ్బయ్య.

"అది గది తప్పక వాడిమహిమే! కివ్వు గొరికలేంది చీమయినా కుట్టదు" అన్నాడు మూర్తి

"నాదొత్త కెళ్ళినట్లు యిట్లా దుష్టాంత్రం సుబ్బయ్యా?" అన్నాడు వేణుగోపాలం.

"ఆడిపనేనండి ఆ సాయంత్రం రొండుసార్లు మా వీదిన తిరిగాడంటండి మా పక్కింటోల్లు చెప్పారండి. మొన్నో రాయి తీసుకో లేనోన్ని నేనే కనపడ్డానా ఆడికల్లకు? గిత్తజతకు మంచిరొద్దు వస్తదిగందా అని తిండిగింజలకు తిండిగింజలుగూడా అమ్మేశాను. కానీనా పూసినా వంద రూపాయలు యిస్తానంట్లే రెక్క లాయిరుసుకుంటే పోగవు తియ్యి మావుసురూ, మా పిల్లలవుసురూ, ఆడికెన్నడు తగులుద్దో" అని వాపోయ్యాడు సుబ్బయ్య

"వుసురూ లేదు గిసురూ లేదు నీవులాంటి వాడు కాలిమీద కాలు వేసుకుని మహారాజులా నెలరోజులు కూర్చుని తింటాడు" అని అందుకున్నాడు మూర్తి

"నెమలికంటినీరు వేటగానికేం ముద్దు!" అన్నాడు వేణుగోపాలం.

"అవన్నీ చూసుకుంటే పాపం వాడు బతికేదెట్లా? మొన్న పర్వతాలు ఏంచేశాడంటే ఒక కోమటిశెట్టిదగ్గర కెళ్లి రెండు రూపాలబియ్యం అప్పివ్వమన్నాడట వీడు విశ్వపరాయిడని తెలుసుగా. యిస్తే మళ్ళా రాదని లేదు పొమ్మన్నాడట కోమటిశెట్టి. నీపని యిట్లా వున్నదా అని పర్వతాలు ఆరాత్రి వూరు సరిగా మూడైనా మణగ లేదు కోమటిశెట్టి యింటితలుపులు పగలగొట్టి మోసినన్ని బియ్యం పట్టుకెళ్ళాడట" అన్నాడు మూర్తి.

★ దొంగ-దొర ★

...వరకు వయసొచ్చు డబ్బూ దస్కం ... పోకుండా గింజలతో చే...ర్చాడు" అన్నాడు వేణుగోపాలం.

"వాడి పంతం అది; గింజలు అడిగాడు. గింజలనే పెట్టుకెళ్ళాడు." అన్నాడు మూర్తి.

"చేసింది అధమ స్త్రపుపని అయినప్పుడు వాడి పంతం యేమిటి నీ తలకాయ! డబ్బు వాడికేమన్నా చేదా? డబ్బూ దస్కం వాడి చేచిక్కకపోయి వుండాలి" అన్నాడు వేణుగోపాలం.

"అవునౌను. యెట్లయినా తెలివిగల బుర్ర తెలివిగల బుర్రే సుమా!" అన్నాడు మూర్తి.

"దొంగోడికి మంచీ సెడ్డా యేంటి! ఒకటని సూస్తాడా! యేది సిక్కితే అదే" అన్నాడు సుబ్బయ్య

"యింతకీ వాడు పుట్టిన ఘడియ అటువంటిది. వాడి బతుకు అట్లా తెల్లవారవలసిందే" అన్నాడు మూర్తి

"మందినిముంచే యిటువంటి దొంగ సన్నాసులు బూమ్మీద పుట్టేం పుట్టకం. పల్లెని తంద్రులు, దీపం నిలిపే మీలాటి మారాజుల్ని సెప్పకోవాలిగాని" అన్నాడు సుబ్బయ్య వేణుగోపాలాన్నుద్దేశించి.

"మా వేణుగోపాలమా, బంగారు నాయన కదు! యీవూళ్ళో యిటువంటివాణ్ణి ఒకణ్ణి చూపించు?" అన్నాడు మూర్తి

"నీ భట్రాజు పొగడ్తలకేంలే" అన్నాడు వేణుగోపాలం.

"నావి భట్రాజు పొగడ్తలని నువ్వు తప్ప యీవూళ్ళో ఎవరిచేత అనిపిస్తావో అని కొందు సవాల్" అన్నాడు మూర్తి.

"ఆరు సెప్పింది నిజమేనండి. మంచి మారాజులనీ, యెండలో వుంటే వాల్లని నీడకి తీస్తారనీ, తమర్నిగురించి నానా మంది సెప్పకుంటారండి యిన్నాల్లబట్టి మీకాడ పనిచేస్తాను. తమురిగునం నాకు తెలవదా యేంటండి" అన్నాడు సుబ్బయ్య

"అపకారం చేసేవాళ్ళనీ చెప్పుకుంటారు. ఉపకారం చేసేవాళ్ళనీ చెప్పుకుంటారు. నిన్నూ నన్నూ యెవరు చెప్పుకుంటారు సుబ్బయ్యా! మనవన్నీ అడవా బాపతు" అన్నాడు మూర్తి

ఆ మాటలకు వేణుగోపాలం నవ్వాడు. సుబ్బయ్య అన్నాడు. "నా య్యమీదికి కుంప ఎక్కించే మారాజులు యీ దెబ్బ తమురు అదుకోవాలి" అని

"అయితే పోలీసురిపోర్టు యివ్వకూడదు సుబ్బయ్యా?" అన్నాడు వేణుగోపాలం.

"మనకి సాచ్చ్యం యెవరు పలుకుతారండీ? అన్నాడు సుబ్బయ్య.

"సాక్ష్యం పలికినవాళ్ళ పీకలు నులిమి వెయ్యడూ వాడు" అన్నాడు మూర్తి.

"రిపోట్టు సెస్తే పోయినసొమ్ము పోగా పోలీసోల్లు పాతిక్కో, పరక్కో వదిలిస్తారండి. వయిగా యిదోటి దేనికి. సొమ్ముపోయి వసీపట్టినట్టు" అన్నాడు సుబ్బయ్య.

"పోలీసు రిపోర్టుచేసి మాటలతో వున్నదామరి. మాటలతో వున్నది గాని" అన్నాడు మూర్తి.

"తింశే ఆశ్నే తిన్నయ్యండి. ఎద్దుని మారకం యెయ్యకపోతే పనిసాగదు ఈ దెబ్బలో తమురు ఆదుకోకపోతే యీల్లేదు. వందరూపాయలు యిప్పిస్తే, లోగాడీ, యిదీ, కలిపి పంటకల్లాల్లో తీర్చుకుంటానండి" అన్నాడు సుబ్బయ్య.

సుబ్బయ్య తన పొలంచేసే పాలికాపు నమ్మదగినవాడూ, నమ్మకమైనవాడూనూ. "అట్లాగైతే సుబ్బయ్యా! పంటకల్లాల్లో తప్పక మొత్తం బాకీ యివ్వు" అంటూ వేణుగోపాలం యింట్లోకివెళ్లి వంద రూపాయలు తెచ్చి సుబ్బయ్యకిచ్చాడు.

సుబ్బయ్య పది రూపాయల నోట్లు పది లెక్కపెట్టుకుని "దీపం నిలకెట్టే మారాజులు శాశ్వతి దన్నం పెట్టుకోవాలి" అంటూ వెళ్ళిపోయ్యాడు.

"పాప పలిపినట్టు ఆ గొడవ వదిలిపోయింది ఇక స్వవిషయం, ఇంట్లో యిబ్బందిగానూ వున్నది. నిన్ను అడగటానికి మనస్కరించకుండానూ వున్నది ఒక్క పది రూపాయలు" అని ప్రయోగించాడు మూర్తి.

"అఘోరించు" అంటూ పర్సులోనించి పదిరూపాయల కాగితం తీసి మూర్తిమీదికి గిరవాటు వేశాడు వేణుగోపాలం.

"ధన కనక వస్తువాహన పుత్ర పౌత్రాభివృద్ధిరస్తు" నోటు మడిచి జేబులో పెట్టుకుంటూ అన్నాడు మూర్తి.

వేణుగోపాలం నవ్వి "ముష్టెత్తుకు తెందుకు బాగా పనికొచ్చేట్టున్నావు" అన్నాడు.

"అది కూడా సందేహమే" అంటూ మూర్తి దోవతీశాడు.

2

లోకంలో మంచివాళ్లనిగురించీ చెప్పుకుంటారు. చెడ్డవాళ్లనిగురించీ చెప్పుకుంటారు. ఆ గ్రామంలో వేణుగోపాలం, పర్వతాలు, యిద్దర్నిగురించే చెప్పుకుంటారు. వేణుగోపాలం వితరణాన్ని గురించీ అతని సరదాలనిగురించీ చెప్పుకుంటారు. అదిన్నీగాక వేణుగోపాలానికి బంధుప్రియుడనీ, స్నేహపాత్రుడనీ, కూడా పేరు వుంది. వావి కలిపినవాడల్లా అతనికి బంధువే! మాట కలిపినవాడల్లా అతని స్నేహితుడే! ఎప్పుడుచూసినా అతనింట్లో అరడజనుమంది బంధువులతో, వెంట డజనుమంది స్నేహితులతో తక్కువవుండరు. మరీ ఒక విశేషం స్నేహితుల ప్రోద్బలంవల్లనైతే

నేమి, అతనికి కలిగితే నేమి వేణుగోపాలం రెండుమూడుసార్లు ప్రసిద్ధ సినిమా తారలను తన గ్రామం రప్పించి గావక చేరీలు చేయించి గ్రామస్థులకు నేత్రపర్వం చేసి వాళ్ళ మన్ననలందిన కళాపిపాసి. తండ్రి పోతూపోతూ అతనికి అరవై డెబ్బై వేల రూపాయల ఆస్తి వప్పగించి వెళ్ళాడు. తండ్రి ఎంగిలి చేత్తో కాకిని అదిలించేవాడు కాదట. వేణుగోపాలాన్ని చూసి తండ్రికి పేరు తెచ్చే కొడుకని అంతా మెచ్చుకుంటారు.

ఇక పర్వతాలు పగలు మాసింది రాత్రి బతకనివ్వడనీ, రైళ్ళలో ట్రంకు పెట్టెలు మారుస్తాడనీ, రాత్రిళ్లు దార్లు కాస్తాడని పలువురు పలువిధాలుగా చెప్పుకుంటారు. ఒకసారి గ్రామమునసబుగారింట్లో పాత్ర పోయాను పోగా తెల్లవారితే దయ్యానే మునసబు పెట్టివాళ్ళ చేత పర్వతాలును పిలిపించి అడగ్గా "యీమాత్రం దానికి నేను వస్తానని ఎలా అనుకున్నావుమావా?" అని నవ్వి "మనం పోతిక్కరాం పరక్కరాం: వంద రూపాయలకు తక్కువ చేసి ముట్టదేలేదు" అన్నాడట. యిటువంటి కథలు అతన్ని గురించి గ్రామంలో చాలా వాడుకలో

గాక ప్రమాణంగా బొద్దుగా వుంటాడు. దుబ్బుమీసం; గిరజాలు. వయస్సు నలభై యేళ్ళలోపు వుంటుంది.

ఒకరోజున యింటి బైట వసారాలో కూర్చుని వేణుగోపాలం స్నేహితులతో యిష్టాగోష్ఠి మాట్లాడుతూవుండగా తలవని తలంపుగా పర్వతాలు వచ్చి నిలబడి "సుబ్బయ్య నీదగ్గిర వందరూపాయలు అప్పు పట్టుకెళ్లాడుకదు అల్లుడా?" అని అడిగాడు. తెల్లటి బట్టలు వేసుకున్నాడు. తాగివున్నాడు లాగుంది. కళ్ళు ఎర్రగా వున్నవి. మాటలు దూకుడుగా వస్తున్నవి.

అతని మాటలకు వేణుగోపాలం "పట్టుకెళ్ళాడు, దేనికి?" అన్నాడు.

"అదికాదు అల్లుడా సుబ్బయ్య పిల్లలు గలవాడు కాని, బాకీకి వత్తిడి చెయ్యబోకు. నీడబ్బు ఎక్కడికీ పోదు. అతగాడు నాకు కొంచెం చుట్టంలే. యీ సంవత్సరం అతగాడు వేసిన పంటలన్నీ మంచి జబరుగా వున్నయ్. నీబాకీ దమ్మిడీలతో వస్తుంది. నీకు పుణ్యంవుంటుంది. గాని అల్లుడా అతణ్ణి మాత్రం యిబ్బంది పెట్టబోకు" అంటూ ఆ తిమ్మిరి మీద చెప్పిందే చెప్పటం మొదలు


కన్నది. వసతి లేక పోదగరి, అంత పొట్టి పెట్టాడు.

పిల్లి కళ్ళుమూసుకుని పాలుతాగుతుంటే తనను ఎవ్వరూ చూడలేదనుకుంటుందట. అని వేణుగోపాలం లోలోన నవ్వుకుని "అలాగేలే" అని అతనికి సమాధానం చెప్పి పంపించాడు. అతడటు వెళ్ళగానే అక్కడ కూర్చున్న స్నేహితులు వేణుగోపాలాన్ని "బలే మామను కొట్టేశావు లేవోయ్. ఇక నీకేం తక్కువ" అని ఎగతాళి పట్టించారు.

3

ఇది జరిగిన నెలరోజులకు వేణుగోపాలం వాడుక ప్రకారం ఆనాటి రాత్రి చిట్టా విల్వమూసి వున్న సైకం అరువందల పైచిలుకు పెట్టెలో పెట్టి తాళం వేశాడు. మామూలు ప్రకారం భోజనం చేసి వచ్చిన స్నేహితులతో ముచ్చటించి వాళ్ళను పంపి తాను పండుకునేసరికి పదిగంటలయింది.

అర్ధరాత్రి ఒంటిగంట వుతుంది. ఏదో శబ్దం కావడంవల్ల వేణుగోపాలానికి మెళకువ వచ్చి ఆలకించగా పక్కగదిలో ఏదో అలికిడి వినవచ్చింది. ఆ గదిలోనే డబ్బు దస్కం పెట్టడం. వేణుగోపాలం లేచి గోడన వెలుగుతున్న బెడ్ లైటును చేత్తో పుచ్చుకుని వెళ్లి అవతల గదితలుపు తెరచి



బస్తీ ఆవు!

ఫొటో: టి. పరమేశ్వరసింగ్, (హనుమకొండ.)

★ దొంగా - దొర ★

లోనికి వెళ్లాడు. ఆ సన్న దీపం సగం చీక టిని మాత్రమే పోగొట్టింది. బీరువా అవతల కి నీడలో మనిషివున్నట్టు పొడకట్టగా గంగారుతో "ఎవరక్కడ?" అన్నాడు "నేనే" ఆ మాటలో ఎంత ధీమా! ఎంత నిబ్బరం! వేణుగోపాలానికి ముచ్చెమటలు పోసినవి. ఆ గొంతును సుళువుగా నే పోల్చుకోగలిగాడు - సర్వత్రా లు ప్పె ట్టె తెరచి వెదుకుతున్నాడు. తాను కేకలు వేద్దామా అంటే దొంగతనానికి వచ్చిన వాడు అన్ని సన్నాహాలతో వస్తాడు అన్ని టికీ సిద్ధమైకూడా వస్తాడు. అరిస్తే పీక నులిమివేసి వెళ్లి నిశ్చింతగా జైల్లో కూర్చో గలడు. అందులో వాడు ఇంద్రజాల మహేంద్రజాలి. పోలీసువాళ్లు నైతం వాడిని పట్టుకోడానికి ఎన్నో ప్రయత్నాలు చేసి విఫలులయ్యారు ఎన్నిసార్లు వాడి ఇళ్లు సోదా చేసినా ఏమీ చిక్కలేదు ఎవరు వస్తే వదిమందికైనా జవాబు చెప్పగలడు. అయ్యో దేవుడా తాను అరిచేదాకా నా ముందు వాడు తన నేమీ చేసిపోకుండా కాపాడుకోవాలి పైటికి పరిగెత్తుదామా అంటే ఎవరినైనా పిలుచుకరావడానికి వెళ్లి తున్నాడనుకొని వెంటపడితే యేమో. కొంచ కదపడానికి అతనికి ధైర్యం ఆసరం లేదు ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకుని ఆత్మరక్షణ కోసం మార్గాలు వెదుకుతున్నాడు.

ఇంతలో దొంగ, తనపని పూర్తి చేసుకుని పెద్దపెద్ద అంగలు వేసుకుంటూ తెరిచివున్న అతవల వాకిలినుండా వెళ్లిపోయ్యాడు అతడు వెళ్లిపోగానే బ్రతుకుజీవుడా అని వేణుగోపాలం అటువైపు తలుపు బిగించి ఏంపోయిందో అని తెరిచివున్న పెట్టెలో చూశాడు. తాను రాత్రి చిరావిల్య మార్చి పెట్టిన పైకం ఎత్తుకెళ్లాడు. అందులో నగలుకూడా వున్నవి గాని వాటిని ముట్టుకో లేదు. పైకం పోయినా నగలు ఎత్తుకెళ్ల నందుకు వేణుగోపాలం సంతోషించాడు.

ఆ మర్నాడు వేణుగోపాలం పోలీసు రిపోర్టు యిచ్చాడో లేదోగాని ఓ విశేషం జరిగింది. ఉదయానే వేణుగోపాలం యింటికి సుబ్బయ్య ముఠిపోతూ వచ్చి వందరూపాయలు బాకీ చెల్లించటం జరిగింది.

ఐతే యీవిషయం కథకు అంత ముఖ్య మైంది కాకపోయినా జరిగింది గాబట్టి చెప్పాను.

4

కాలప్రవాహంలో నాలుగు సంవత్స రాలు దొర్లిపోయినవి. ఈ నాలుగు సంవత్స రాల్లోనూ గ్రామంలో చాలా మార్పులు కలిగినవి. కొందరు ధనవంతులయ్యారు. కొందరు పేదవాళ్లయ్యారు కొన్ని యిళ్లు లేచినవి. కొన్ని యిళ్లు కూలినవి. కొందరు అధికార్లయ్యారు కొందరు అనధికా ర్లయ్యారు మూర్చుపీధిలో గంగయ్య హావు కారు దివాలా ఎత్తాడు పెద్దబజారులో చిల్లరకొట్టు పెట్టిన మారయ్య షావుకారయి మేడ కట్టాడు కంట్రాక్టులు చేసి బ్ర

పంతులు యం. యల్. ఏ. అయి కూడు న్నాడు

వేణుగోపాలం ఆ స్వంతా పోయి తిండానికి కూడా లేకుండాపోయింది. బెల్లంవున్నప్పుడే చీమలు చేరేది డబ్బున్నప్పుడు అతని చుట్టూ మూగిన స్నేహితు లెవళ్లూ అతణ్ణి కన్నెత్తైనా చూడటం లేదు అతడు బజారున నడుస్తుంటే ఎంతో గౌరవించిన వాళ్లంతా యిప్పుడు పలకరించడమైనా లేదు. డబ్బు లేకపోయిన శ్రీమంతుని మనిషి దేనికి పనికివస్తాడు! నిప్పు బొగ్గును ఆవహించినంత సేపు కళకళలాడుతూ రత్నంలా మెరిసిపోతుంది నిప్పు ఆరిపోగానే మళ్ళీ యెప్పటి మసిబొగ్గే మానవుడి జీవితం గూడా అంతే వేణుగోపాలం మాసిన బట్టలతో పిచ్చివాడిలా వీధులవెంట తిరుగుతున్నాడు.

పర్వతాలు బాగుపడ్డాడు. దాదాపు రెండు సంవత్సరాల క్రితం ఒక కేసులో అతనికి మూడు మాసాల శిక్ష పడ్డది. శిక్ష చేసి వచ్చాక అతనికేం కలిగిందో గాని బజార్లో కిళ్లీదు కాణం పెట్టాడు పెట్టిన వేళావిశేషం ఎటువంటిదో గాని బాగా వుంటున్నాడు అదివరకు వున్న తాటాకుల పాకా తీసి వేసి పెంకుటి యిల్లు కట్టాడు. రెండెకరాల పొలంగూడా కొన్నాడు. డబ్బులోనే అన్నీ సుగుణాలూ వున్నవి కామాలు, మనిషిదగ్గర ఏమి శాంతం, ఏమి వినయం, ఏమి నేర్పు, మీద బ్రహ్మస్త్రీ కుసుమ కొను తున్నాడు వెనకటి పర్వతాలుకూ యిప్పటి పర్వతాలుకూ రేమ మాత్రం పోలిక లేదు. బుద్ధితోపాటు అతని వేషంగూడా మారిపోయింది మీసాలు తీయించి పిలక పెట్టి నుదుట తిరుమణి తిరుచూర్ణం ధరిస్తున్నాడు. కొట్టుదగ్గిరికి ఎవరువచ్చినా "నమస్తే" అంటున్నాడు. ఒక్కొళ్లకు పాతికో పరకో బదులివ్వడం తోను తెచ్చుకోవడం, ఇప్పడతనికి గ్రామంలో పరపతీ, మంచిమంచి వాళ్లతో స్నేహమూ ఏర్పడగా అతడు యీ డబ్బంతా చాటుగా కొంపసారా వ్యాపారం పెట్టి సంపాయించాడని కొందరు, ఎక్కడో దూర స్థలంలో కన్నంవేసి కొట్టుకవచ్చాడని కొందరు గ్రామంలో చెప్పుకుంటారు. ఏది ఎంతవరకు నిజమో మనకు తెలియదు.

5

కరువురాక్షసి కోరలగి గొడు దిక్కులను విరుచుకు తింటున్నది రూపాయికి పది గిద్దల బియ్యం. యేవస్తువు పట్టుకోబోయినా మండిపోతున్నది పేదా, సాగా కూడా, గుడ్డకోసం అలమటించి పోతున్నారు

గ్రామంలో మళ్లీ జోరుగా అక్కడక్కడ దొంగతనాలు జరగడం మొదలు పెట్టినవి. గింజలు ఎత్తుకెళ్లారని ఒకసారి, బట్టలు పోయినయ్యని ఒకసారి, డబ్బు దస్కం నగా నాణెం ఎత్తుకెళ్లారని కొందరు యిట్లా గ్రామమంతా అలజడిగా వున్నది యీ రెండు సంవత్సరాలబట్టి గ్రామంలో చీమ చిటుక్కుమనలేదు. ప్రజలు నిశ్చింతగా నిద్రపోతున్నారు. దొంగ చెయ్యి ఆగుతుందా పర్వతాలు మళ్ళీ కన్నువిప్పాడని అంతా అనుకోజొచ్చారు.

* * *

ఆరోజున పర్వతాలు యింట్లోనే దొంగతనం జరిగింది ఆరాత్రి పరస్థలం వాళ్లనుంటూ వచ్చిన యిద్దరు అతిథులకు పర్వతాలు, భార్యచేత భోజనం పెట్టించి వాళ్లని అవతల భజనమందిరంమీద పండుకుంటామంటే చాప యిచ్చాడు. వాడుక ప్రకారం వాళ్లూ భోజనాలుచేసి పదింటికల్లా బైట వసారాలో పండుకున్నారు. ముందు తన మంచం, మధ్య పిల్లలూ తర్వాత భార్యా పండుకున్నారు

అర్ధరాత్రి అంతా నిద్రలోవున్న సమయంలో పర్వతాలు భార్య "దొంగ! దొంగ మెళ్లో కాసులు తెంచాడు" అంటూ గల్లంతుగా లేచింది నిద్రపోతున్న పర్వతాలు త్రుళ్లిపడి లేచాడు. భార్య యింకా కేకలు వేస్తూనేవున్నది. యిందాక వచ్చిన అతిథులే యీపని చేసివుంటారు. దొంగలు సుట్టూ మట్టూ తెలుసుకోడానికి అనేక వేషాలతో యిట్లాగే వస్తారు. యీ విషయంలో తనకు తెలియందేముంది? యీ ఆలోచన అతని బుర్రలో త్రుటికాలంలో మెరిసింది విధివాకిలికి తలుపు లేదు. నిద్రలేచిన పర్వతాలు చప్పున చూరులో కర్రతీసుకుని కాసులు తెంచుకొని పారిపోతున్న దొంగ వెంట పడ్డాడు. యింతలో ఆ గల్లంతుకు యిరుగు పొరుగువాళ్లు లేచి తలుపులు తెరుచుకుని వచ్చారు. అందరుండగా పరుగెత్తుతున్న దొంగమీదకి పర్వతాలు చేతులోకర్ర విసిరివేశాడు దొంగ అమ్మో అంటూ నేలమీద కూలబడ్డాడు. అంతా కలిసి దొంగను సమీపించి ఆశ్చర్యపోయ్యారు అతడు వేణుగోపాలం ★

పన్నెండు గంటలు

చంద్రశేఖరానికి ఎంత కోపము వచ్చినా పిల్లలమీద చేయిచేసుకుని ఎరుగడు. ఆరోజున అతనికి ఎందుకో వెర్రికోపం వచ్చింది. అసలే చికాకుపడుతున్నాడు. దానికితోడు ఇంట్లో లలిత మందు త్రాగకుండా అల్లరిచేస్తున్నది వాళ్ల అమ్మను వేధించుకు తింటున్నది. లలితకు నాలుగేళ్లు. మందు త్రాగకుండా మారాం చేయటంలో మహా పట్టుదలగలది ఎవరు ఎన్ని చెప్పినా వినదు. పావుగంట సేపటి నుండి కుర్చీలో పడుకుని చూస్తున్నాడు—తల్లి మందు త్రాగమని బ్రతిమాలుకోవడం, లలిత త్రాగకుండా మారాం చేస్తూ అల్లరి చేయడం. "మందు త్రాగకపోతే జ్వరం ఎలా తగ్గుతుందీ..." అని కసిరాడు చంద్రశేఖరం. ఆమాట వినిపించుకోనట్లుగా లలిత తల్లిని ఏడిపిస్తూనే ఉంది. చంద్రశేఖరం కుర్చీలోంచి లేచి ఒక్క అడుగులో ఇద్దర దగ్గరకూ వచ్చి నిల్చున్నాడు. "లలితా మందు తాగుతావా లేదా...దెబ్బలు పడతాయి..." అని అరిచాడు. లలితలో ఏవిధమైన మార్పూ లేదు. ఇద్దరూ బలవంతంగా లలిత గొంతులో మందుపోశారు. లలిత మ్రింగలేదు. మందు, మందుతో సహా అంతకు ముందు తీసుకున్న ఆహారం అంతా వాంతి చేసుకుంది. చంద్రశేఖరానికి కోపం ఆగలేదు. ఆ కోపంలో తను ఏంచేస్తున్నాడో తనకే తెలియలేదు. లలిత వీపుమీద, చెంపమీద ఎన్ని దెబ్బలు పడ్డాయో లెఖలేదు. లలిత కక్కటిల్లి పోతున్నది. చంద్రశేఖరం ఊరుకోలేదు. అతనిముఖం కందగడ్డలా కందిపోయింది. ఇంకా దెబ్బలు కొడుతూనే ఉన్నాడు. లలిత వెక్కివెక్కి ఏడుస్తూ మరో వాంతి చేసుకుంది. మాలతికి ఏంచేయడానికీ తోచక చంద్రశేఖరం కళ్లల్లోకి చూస్తున్నది. ఉగ్రుడైన శేఖరం వణికిపోతున్నాడు. "అంతగా కొట్టడం దేనికి ఊరుకోండి" అని అడగల్గింది మాలతి. అంతకు ముందే తిరుగుముఖం పట్టబోతున్న చంద్రశేఖరం గబగబా వెళ్ళి కుర్చీలో పడుకున్నాడు. ఏడుస్తున్న లలితను మాలతిదగ్గరకు తీసుకున్నది. లలిత విపరీతంగా ఏడుస్తున్నది. శేఖరం చెవులుమూసుకుంటే బావుండు ననుకున్నాడు. కుర్చీలోంచి లేచి చరచరా బయటకువెళ్లి రోడ్డుమీద పడ్డాడు. కొన్ని గజాలు నడిచినతరువాత...ఎక్కడికి...ఎందుకు...పోతున్నాననే ప్రశ్న ఎదురైంది. దగ్గరున్న కొట్టుకువెళ్లి సిగరెట్టు కొనుక్కొని, ముట్టించి ఇంకా ముందుకు పోతున్నాడు.

* * *

చంద్రశేఖరం ఇంటికి తిరిగివచ్చేటప్పటికి దాదాపు ఎనిమిది గంటలయింది. లలిత ప్రశాంతంగా నిద్రపోతున్నది. మాలతి ప్రక్కనే కూర్చునిఉన్నది. అతను కుర్చీలో పడుకోబోతుంటే... "పొద్దుపోతున్నది...భోజనానికి లేవండి...అన్నది మాలతి...సన్నగా ఊఁ..అన్నాడు శేఖరం. అంతకన్నా వారిద్దరిమధ్యా ఏ సంభాషణా జరగలేదు. భోజనం చేస్తున్నంతసేపూ శేఖరానికి పదార్థాలు ఏమీ రుచించలేదు. యంత్రంలా భోంచేసి మళ్ళీ కుర్చీలో పడుకున్నాడు. మాలతి దగ్గరగావచ్చి

‘వెంచాకా’

నిల్చుని...లలితదానిమీద కోపం ఇంకా ఉందాలా...అంతగా కొట్టారు...దాని ఒళ్లు సలసల కాగిపోతున్నది...చూడండి" అన్నది. శేఖరం మాట్లాడలేదు. కాని లోపల కంపించి పోతున్నాడు. తన బలహీనతను ఆమెకు తెలియజేయడం ఇష్టం లేదు. "నాకు చికాకుగా ఉంది...మాట్లాడకు..." అన్నాడు. అతని ధోరణిలో కోపం లేకపోయినా మాటలు బరువుగా ఉన్నాయి. మాలతి వెళ్ళిపోయింది.

తొమ్మిది కావస్తూ వుంది. మాలతి వంట ఇంట్లో పనిచేసుకుంటూ ఉంది. గుమ్మంలోకి వచ్చి..."నేను సినిమాకు వెళ్తున్నాను..."అని శేఖరం...బయలుదేరాడు. శేఖరం మనసులో ఏదో బాధపడుతున్నాడనుకుంది మాలతి.

చంద్రశేఖరం సినిమాలో కూర్చున్నాడన్న మాటేగాని సినిమా అతను నిజంగా చూస్తున్నాడనే నమ్మకం కలగలేదు. తెరమీద లలిత ఏడుస్తూ, తను లలితను కొట్టడం వెక్కిళ్లలో చూస్తున్నాడు. ఇలాంటి చిన్న విషయం అతన్ని ఎందుకు బాధిస్తున్నదో అర్థం కాలేదు. "చూడండి దాని ఒళ్లు సలసల కాగిపోతున్నది..." అన్న మాలతి మాటలు అతనికి వినిపిస్తున్నాయి. శేఖరం సినిమా చూస్తూనే ఉన్నాడు. మిగతా ప్రేక్షకులంతా బాగా చూస్తున్నారు. తన ప్రక్కనున్న ప్రేక్షకుడు బాగా ఆనందిస్తున్నాడు. తను కళ్లు సినిమా చూడకలిగినా శేఖరం ఏం చూస్తున్నదీ తెలియడంలేదు. ప్రేక్షకులంతా లేచి నిల్చున్నారు ఒక్కసారి. తనూ లేచాడు.

సినిమానుండి ఇంటికి తిరిగివస్తూ రకరకాలుగా ఆలోచించసాగాడు. లలితను కొట్టడం అనేది చాలా చిన్నవిషయం: అది అతన్ని ఇంతగా ఎందుకు బాధించాలి? లలితను తన చేతులారా కొట్టి చంపినట్లు... మొదలైన దృశ్యాలన్నీ అతని మనసును కలవరపరుస్తున్నాయి. నాలుగు దెబ్బలు వేసినంత మాత్రాన లలిత చస్తుందా? ...తన ముద్దులమూట... అప్పుడు ఏమో ఎవరు చెప్పగలరు. కొంచెం జ్వరంగా వుంది. తరువాత రెండు వాంతులు. దెబ్బలు కొట్టిందరువాత ఒళ్ళు కాగిపోతూంది...ఆ దెబ్బల భయానికి గుండె ఆగిపోవచ్చు ......ఎన్నడూ పిల్లమీద చేయిచేసుకోని వాడు ఆరోజు ఎందుకు చేసుకోవాలి? చంద్రశేఖరంలో తర్కం ప్రారంభం అయింది. ఇల్లు సమీపించే కొద్దీ అతనికి ఆరాటం భయం ఎక్కువయినవి...ఏమీ ఖరవా లేదు...మామూలుగా జ్వరం వచ్చింది...నిదానంగా తగ్గిపోతుంది. తానే అనవసరంగా ఆదుర్దాపడటం ఏమిటి చిన్నపిల్లలకదే అని ధైర్యం తెచ్చుకోవడానికి ప్రయత్నం చేశాడు. కాని చంద్రశేఖరంలోని బలహీనత అతన్ని లొంగదీసింది. కంపించి పోతున్నాడు. కాళ్లు తడబడుతున్నాయి. మరో పదిగజాల దూరంలో ఇల్లు వస్తోంది. చంద్రశేఖరం తను నడుస్తున్నానని భావించడంలేదు. ఎవరో అతన్ని నడిపించి తీసుకు వెళ్తున్నట్లుగా ఉంది.

తలుపు కొట్టగానే మాలతి తలుపుతీసింది. తడబడుతున్న అడుగులతో శేఖరం లలిత మంచందగ్గరకు వెళ్ళి పడుకున్నాడు. మాలతి రావడం, మంచినీళ్లు కావాలా అని అడగడం అతనికి తెలియలేదు.

ఎటువైపు పడుకున్నా అతనికి నిద్ర పట్టటంలేదు. పదిపదిహేను నిముషాలు అటూ ఇటూ దొర్లినతరువాత లేచి కూర్చున్నాడు. అటువైపుగా చూశాడు. లలిత నిద్రపోతూంది. మాలతికూడా ప్రక్కనే పడుకొని ఉంది.

లలిత ఆగి ఆగి సన్నగా మూలుగు

(40-వ పేజీ చూడండి)

వంతెన పై రిక్షా

యస్. నాగేశ్వరరావు

ఉద్యోగంకోసం బెజవాడ వచ్చిన నాకు అది దొరకటం దుర్లభమైపోయింది. తెచ్చిన నాలుగు డబ్బుల్నీ జీవితపు కాల్షీట్లు పంచుకుంటున్నై. టెలిఫోన్ డయల్ చక్రంలాగ మళ్ళీ సొంతవూరికే చేరాల్సి వచ్చేటట్లుంది. ఆరోజు సాయంత్రం ఉతుక్కుండా రెండుసార్లు యిస్త్రీ చేసిన లినెన్ పాంటు, సొంతంగా షర్ట్ లాటు చేసిన లాంగ్‌క్లాతు చొక్కా వేసి, రూముకి తాళం వేయబోతున్నా.

తెల్లతెల్లగా ఉన్న ఆకాశం క్షణంలో నల్లటి మబ్బుల్తో నిండిపోయింది. మనుష్ల్ని అనుసరించే నీడలు, మరికొందరికి మార్గం చూపే నీడలు "ఫేడౌట్" అయిపోయినై. అప్పటివరకు కాంతిని చూసి కళ్ళు కెమెరాలు పెద్దవి కావటం మొదలు పెట్టినై.

ఆరోజు అమ్మా నాన్నా వద్దంటున్నా, ఉన్న ఊళ్ళో ఉద్యోగం చేయకుండా, బెజవాడ వచ్చేస్తున్నప్పటి వాతావరణం ఫ్లాష్‌బాక్ లాగ ఫీలయ్యాను.

తాళంవేసి బయటికి వచ్చా. రోడ్డుమీద పోయే ప్రతివాడి ముఖంలో ఏదో చెప్పరాని బాధను గమనించా. ప్రతి దుకాణం అమ్మకంలేక ఆవలిస్తోంది.

బెజవాడ వచ్చి యీ నెల్లాళ్ళు తిరిగి తిరిగి ఎక్కడా ఉద్యోగం దొరక్క బాధపడుతున్న నా జీవితం—పడుతున్న జలపాతంక్రింద కట్టివేయబడ్డ చిన్న పడవో లేక ఆహారంకోసం ఎదురుచూస్తూ చలించలేక చలిస్తున్న కొండచిలువో—అయిపోయింది.

హోటల్లో కాఫీ త్రాగి (నో టిఫిన్) లేక డబ్బులు చెల్లిస్తున్న సమయం. కౌంటరు పెదవులమీద చిరునవ్వు

అది నా జీవితంలో లభిస్తుందా అని తెలియకుండానే నవ్వా అది ఎదుటి అద్దం విసిరికొట్టిందాకా నాకు తెలియలా.

సరే ఏమైతే ఐంది, సినిమాకు పోదామని మనస్సు రింగ్ చేసింది బుద్ధి రిసీవ్ చేసింది. మెదడు స్విచ్ వేసింది రిక్షావాణ్ణి పిలిచా. సినిమాహాలు దగ్గరకైతే యెనిమిదణాలు తీసుకుంటాడని దానవతల పెట్రోల్ బంకు దగ్గర కెంటన్నా. పావలా అన్నాడు. లేదు అన్నా. ఎంతకైనా ఒప్పుకోమని వాడిలో ఏదో ఆకలిబాంబు గదమాయించింది. సరే నన్నాడు.

నేను సేట్ మదనలాలువద్దకు ఉద్యోగంకోసమై పోయినప్పుడు 40 రూపాయిలిస్తా నన్నాడు. పని పెద్దగా ఉండదన్నాడు - తరువాత ఎట్లాగైనా ఉపయోగించవచ్చుగా—కాని నేను 70 కోరా. లాభం లేదన్నాడు. నేను అతణ్ణి రక్త మాంసాల్ని, పిండిపీల్చేవాడిలా భావించా. వాడికీ రిక్షావాడికి ఎక్కడ భేదం?

రిక్షా డౌన్లో గబగబా వెళ్ళిపోతోంది. జీవితంకూడా యింత సులభ మనుకునే వాణ్ణి కాలేజీలో ఉన్నప్పుడు.

కాని సరిగ్గా కార్నర్లో ఒంపెద్దు' బండి ముందువుంది. ట్రాఫిక్ రూల్సు ప్రకారం వచ్చినట్లు దాన్ని అనుసరించాలిసిందే. బ్రేకులు పడ్డై. అదే పరిస్థితిలో ఎత్తు (*Up*) కూడా ప్రారంభమైంది పైగ్రహాలు జీవితానికి ఎత్తు పల్లాలు విధించినట్లుగానే, క్రింద ఇంజనీర్లు రోడ్లను ఒక లెవెల్లో పోనీయరే!

అసలు రిక్షావాడు డౌన్లో లాగించిన స్పీడ్తోనే అప్ గెలవా లనుకున్నాడు. కాని ఒంపెద్దు...!

నేను కొంత సంపాయించి, కూడబెట్టి దాంతో జీవితశేషాన్ని *Morris Minor* లో గడుపుదామనుకునేవాణ్ణి మరి.

రిక్షావాలా ఎత్తు ఎక్కించాలని తన పిక్కబలం రిక్షా పెడల్సుమీద చూపాడు. లేచి కాళ్లమీద తన్నిపట్టి తన బరువునంతా ఒక్కొక్క పెడల్ మీద వదేస్తున్నాడు. కాని లాభం లేకపోయింది. వచ్చినట్లే దిగి తోయాల్సిందే.

ఏదో అవాంతరాల్తో జీవితం కూడా యిలానే తయారై పళ్లబిగువుతో గంపెడు సంసారాన్ని అప్పుల బాధతో లాగవలసిన రోజులు ఎదుట పిశాచ నృత్యం ప్రారంభించినై

రిక్షావాడు దిగి తోస్తున్నాడు...

నేనూ అదేపని చేయాలా......!

★

★ దావా ఎడబాటు ★

"జ్వాలాశాస్త్రి"

[—కోర్టురూము. జడ్జీగారు ఉన్నతంగా ఉన్న తఖ్తాలో కూర్చుని ఉంటారు. గుమాస్తాలు ప్యూన్లు, ప్లీడర్లు అంతా హోదా ననుసరించి, తమ స్థలాల్లో కూర్చుంటారు. వాది తరఫు-ప్లీడరు భీమేశ్వరరావుగారూ, ప్రతివాది-తరఫు ప్లీడరు సుబ్రహ్మణ్యంగారూ, ముందు కుర్చీలల్లో ఎదురుముళ్లగా కూర్చుని చాలా ఆదుర్దాగా కాగితాలు పరిశీలిస్తూ ఉంటారు. వాది, ప్రతివాదులు వారివారి వకీళ్ళ వెనకవైపే నిల్చుని ఉంటారు. మిగిలినదంతా కోర్టుల్లో మామూలుగానే ఉంటుంది—]

భీమేశ్వరరావుగారు: (లేచి నిలబడి) - ఘనత వహించిన శ్రీవారికి సవిస్తరంగా అభియోగంలో విశేషాలన్నీ విన్నవించుకుంటేముందు, టూకీగా పదరు దావా చేయడానికి కారణాలు తెలియపరుచుకుంటే, నా వాదంలో ఎంత బలం ఉందీ తమరు చిత్తగించడానికి ఎంతో వీలుగా ఉంటుందనుకుంటున్నాను.

సుబ్రహ్మణ్యంగారు: (పిడుగు పడ్డంత శబ్దం చేస్తూ)-అన్యాయం అల్లా ఎప్పుడూ జరగడానికి వీల్లేదు దావా చేయడానికి కారణాలు తెలియచేసుకుంటూ, కోర్టువారి అమూల్యమైన కాలమును వృథా చేస్తామంటే, నేను కాదు, హైకోర్టు, సుప్రీం కోర్టువారుకూడా ఒప్పుకోడానికి వీల్లేదు.

భీమే: ఒప్పుకోడానికి వీల్లేదూ అనడానికి నివ్వెవరవయ్యా; చట్ట మెల్లాఉంటే అల్లా జరుగుతుందికాని, నీదీ, నాదీ, పెత్తనమేమున్నా యీ న్యాయస్థానాల్లో సాగుతుందనుకున్నావేమిటి? అదీగాక, కోర్టువారికి విన్నపం చేసుకుంటున్నది నేను; విని అనుజ్ఞ యివ్వవలసినవారు శ్రీవారు; మధ్యలో నివ్వేమిటి?

సుబ్ర: ఘనమైనవారికి తెలియచేసేది యేమిటంటే:- నేను తమను సంబోధిస్తూండగా, మాన్యులైన భీమేశ్వరరావుగారు, అనవసరంగా, అన్యాక్రాంతంగా, అవ్యవహారికంగా, అతక తవకగా, అమాంతం, నన్ను అడ్డుపెట్టి, నాకు నీతులు గఱపడమనేది భావ్యమేనాటికీ కాదు అనిన్నీ మరియూ,

భీమే: నేను మిమ్మల్ని అడ్డపెట్టనే లేదు. మీరే నాకు అటంకం కలిగిస్తున్నారు.

సుబ్ర: మీరే నన్ను మాట్లాడనీయడం లేదు.

భీమే: మీరు దివ్యంగా మాట్లాడుకోవచ్చును!

జడ్జీగారు: (బల్ల గుద్దుతూ అధికార పూర్వకంగా) - ఏమిటండీ, మీ రిద్దరూ యిక్కడికి చేరింది - మీలో మీరు కీచులాడుకోడానికా? లేక, మీ పార్టీతరఫున న్యాయం జరపడానికా?

సుబ్ర: చిత్తం చిత్తం; ఆ లౌకికజ్ఞానం ఎదటివాళ్ళల్లో - లోపిస్తున్నప్పుడు ఏం చేస్తాం చెప్పండి?

జడ్జీ: ఎదటివాళ్ళల్లో అంటే నాలోనే లోపిస్తూందనా మీ అభిప్రాయం?

సుబ్ర: ఎంతమాట! ఎంతమాట! అంత అపచారం చేయగలమా. తమరిని అనగల తాహతు మా కెల్లావుంటుంది సెలవివ్వండి? తమరు క్రొత్తగా బదిలీఐ వచ్చియున్నారు కనుక అలాగా అంటున్నారు కాని; యీ ఊరి బార్ అసోసియేషన్ సభ్యుల స్వభావం యివ్వాళ కాకపోయినా కొన్నాళ్ళకైనా తెలుస్తుందిలెండి! జడ్జీలనూ మునసబులనూ నా లేతప్పు చేసినా, ధిక్కరించడమనేది మా సాంప్రదాయంలోనే లేదండీ.

జడ్జీ: (నవ్వుకుంటూ) - ఐతే మరి మీలో మీరు చీటికీ మాటికీ జగడం పెట్టుకుని కాలహరణం చేస్తున్నారేకాని, వాదప్రతివాదాలు ప్రారంభించరేందుచేతనూ?

సుబ్ర: అంతేనండీ; వాదం బలపర్చి, తనకేసు ఎంత అంతస్థులోవుందో రుజావు చేసుకోవచ్చు కానీయండి: - యీ దావా తేవడానికి కారణాలన్నీ గాలించి కాలహరణం చేయడానికి, ఆయన కేలాటి హక్కూ లేదనే నేనూ అంటున్నానండి!

జడ్జీ. మాకు కారణాలతో నిమిత్తమేముంటుంది? వాదియింట్లో అటకమీద ఆవకాయ జాడీ పట్టనందువల్లకూడా ఒక కారణంగా ఎన్నుకుని దావా చేయవచ్చును కావాల్సిందల్లా దావా ఎంతవరకు నిలుస్తుందీ అనికదా!

భీమే: చిత్తం; అల్లాగే; నా వాదం, అంటే నా క్లైంటుఅయినటువంటి కామేశ్వరమ్మ తరపు సుబ్బమ్మ వాదం ఏమిటంటే - నా భర్త వివాహమైనప్పటినుంచీ నాతో సరిగా వుంటూవుండేవాడు కాదు నన్ను మొదట్లో ఏ కొద్దిరోజులో తనదగ్గర వుంచుకున్నాడు కాని ఎప్పుడూ పుట్టింట పడివుండడమే నా కర్మ. కొన్నాళ్లు ఉద్యోగం కాలేదనీ, ఉద్యోగమైనా వసతి సరిగా కుదరకుండా ఉందనీ, వంకలు పెడుతూ కాలయాపన చేస్తూ ఉత్తరాలు, రాశేడు.

సుబ్ర: పచ్చి అబద్ధం!

భీమే: అంటే లాభమేముంది? ఉత్తరాలు కోర్టువారి సముఖంలో దాఖలు చేస్తున్నాను.

సుబ్ర: ఆ ఉత్తరాలు మాక్లయింటు వ్రాసినవి కాకపోవచ్చును.

భీమే: దస్తూరి ఆయన స్వహస్తంతోనే వున్నది. కాదని రుజూచేసే భారం యిహ ప్రతివాదులపైనే వుంటుంది.

సుబ్ర: ఎందుకుంటుందీ-ముందర ఆయన దస్తూరేనూ అని రుజూ చేయండి. తర్వాత కాదని నేను సవాలు చేయిస్తాను.

భీమే: ముందుగా రుజూ చేయాల్సిన భారం ఎవరిమీద వుందో ఒక్కమాటు మర్చిపోయిన 'లా' చదువుకుని జ్ఞాపకం చేసుకుంటే తెలుస్తుంది కాని, పహాప్పదంటు ప్రశ్నలతో ప్రయోజనం ఏముంటుంది?

సుబ్ర: ఏంతైనా కలకంటే నాకే ఎక్కువ అనుభవమూ, ప్రాక్టీసూ కూడా వున్నదని చిత్తగించాలి.

జడ్జి: ఏమిటండీ; మీ ప్రాక్టీసుతో మాకేమిటి పనీ? కేసు సవ్యంగా నడవ నెందుకేల—

భీమే: అయ్యా! యువరా! యీ ఉత్తరాలు ఆయనగారికి యీ కామేశ్వరమ్మమీద విశ్వాసం ప్రేమా లేదని రుజువు పర్చడానికి ప్రబల సాక్ష్యాలు!

జడ్జి: ఆ ఉత్తరాల సారాంశం ఏమిటో నాల్గు ముక్కల్లో విడమర్చి చెప్పగలరా?

భీమే: ఓ! మహా బేషుగ్గా చెప్పుతుంటాను. ఆమె తనతో సవ్యంగా మాట్లాడేది కాదనిన్నీ, అందరి భర్తలకు వారి యిల్లాండ్రు సేవ చేస్తున్నట్లుగా సరిగా తనకు చేయలేదనీ, తనకు ఆమెవల్ల ఏవిధమైన లాభమూ లేదనీ ఒక ఉత్తరం 4-4-52 తేదీన వ్రాసినది—చెబుతూ వుందండి!

జడ్జి: అవును. ఆమె అట్లాలేదని రుజూ యెల్లా చేస్తారు?

సుబ్ర: (అందుకుని) అట్టి! ఆ మాటే నాకిక్క మరీమరీ అడగండి!


భీమే: సుబ్రహ్మణ్యంగారూ, కొత్త ఓపిక పట్టవయ్యా! అన్నీ తిన్నగా తెలిసొచ్చేస్తాయి. నా తర్ఫు యిచ్చినవారిలో నాలుగో వ్యక్తి సాంబయ్యగారున్నారే—వారు, ప్రతివాదియింట్లో పోట్లాటలు తీవ్రంగా వుండేవనిన్నీ, అర్ధరాత్రిదాకా, యిరుగుపొరుగువారికి నిద్రలేకుండా రావణయుద్ధం సాగుతూ వుండేదనిన్నీ చెప్పిన సాక్ష్యం యీ సందర్భంలో సావధానంగా చిత్తగించాలి.

సుబ్ర: ఇల్లు అన్న తర్వాత అగాలా పోట్లాటలూ అవీ జరుగుతూ వుంటాయి. అంతమాత్రాన దీనికంతా భర్తే కర్త అని, సిద్ధాంతం ఎల్లా చేయగలరు?

భీమే: చాల్లేవయ్యా! యింట్లో మొగవాళ్ళ వుంటుందా అధికారం! ఆడవాళ్ళ వుంటుందా? మీ యింట్లో ఆడవాళ్ళదే పైచేయి కావచ్చుకాని, లోకంలో మొగవాడు కాలు దువ్వండీ, ఆడదానికి పోరాటానికి అవకాశమే లేదు.

సుబ్ర: అల్లాగేం, వారి లోకస్వభావాన్ని యీ కేసు స్వభావానికి పోలికచేసి, వారు యింత ఉద్దేశ్యం చేద్దామనుకుంటున్నారేమిటి? లోకంలో రివాజుకు భిన్నంగా ఎందుకుండకూడదూ?

భీమే: కోర్టువారు చిత్తగిస్తే—యిటీవలనే వ్రాసిన ఉత్తరాన్ని పోయంచేసుకుని యీ వ్యాజ్యం నడపడం జరుగుతూంది. దీంట్లో భర్త రెండవ వివాహం చేసుకోబోతున్నానని స్పష్టంచేసినట్లుగాకూడా వుంది.



దేవదేవునకు నైవేద్యం

చిత్రకారుడు: గోలి శేషయ్య—తెనాలి.

★ దావా ఎడబాటు ★

జడ్జీ: భార్యాభర్తల యెడబాటు కలిగి యెన్నాళ్లైంది?

సుబ్ర: ఎంతండీ; మూడు సంవత్సరాలే నా కాలేదండీ. ఇంతట్లోకే అనుపోల్లి వ్యాజ్యం వేసింది.

భీమే: ఏంఆశ్చర్యం! యీ నాటికి సరిగ్గా పదున్నర సంవత్సరాలపైచిలుకు అవుతూ వుందండి.

సుబ్ర: అంతేగా నేనన్నదీను. మూడు సంవత్సరాలు అసలు ఎడబాటు. దావా చేసిన లగాయతూ విచారణలో ప్పటికి పైని రెండున్నర సంవత్సరం గడిచింది. ఇది కోర్టు వారు కలిగించిన 'దావా - ఎడబాటు' ఎడబాటే కాదు.

భీమే: అల్లాగని హైకోర్టుతీర్పు చూపించ గలరా?

సుబ్ర: తమకోసం ప్రతిదీ తీర్పుల్లో ప్రత్యుకోవుండేమిటి?

భీమే: పోతే పదరుభర్త భార్యను గాని, పిల్లవాణ్ణికానీ రమ్మని వ్రాయనే లేదు. తను వచ్చి తీసుకెళ్లడానికి ఏ ప్రయత్నమూ చేయలేదు. ఆయనవల్ల బాధలు పడ్డ వుండాలనికూడా నిశ్చయించుకుని నా మేకు నమ్మ స్వయంగా బయలుదేరివస్తానని వ్రాస్తే, రావద్దని కబురు పంపించినట్టుగా మనకు సాక్ష్యాలు చెప్పినవాళ్ళల్లో మూడో ఆయన 'రిహ్యాండ్' చెప్పినది తెలుస్తూనే వుంది. అందువల్ల నా క్లైంటు యింటికి స్వతంత్రించి వెళ్ళినా, అథవా గిల్లి జగడాలు పెంచి దాంపత్యజీవనం నరకయాతన చేసుకోడం తప్ప వేరే లేదనియూ, అంతకుముందే లేని అనుకూల్యం యిప్పుడు క్రొత్తగా విరిగి పడబోయేదిలేదనియూ నిర్ధారణ చేసుకునే యీ భరణం దావా చేసిందండి.

జడ్జీ: ఉభయులకూ అనుకూలంగావుండక పోతే, పిల్లవాడెల్లా కలిగాడయ్యా?

సుబ్ర: కత్తిలాంటి ప్రశ్న వేశారు; పోనీ, ఆ పిల్లవాడు ఆయనవల్ల పుట్టలేద నన్నా అనమనండి - చూదాం.

భీమే: ఏమిటి చూడాం-పిల్లాడెక్కడా ఆ నీలో సగం హక్కు లేకుండా చేసి, పార్టీకి చేతులు కడిగి కూర్చోపెట్టే చవట తమకున్నా నటయ్యా భీమేశ్వరావుసంటే?

సుబ్ర: అయితే జడ్జీగారడిగేదానికి సమాధాన మిచ్చుకోవాల్సి వుంటుంది.

భీమే: అదెంత పని; అనుకూలత అంటే, మనస్సు కలవక, చీటికీ, మాటికీ, చిర్రుబుర్రు మనుకోవడాలూ, ఏమాత్రం శాంతి సౌఖ్యాలు లేకుండా యిద్దరూ కస్సుబుస్సు మనుకోవడాలూ, మిరియాలు నూరుకోవడాలూ అనిగానీ నా తాత్పర్యం; తమ రభిప్రాయపడ్డట్టు ఆ అనుకూల్యం లేకపోవడం కాదండి. ముఖ్యమైన పాయింటు ఏమిటంటే; పిల్లవాడు పుట్టిందగ్గర్నించే కాని యీ మనస్పర్థలు, అంతకుముందేదో వెట్టుకొచ్చారుగా!

సుబ్ర: అసలు, కాపరమే చేయలేదని. కమ్మా యీ వ్యాజ్యం వేసిందీ?

భీమే: తమ రింకోసారి దస్త్రం విప్పి, చదువుకుంటే ఆ దర్శ్యసందేహాలన్నీ తీరి పోతాయి. భార్యాభర్తలు కొన్నాళ్ళు కాపరం చేసించారయ్యా అంటూ ఇందాకటినుంచీ చెప్పలేక నోరు నొప్పి పుడుతూ వుంటే—కోర్టువారి తల కెక్కించడమే అంతంతమాత్రంగా వుంటే మీ బుర్రలోకి ఏ విషయమూ దిగుమతీ చేయడం అసాధ్యమైన పని సుబ్రహ్మణ్యంగారూ;

జడ్జీ: ఏమండీ; కోర్టువారి తలకెక్కించడం అంత కష్టమైనదనా మీ అభిప్రాయం?

భీమే: అయ్యబాబోయ్; నేను ఎల్లా అన గలనండీ అల్లా అని.

జడ్జీ: ఒహో చెంప అంటూ, అల్లా అన గలనా అంటూ లేమండీ? మీరండీ! నిజమైన గడుసుదనంగల లాయరంటేను!

భీమే: అః; జడ్జీలందరూ అదూలే అంటూంటారండి! నా కొక్క మాట్లాండి కూడా ఆ ఆశీర్వచనమేనండి!

(అంతా ఒక్కసారి నవ్వుతారు)

జడ్జీ: మరి మీరు చెప్పేది పరిశీలించి చూస్తే:- భరణం అడగడానికి కావాల్సినంత అభిప్రాయభేదం కానీ, ప్రాతికూల్యం గానీ కన్పించడంలేదు. పోనీ మీరు వక్కాణించిన పరిస్థితులే పరిపోగలవూ అనేందుకు తార్కాణంగా కేసులు ఉదహరిస్తారా?

భీమే: కేసులెందుకు లేవండి; బొచ్చెడు కేసులున్నాయ్ నా వద్ద. కలకత్తా, లాహోర్, పాట్నా, మైసూర్ తీర్పులెన్నో గుట్టలు గుట్టలుగా వున్నాయండి; పైగా ఒక్క మనస్పర్థలే కాకుండా శారీరిక హింస చేసినట్లు కూడా సాక్ష్యం వుంది కదాండి.

సుబ్ర: పులుసులో వుప్పు ఎక్కువేస్తే అట్లకాడ పెట్టి కొట్టడం కూడా హింసే నండీ?

జడ్జీ: అట్లకాడపెట్టి కొట్టినందు చేత హింసించడం కానేరదు. అది నేను ఒప్పుకోదల్చుకోలేదు. నేను అడిగిందానికి మద్రాసు హైకోర్టుతీర్పు ఏదైనా వుంటే చూడండి. అసలు, ఆ తీర్పు ఉందా?

భీమే: ఉండ కెక్కడికి పోతుందండి; తప్పకుండా ఉంటుంది. వెతికి చూస్తానండి. (కూర్చుంటాడు)

జడ్జీ: సుబ్రహ్మణ్యంగారూ, మరి మీ విషయ మేమిటి?

సుబ్ర: భీమేశ్వరావుగారు వాదించడం పూర్తయిందంటే, నేనూ మొదలెడతానండి. లేకపోతే మధ్యలో ఉడత లేచినట్లు లేస్తూ దీర్ఘోపన్యాసాలిస్తూ అంతరాయం కల్గిస్తారండి.

జడ్జీ: (నవ్వి) మహో - మీరు మన్నించినట్లు! ఏం ఫర్వాలేదు కానీండి.

భీమే: (నవ్వుతూ లేచి) - నన్ను ఉడత

అన్నందుకు పరువునష్టం దావా ఎందుకు వేయకూడదో తెలుసుకోగోరుతున్నాను.

సుబ్ర: ఇంత వుంటే అంత చెప్తావ్! కూర్చోవయ్యా శ్రీమహేశ్వరరావుగారూ; నిన్ను 'ఈ పని' అంటానా? 'ఈ పని చేసినట్లు' అన్నాను—'అట్లు' - అంటే మీరు లేఖనం ఎట్లా వుంటుందో దాని ప్రకృతిని గూర్చిన క్రియావిశేషణం లాంటిది కాని, మీ స్వభావాన్ని గూర్చి కించపరిచే మాట కాదు లెండి.

జడ్జి: శ్రీమహేశ్వరరావుగారూ; పోనీ, మీ కిప్పుడు ఏం పరువు నష్టమైందని చింతిస్తున్నారు?

శ్రీమ: (నవ్వుకుని కూర్చుంటూ) అవును లెండి; ఏదో నవ్వులాటకన్నాను. ఇట్లాంటివి రోజూ సహస్రం వింటుంటాం. ఇవన్నీ లెక్క పెట్టుకుంటూ కూర్చుంటే ఘటాలను కొంలెండి!

సుబ్ర: (లేచి) - వాదియొక్క మొత్తం వాదంలో విశేషాలన్నీ అర్థరహితాలూ, అసంభవములు, అసత్యములూను. మా క్లైంటు అయిన విశ్వేశ్వరం తన భార్యకు వ్రాసుకున్న ఉత్తరాలు కొన్ని మాత్రమే బయట పెట్టి, తక్కినవి బయట పెట్టక పోవడంవల్ల, వాటియొక్క పూర్వాపర సందర్భశుద్ధి అర్థం కాకుండా వున్నది. అందువల్ల ఒకానొక కల్పితగాథలాగా తయారై, వాది కేసు నిలుస్తున్నట్లుగా కనిపిస్తున్నదే కాని, తక్కిన ఉత్తరాలు కూడా బయల్పరిస్తే కేసు మొత్తం మంచు కరిగినట్లు కరిగిపోవలసినదై యుంది.

స్వతహా విశ్వేశ్వరం అమాయకుడూ, కపటం లేనివాడూ కావడంచేత తన భోళా గుణంకొద్దీ భార్యతో ప్రవర్తించడంవల్ల, కోరి నెత్తిమీదికి యీ ముప్పు తెచ్చుకున్నాడు. కనుక శేషించిన ఈ ఉత్తరాలు కూడా బైట పెట్టిస్తేనే దీంట్లో న్యాయం జరుగుతుంది.

శ్రీమ: మిగిలినవీ ఉత్తరాలు బైట పెట్టాలా! ఇంతకంటే దొంగవాడికి మొండిచెయి చూపించడమంటూ వేరే వుండదు.

సుబ్ర: కోర్టువారు చిత్తగిస్తే, - శ్రీమహేశ్వరరావుగారు యీ క్షణంలోనే బైటపడిపోయ్యారు. చూడండి, ఏం ఘాయిత్యం; ఉత్తరాలన్నీ దాఖలు చేయలేదు?

జడ్జి: శ్రీమహేశ్వరరావుగారూ, ఉత్తరాలన్నీ ఎందుకు దాఖలు చేసుకోలేదు?

శ్రీమ: చిత్తం; దంపతులు వ్రాసుకున్న వాట్లో కొన్ని చూడకూడనివికూడా వుంటాయండీ; తమకు తెలిని విషయం ఏమీ కాదండి. అవి కేసుకు సంబంధించినవి కాదు. అంతమాత్రాన నేను దాఖలు చేసిన ఉత్తరాలపటుత్వ మేమీ తగ్గిపోదు.

జడ్జి: విశే, ఉభయులయొక్క దాంపత్యానురాగములు ఎట్టివో ఎట్లా నిర్ణయించేట్టూ?

సుబ్ర: అంతదూరం పోనక్కర్లేదండి; భర్త అప్పుడప్పుడు భార్యకు వ్రాసిన ఉత్తరాల నకళ్లు భద్రపరచి వుంచాడండి. అవి తమరు ఒప్పుదలయితే బైట పెడతామండి.

శ్రీమ: ఇది మరీ ఘోరం! ఆ ఉత్తరాల నకళ్లు తీరిగ్గా కూర్చొని సుబ్రహ్మణ్యంగారే వ్రాయించి వుంటారు. ఇదంతా ఒట్టి ఫోర్జరీ! అవి మాకు చేరలేదు. ఆ నకళ్లు దాఖలు చేయడానికి నేను అభ్యంతరం తెలుపుతున్నాను.

సుబ్ర: ఇహ నేమి చెప్పాలి; ఫోర్జరీ అంటే అర్థం తెలీని లాయర్లుకూడా యీరోజుల్లో చలామణీ అవుతున్నారు. నకళ్లు దగ్గరుంచుకుంటే ఫోర్జరీటండీ

జడ్జి: అసలు ఉత్తరాలు శ్రీమహేశ్వరరావుగారి దగ్గరే లభ్యం కావాలి. అవి లేనప్పుడు మీ నకళ్లను సాక్ష్యంగా తీసుకోవడం ప్రమాదకరం. అయినా భర్త భార్యకు వ్రాసే వుత్తరాలకు నకళ్లు తీసివుంచుకొన్నాడనడంకూడా చాలా హాస్యాస్పదంగా వుంది.

సుబ్ర: ఎన్నటికీ కాదండి విశ్వేశ్వరం నకళ్లు దాచిపెడుతున్నాడంటే, అతగాడి భార్య ఎంత అవిశ్వసనీయురాలుగా ప్రవర్తించిందో తెలుస్తోందికదా.

శ్రీమ: ఆమె అవిశ్వసనీయురాలుగా వుండడముచేతనా; లేక ఆడదాన్ని చేసి, ఏ భరణంకోసమైనా దావా వచ్చేట్లుగా వుంటే ఎదురు వేయవచ్చని ముందే పన్నిన పన్నాగమా! మరి,—ఇప్పుడేకదా విశ్వేశ్వరం అమాయకుడూ, భోళామనిషీ అని పలికినారూ? నకళ్లు కూడా దాచుకున్నారా!

సుబ్ర: (విసుక్కుంటూ) చివరికి ఎన్నో ఉత్తరాలు వ్రాసి, విసిగి, వేసారి, కామేశ్వరమ్మ దగ్గరికెళ్ళి యింటికి రమ్మనమని బ్రతిమలాడి, రాకపోవడంచేత, 'మళ్ళీ వివాహం చేసుకుంటాను' అంటూ ఒక ఉత్తరం వ్రాసినమాట వాస్తవమేనండి అదీ బెదిరింపుగా మాత్రం వ్రాశాడు లెండి.

జడ్జి: అయితే, ఇది బెదిరింపుగా మాత్రమే వ్రాశాడు కాని, నిజంగానైతే వివాహం చేసుకొందామనే ఊహ లేదంటారు.

సుబ్ర: చిత్తం; అందువల్లనే, భరణం అడగడానికి ఏ విధమయిన తావు లేదంటున్నాను.

జడ్జి: భార్య వస్తానంటే తీసుకెళ్ళి కాపురం చేయడానికి ఆక్షేపణ లేదుకదా?


సుబ్ర: అక్కడే వస్తున్నదండి గట్టి చిక్కు:- యిన్నాళ్ళనించీ సంగనాచి తుంగబుర్రలా నటించి, యివ్వాళే భరణానికి దావా వేసిన వ్యక్తికి కోపు ఏమైనా చేయగలదండి. అందుకే పిల్లాడిమీద తండ్రికే హక్కు ఎలాగూ వుంది కనక, పిల్లాణ్ణి స్వాధీనం చేయించి, కేసు నిలవదు కనుక ఇది కొట్టేయించమని ప్రార్థిస్తూ వున్నాను.

జడ్జి: (విసుగు చెంది) ఇది మీతో తెమిలే వ్యవహారంగా కన్పట్టం లేదు. ఇద్దరూ ప్రతిపక్షాలూ వివాదం చేస్తున్నారే కాని న్యాయం ఎవరిపక్షాన వుందో తేల్చనీయటం లేదు. గాలికబుర్లన్నీ ఊహించుకుని తీర్పు చెప్పడానికి వీలులేదు. నేనే కొన్ని విషయాలు స్వయంగా తెలుసుకుంటాను. సుబ్రహ్మణ్యంగారూ, మీ పార్టీ ఏడీ?

సుబ్ర. (చూపిస్తూ) ఇతడే విశ్వేశ్వరం.

(విశ్వేశ్వరం దగ్గి పెట్టి బోనెక్కబోతాడు. జడ్జి ఆపుతాడు.)

జడ్జి: విశ్వేశ్వరం! నీవు బోను లెక్కే పని పూర్తిగాయింది. ప్రమాణం నేనిప్పించిన తంతంతో నాకే విసుగొచ్చి బో



★ దావా ఎడబాటు ★

తరచ లేకుండా వున్నాయి. అందువల్ల అంతర్యంగా కొన్ని విషయాలు నిన్నే అడుగుతాను. పాతిక్యం ఇంతవరకూ వచ్చిన దాన్ని బట్టి చూస్తే నిన్నే నేరస్థుడివిగా, భరణం యిచ్చుకోక తప్పనట్టు కన్పిస్తూంది.

సుబ్బ: (అడ్డ వెళ్తూ) ఆయన దేముందండి; నేను జడ్జీకి బాధ్యతా, భారమూ నామీదే వుంది. మీ రడగదలచిన ప్రశ్నలన్నీ అడిగితే విన్నవించుకుంటాను. ఇంకో వాది చెప్పినది ఎంత అసందర్భంగా వుందో, ఎంత చట్టవిరుద్ధమో నేను చెప్పాల్సిలేకుండా వుంది.

జడ్జీ: భీమేశ్వరరావుగారూ! మీ పార్టీ యీమేనా?

భీమే: అవునండి,—కామేశ్వరమ్మ. ఆమెను మీరడగదలచిన విషయాలన్నీ అడగవచ్చునండి. ప్రత్యక్షంగా రంకే - ప్రతివాది యేం నిజం చెబితే తన పక్షం తో అబద్ధమైపోతుందో అని భయపడుతుంటున్నాడు కానీ; సత్యం, న్యాయం మావైపు వుండగా మాకెందుకండీ భయం

జడ్జీ: అల్లాగైతే ప్లీడర్లిద్దరూ కొన్నాళ్ళు ఓపిక పట్టి మాట్లాడకుండా వూర్కోవాలి. మధ్యలో లేచారా నేను సహించను.

ఏమమ్మా! నీ పేరేగా కామేశ్వరమ్మ? నీవింత చిన్న వయసులో భరణానికి దావా తెచ్చావు. నీ పరిస్థితి నాకు జాలిగొల్పుతూ వుంది. నీ కేసు గెలిస్తే గెలవ వచ్చు. నీవు భరణం రాబట్టుకుంటే నీ కుమారుడ్ని తండ్రి తీసుకుపోతాడు. అల్లా ఒప్పగించక తప్పదు. పోతే, జీవితాంతం మీ యిద్దరికీ ముడి బంధాలు తెగిపోయినట్లే అనుకోవలసి వస్తుంది. అందుకు సమ్మతిస్తున్నావా?

కామేశ్వరమ్మ: అల్లా ఏందుకుంటాం లెండి. ఏనాటికైనా చేసుకున్న భర్త ఆయన కాకపోతారా? నేను భార్యను కాక పోతానా?...

జడ్జీ నీవేదో అమాయకురాలిలా కన్పిస్తున్నావు. ఇవాళ ఆ పిచ్చితోవాలు మానుకుని నేను నిర్ణయించబోయేది భరణం - నెలకు ఒక వందరూపాయలు తీసుకుంటూ సంతృప్తి పడాలి సుమా.

కామే: వంద రూపాయలేనా! నెలకు నాలుగువందలు యిప్పిస్తారని ప్లీడరుగారు చెప్పారుగా?

జడ్జీ ఏం నీ ఒక్క జీవనోపాధికి వంద రూపాయలు చాలవా? నాలుగువందలేం చేసుకుంటావ్?

కామే: సొమ్ములు చేయించుకుంటాను. ఏదో ఒకటి చేసుకుంటాను. జీవనోపాధికి యీనగారిచ్చే వందరూపాయలు దేనికి? దేముడు రక్షిస్తే పుట్టింటివారూ కలవారే అత్తింటివారూ కలవారే! ఏదో నాలుగువంద లిప్పిస్తారంటే యింతదూరం వచ్చాను గానీ.

జడ్జీ. లేకపోతే రాకపోదువు! (నవ్వు మొగంతో) ఐతే నీ జీవనం కడతేరేందుకోసం కాదన్నమాట ఈ భరణం! (భీమేశ్వరరావు లేచి ఏదో చెప్పబోగా జడ్జీగారు గుడ్లురిమి చూసే వెనకాడు)

జడ్జీ నెలనెలకూ నాలుగువంద లొస్తాయి అనుకో; ప్రతి నెలా సొమ్ములు కొనుక్కుంటూనే వుంటావా?

కామే: ఎందుకు కొనక్కోను? అప్పుడు మైనారు తీసికెళ్ళినప్పుడు నాకు నవ్వుల చంద్రహారం చేయిస్తా చేయిస్తానంటూ, ఆసాకూ యీసాకూ పెట్టి చేయించ నేలేదు. అది నాలుగైదు వేల ఖరీదైనా చేస్తుంది.

జడ్జీ: కాబట్టి, యీ నెలనెలా వచ్చే సైకం దాచిపెట్టుకుని అది కొనుక్కుందామనా ఆలోచన! అందుకోసం దావా వేశావా.

కామే: అంతేనండి. (మొగుణ్ణి చూసి నవ్వుకుంటుంది)

జడ్జీ. నీకేదో మతిపోయినట్లుంది.

భీమే: అచ్ఛంగా అంతేనండి. ఆమెకు అప్పుడప్పుడు మతిచాంచల్యం వుంటుందని చెప్పడం మర్చిపోయానండి. కావలిస్తే డాక్టర్ సర్టిఫికేట్......

జడ్జీ: మీ రూరుకోండి కాస్సేపు. కామేశ్వరమ్మా; నీ భర్తతో నువ్వు సంసారం చేయకపోయినా యీ ఆభరణాలు అలంకరించుకుంటే నీకు ముచ్చట తీరుతుందా?

కామే: ఆడదానికి ఆభరణాలు అందం, మొగవాడికి ఉద్యోగం అందం.

జడ్జీ: ఓహో సామెతకూడా వున్నదే! బాగుంది. వింత ప్రకృతి!!.. మరి నీ పిల్లాడి?

(కామేశ్వరమ్మ, అవతలవైపు ఎదురుగా సుబ్రహ్మణ్యంగారి ప్రక్క నిల్చున్న విశ్వేశ్వరం కుర్రాణ్ణి ఎత్తుకుని చూస్తూవుంటాడు)

జడ్జీ: ఇదేమిటి? తీర్పు చెప్పకుండానే ప్రతివాదికి పిల్లవాణ్ణి స్వాధీనం చేశారా?

కామే: తండ్రి దగ్గరికి కొడుకు పోడానికి—ఒకళ్ళు స్వాధీనం చేయాలా బాబూ!

జడ్జీ ఇంతకూ నిన్ను వదిలి పిల్లవాడు తండ్రిదగ్గర వుండటం నీకు సమ్మతమేనన్న మాట

కామే: పిల్లవాణ్ణి వదిలి పెట్టి నే వుంటానా ఎక్కడైనా? పిల్లాడి కనకే తక్కిని.

జడ్జీ (ఆశ్చర్యపోతూ) అదేమిటి, నువ్వు భర్తతోపాటు నివసించడానికి అంగీకరించేటట్లయితే యీ కేసంతా నడపడమెందుకు? అల్లాంటప్పుడు నీకు భరణం ఎల్లా ఒస్తుంది?

కామే: సొమ్ములు చేయించమని అడిగ దానికి పెట్టేదంటే భరణం దావా అయినా చేద్దామనుకున్నాం కానీయండి, ఐపోయిందేదో అయిపోయింది. నాకు భరణమూ వద్దు; బండలూ వద్దు. సొమ్ములు కొని పెడతానని ఒప్పుకోమనండి బాబూ! నేను మాత్రం మా బావను నా చేతో అన్నం వండిపెట్టుకోకుండా ఎన్నాళ్ళుంటానండీ అసలు యీ వ్యాజ్యం ఏదైనా గెల్చుకోవాలని అనుకున్నా గానీ .

జడ్జీ మీ బావ ఎవరు?

కామే: ఎవరేంటి? అదే, ఆ పేరి మూలా ఆయన పిల్లాణ్ణి ఎత్తుకుని నవ్వుతూ నిల్చోలా. (భర్తను చూపిస్తుంది)

[జడ్జీ, ప్లీడర్లు నవ్వుతారు]

జడ్జీ బావ అంటావేం మరి?

కామే: మా మేనత్త కొడుకేగా; చిన్నప్పటినుంచీ ఒకచోట పెరిగాం. ఇప్పుడే మొగుడైనాడని నాకేమైనా భయమిట్లా?

జడ్జి: అయితే చాలా వుండే వ్యవహారం! అయినతోనే ఉండిపోతావా?

కామే: చేసుకున్న మొగుడితో కాపరం చెయ్యకపోతే, ఆడదాన్నైన తర్వాత, ఎవరో ఒకరు లొంగిపుంచాలి నాకేసలు యిదంతా చూస్తే విసుగ్గేస్తోంది.

జడ్జి: భీమేశ్వరరావుగారూ, మీరు నడిపిన వ్యాజ్యానికీ, యీమె కథనానికీ ఎక్కడా పొత్తులేదే!

భీమే: తమరు శ్రద్ధగా చిత్తగిస్తే...

జడ్జి: ఇహ మీరు చాలించండి! విషయాలు స్పష్టమౌతున్నాయ్ (భీమేశ్వరరావు దిగాలుపడి చూస్తాడు) కామేశ్వరమ్మా, యింత సిగ్గున్నదానివి, బోనులో ఎక్కిన రోజున, నీభర్త కొట్టాడనీ తిట్టాడనీ చెప్పేవుకదూ!

కామే: అల్లా చెబితేగాని భరణం యివ్వరట గా.

జడ్జి: ఎవరు చెప్పారు!

కామే: ప్లీడరుగారు.

భీమే: పైగా ఇదొకటా నాపైని, కేసంతా గుల్లాన పడేసింది బాలిక.

జడ్జి: (నవ్వుతూ) ఏమయ్యా విశ్వేశ్వరం! మరి నీభార్యతో నీవు సరిగా వుంటావా?

విశ్వే: తమరు పెద్దవారు ఏదో యిన్నేళ్ళకు శలవుగా మీ సమ్ముఖంలో నా భార్యాపుత్రుల్ని కళ్ళారా చూసుకో గలిగాను దానికి సాయం చేయించకపోతే రానని అలిగి పుట్టింటచేరి మారాం చేసిందండి ఇంకేంలేదు

జడ్జి: ఆమె నీతో సరిగా కాపరం చేస్తుందని నీకు నమ్మకం ఉందా.

విశ్వే. చెయ్యకేం చేస్తుందిలెండి పిచ్చి కాపుల్లి (భార్యకేసి చూసి నవ్వుతాడు)

సుబ్ర. అయ్యా, విశ్వేశ్వరం చిన్నవాడు భార్యను చూడంగానే అల్లా అంటున్నాడుగాని, అతని భవిష్యత్తును సవ్యంగా ఆలోచించుకొని మాట్లాడ్డం లేదండి

జడ్జి. అందుకని, మీరు ఆలోచించి పెడుతున్నారా? కామేశ్వరమ్మా! నీభర్త రెండోవివాహం చేసుకుంటానని - ఉత్తరం వ్రాశాడుకదూ?

కామే: ఆఁ! అల్లాగే రాస్తుంటాడు చేసుకుంటాడా పెడతాడా, ఇన్నాళ్లనించీ కాపరం చేసేదానికి నాకు తెలీదట్టా?

విశ్వే తెలిసిందికనకనే కోర్టు కీడ్పించావు నన్ను.

కామే. (పెద్దగొంతుతో) - అయితే, నువ్వు చంద్రహారం, రవ్వల కమ్మలూ, ఉంగరాలూ చేయించేవట్టా?

విశ్వే. అందుకోసం రిజిష్టరీ నోటీసు లిస్తా?

కామే: ఆ సంగతి ఆడకూతురికేం తెలుస్తుంది? ఆ భీమయ్యగార్ని అడుగూ! డబ్బు వస్తుందంటే సరేనన్నాను.

జడ్జి: (సీరియస్‌గా బల్లచరిచి) - ఇదేం కోర్టు అనుకున్నారు? చేపలసంత అనుకున్నారా! ఇక్కడకి వ్యాజ్యం వేయడానికి వచ్చారా, పోట్లాడుకోడానికొచ్చారా?

సుబ్ర: (పోయిన ధైర్యం తెచ్చుకుని) - అధికారులు మా నోళ్ళకు బీగాలు వేయిస్తే యిల్లాగే జరుగుతుందండి మీ రిచ్చిన అలుసు చూసుకుని పార్టీలు వగలుపోతున్నారు. ఇది కోర్టనీ, ఇల్లా వ్యవహరిస్తే మహాపచారమనీ ఏ కోశానా గౌరవమున్నట్టు లేదు .. ముఖ్యంగా ఆ కామేశ్వరమ్మ మాటల్లోనే ఎంత సాహసమూ, ఎంత స్వతంత్రమూ వుందో తమరీపాటికి గ్రహించే ఉన్నారు ఇప్పటికైనా నా పార్టీ నిర్దోషి అనీ, తప్పు అంతా ఆమెదేననీ, తీర్పు దయచేయించండని అడుగుతున్నాను

జడ్జి: (చిరాకుగా) - ఏమిటి దయచేయించడం! ఆమె స్వతంత్రం గలదికను కనే యథార్థం తేలిపోయింది. అన్యోన్యానురాగంగల భార్యాభర్తలు ఏవో ఉత్తరాలు వ్రాసుకుంటే అవన్నీ తీసుకువచ్చి, - మీ ఫీజులకోసం యింత గ్రంథం యిద్దరూ నడిపేరు ఈ కేసు రాజీకి వచ్చి వల్లు వ్రాస్తే సరిపోతుంది

భీమే: అల్లా చేయడం తమ బోటివారికి ధర్మంకాదని వినయపూర్వకంగా వేడుకుంటున్నాను

సుబ్ర: అవును నేను యీ కేసు రాగానే చదివి, చాలా బిగువుగా సిద్ధపడుచుకుని వచ్చాను. ఇది నెగ్గక తప్పదు. ముఖ్యంగా కలకత్తా వీక్లీ నోట్స్ 1942

జడ్జి పార్టీలు రాజీపడుతోంటే మీకేం కేసులు కావాలంటారేమిటి?

భీమే (కోపంతో ఊగిపోతూ) యీ రాజీపడేవాళ్ళందరూ ఎందుకో అఘోరించుకుంటే మా ప్రాణాలు తోడేయకుండా పరిపోయ్యేదికదా

జడ్జి అందుకోసం అబద్ధపు సాక్ష్యాలు తయారుచేసి, అమాయకుల్ని కోర్టులకి లాగడం నేను సహించను

భీమే ఆ మాటకొస్తే అది మా బార్ అసోసియేషన్ కే అవమానం! మాన్యులైన జడ్జీగారు మేమంత గతిమాలి వుండలేదని తెలుసుకోవ గోరుతున్నాను.

సుబ్ర: ఆ విషయంలో నా ఆప్తమిత్రుడైన భీమేశ్వరరావుతో పూర్తిగా ఏకీభవిస్తున్నాను

జడ్జి (చిరునవ్వుతో) కామేశ్వరమ్మా, యీ వ్యాజ్యం వేయించడానికి మీ వకీలుగారే కదూ కారణం!

కామే: నేనే వేయమన్నానండి; సాక్ష్యం కూడా నేనే యిప్పించానండి. ఆయన మొదట్లో ఒద్దనే అన్నారండి.

జడ్జి: అయితే మరి మగణ్ణి ఎందుకు కూర్చుకున్నావ్?

కామే: అందరి మనసులూ ఒకేలాగు నిలుస్తయ్యా బాబూ! మా బావను చూస్తేనూ ఎందుకనో యిదంతా అనిపించిందండి.

జడ్జి మరి మీ కెవరికీ లేంది - ఇక్కడ ప్లీడర్లకూ జడ్జీలకూ పనిలేదనా యీ రభసంతా?

కామే: ఏమోలెండి! అయిపోయిందేదో అయిపోయింది. తెలివిస్తే పడతానండి.

జడ్జి. అంత సులభంగా వదలడానికి వీలుండదు. మీరిల్లా అబద్ధపుసాక్ష్యాలు తెచ్చినందుకు జైల్లో కొన్నాళ్లుండి, జరిమానా చెల్లించుకోవాల్సి ఉంటుంది

కామే: మీ కాళ్ళకు దణ్ణం పెడతాను బాబుగారూ, మన్నించాలి

జడ్జి (నవ్వుతూ) చూశారూ సుబ్రహ్మణ్యంగారూ, భార్యాభర్తల్ని విడదీయడం ఎంతకష్టమో!

సుబ్ర: ఇదంతా మమ్మల్ని అవమానం పాలుచేయడానికొచ్చిందండి

భీమే: జడ్జిగారు చాలా మెత్తని మనసు గలవారు కనక సరిపోయిందికాని, యీ ప్రవర్తనకు ఏమైనా శిక్ష విధించవచ్చునండి

జడ్జి. (కుర్చీకి చేరగిలపడ్తూ) అవును. శిక్షించడమంటే, ఆభరణాలు చేయించుకోడానికని భరణపు దావాలు వేసేవాళ్ళని శిక్షించాలా? అబద్ధపుసాక్ష్యమైనా సిద్ధం చేయించి అల్లాంటి వాళ్ళ కేసులు గెలిపించే వాళ్ళని శిక్షించాలా? ఎవర్ని శిక్షించాలి??

["O. S, 86/58 గోపాల్ రావ్ వర్సెస్ సుబ్బరామయ్య," అని బెంచి గుమాస్తా కేక వేయగా బంట్రోతు గోపాల్ రావ్, గోపాల్ రావ్ అని కేక వేస్తుంటాడు. యీయిద్దరూ చేతులు కలుపుకుని బైటికి నడుస్తూండగా, భార్యాభర్తలు ఒకరినొకరు చూసుకుంటారు. తెర వాల్తుంది] ★

చాకిరి

నాన్నగారు భోంచేసి వంటింట్లో నుంచి 'త్రేవు' మని త్రేనుస్తూ హాల్లోకి వచ్చారు. అప్పుడే మా భోజనాలయ్యాయి. నేను భోంచేసి సరాసరి హాల్లోకి వచ్చాను. టేబిలు ముందు కూర్చుని హెడ్ ఫోనుబాగు చేయడంలో నిమగ్నుణ్ణయ్యాను.

నాన్నగారు పొగాకు తొడమీద పెట్టుకొని చేత్తో రాస్తూ చుట్ట నిర్మించడంలో నిమగ్నులయారు.

'ఓరేయ్ గోపీ!' అని పిల్చారు చుట్ట చుట్టడం పూర్తయాక. నేను హెడ్ ఫోను చెవికి తగిలించుకున్నాను కాబట్టి నాకు వినబడలేదు.

'నిన్నేరా గోపీ' అని పిల్చారాయన తిరిగి. నాకు ఈసారి అస్పష్టంగా వినబడింది.

'ఏం కావాలండీ నాన్నగారు' అన్నా అని తగిలించుకున్న హెడ్ ఫోను తీసేస్తూ

'నీతో వచ్చిన ఖర్మం ఇదేరా. ఇంట్లో విశేషమయిన రేడియో వుండగా దాంతో చస్తావేమిటి. అగ్గిపెట్టెలా తగలెయ్యి' అని అన్నారాయన కోపంగా.

అప్పుడే అమ్మ పనంతా పూర్తిచేసుకొని హాల్లోకి వచ్చింది. వంటిల్లు చీకటిగా వుంది ఒక నిమిషంసేపు 'స్విచ్'కోసం దేవులాడి ఆఖరికి వెలిగించి, మరో రెండు నిమిషాల్లో 'అగ్గిపెట్టె' అన్వేషణ ముగించి వచ్చి అందించాను నాన్నకి.

అయిదునిమిషాలు నిశ్శబ్దం ఆవరించింది.

'వాడా చేసే' అని ప్రశ్నించారు నాన్నగారు అమ్మని.

“ఏమోనండి నాకేం తెలుసు. వాళ్ళేమయినా నాతో చెప్తారా. సాయంత్రం ఆఫీసునుండి రావడం కాఫీ ఫలహారాలు సేవించడం. తర్వాత ముస్తాబయి ఊరిమీద షికారికి వెళ్తారు. అయినా వీళ్ళకి చాకిరీ చేసేసరికి నా తల ప్రాణం తోకకివస్తోంది.” అని సమాధానమిచ్చింది అమ్మ.

“తొమ్మిదయింది ఇంకా రాలేదు. ఎక్కడికి వెళ్ళాడో గోపీతో ఏమన్నా చెప్పేడేమో కనుక్కో”

'ఒరేః గోపీ అన్న యెక్కడికెళ్ళాడురా' అని అడిగింది

హైద్రాబాదు రేడియో స్టేషనునుండి నాటకను హెడ్ ఫోనులోకి తెప్పించాలని ప్రయత్నిస్తున్నాను నేను.

అప్పుడే ఆగ్నేయాస్త్రం దూసుకొచ్చింది నా చెవిలోకి.

'ఏమిటే అమ్మా' అన్నా హెడ్ ఫోను తీస్తూ.

'ఇంట్లో రేడియో వుందిగా దాంతో పడి చస్తావెందుకు, ఏం వినిపిస్తుందిరా నీకు దాంట్లోకి?'

“ఇంతకీ ఎందుకు పిలిచావు' అని ప్రశ్నించా కోపంగా.

'బాగుంది వరస. రేపు పెళ్ళయితే కాపరం ఎలా చేస్తావో మరి. ఊ అంటే

బుద్ధవరపు శ్రీనివాసరావు

కోపం. 'ఆ అంటే అపరాధం. ఇలా అయితే ఎలా చావాలి నీతో'

నాకు చిర్రెత్తుకొచ్చింది. నేనింకా అవివాహితుణ్ణి. అప్పుడే కాపరం గొడవ.

'అమ్మా! నాకింకా పెళ్ళవలేదు. సంసారం గొడవ అప్పుడేఎత్తావు. అప్పటి మాట ఇప్పుడెందుకు. అసలు అడిగిందేమిటంటే నీ చేసా అనవసరంగా గొడవ చేస్తావు'

'చూశారటండీ వరస. నేనట అనవసరంగా గొడవ చేస్తున్నానట' అంది అమ్మ నాన్నతో. చుట్టతో మేఘాలు నిర్మిస్తున్న నాన్న వరాకుగా 'పోనీలెద్దూ ఎందుకొచ్చిన అనవసరపుగొడవ' అన్నారు.

అమ్మ కారాపధానికి లేచింది.

'మరి బాగుందండీ. మీరే అంటున్నారు అనవసరపుగొడవని. సరే ఇంకేం తండ్రీ కొడుకు లేకమయారు. నేనెలాపోతేమీకేం. అసలు నా విషయం ఎవరైనా పట్టించుకుంటేగా. పొద్దున లేచింది లగాయితు రాత్రి పదింటివరకూ బండెడుచాకిరీ. అసలే పనితో సతమతమౌతున్న నాకు తీరిక ఏదుస్తేగా. ఇంతకీ వాడెక్కడికి వెళ్ళాడని అడుగుతే ఇంత గొడవయింది. అయినా నాకెందుకులెండి” అని ముగించింది అమ్మ కోపాన్ని దిగమింగుతూ.

చుట్ట నిషాలో వున్న నాన్నగారు 'పనిమనిషి వుందికదే. నీకేం ఖర్మం బండెడు చాకిరిచేయడానికి!' అన్నారు.

'మీకేం తెలుసు దాని విషయం. దాని మొహం. దానిపని తగలడ. అంట్లు తోముతుంది రెండుగంటలసేపు. తీరా చూస్తే ఎక్కడి జిడ్డు అక్కడే. తిరిగి నేను తోమాలి. ఇల్లు తుడిస్తే ఎక్కడిచెత్త అక్కడే'

అమ్మ మాట్లాడితే ఒక ఫర్లాంగు దూరమయినా వినిపిస్తుంది అలాంటప్పుడు నా అవస్థ ఏమని చెప్పను. అప్పుడు నా హెడ్ ఫోనులో ప్రసారమయే నాటకం బదులు అమ్మగారి ఉపన్యాసం ప్రసారం అవుతుంది.

“అంతగట్టిగా అరుస్తావెందుకే అమ్మా!” అన్నాను నేను కోపంగా.

“చూశారటండీ వీడి మాటలు”

నాన్న చుట్టని అవతలపారేస్తూ “ఉన్నది చెప్పాడు. వాడిమీద పడతావెందుకు” అన్నారు.

అమ్మ మొఖం కోపంతో ఎర్రబారింది.

నాన్న తిరిగి అన్నారు. “చూడు నీవు నిజంగా నోరు పారేసుకుంటున్నావు. ఎవరన్నా వింటే, నిజంగా నువ్ మైక్ లేకుండా ధారాళంగా ఉపన్యసించగలవ్”

ఈమాటలు అమ్మ హృదయంలో ప్రజ్వరిల్లుతున్న అగ్నిలో ఆజ్యం పోసినంత పనయింది. అమ్మ ప్లేటు మార్చింది.

“చూడండీ నేను ఇంతమందికి వండి వార్చలేను. అంతా పెళ్ళెప్పుడు కొడుక్కి అని వేధిస్తున్నారు. ఏదో కోడలు వస్తే ఇద్దరం సర్దుకుపోగలం. నా మాట విని అది కాస్తా అయిందనిపించండి” అంది అమ్మ.

“వేధిస్తే వేధించనీ. సమయం రావాలి” అన్నారు నాన్న.

“ఏమన్నా మీతో చిక్కే” అంది అమ్మ. కళ్ళనుండి కన్నీరు రాకపోయినా కొంగుతో కళ్ళని తుడుచుకుంటూ.

నాన్నగారి హృదయం మంచుగడ్డలా కరిగిపోయింది.

'ఛీ! ఈమాత్రానికే ఇంత బాధపడడమెందుకూ.' అన్నారు నాన్న.

'నేనింక భరించలేను ఈ చాకిరీ. ఏమైనా ఈయేడు వాడి పెళ్ళవాలి' అంది అమ్మ.

'ఆరు నూరైనా, నూరు ఆరైనా అంతే అంటావా అమ్మా' అడిగా నేను.

★ చాకిరి ★

'ఆ' అంది నా కేసి చురచుర చూస్తూ ఇంతకీ గొడవంతా నా మూలా నొచ్చిపట్టు

'అన్నయ్య ఎక్కడికెళ్ళాడురా ఇంతకీ' అన్నారు నాన్న

'సినిమాకెళ్ళాడు' అని సమాధానమిచ్చాను.

'సరే ప్రారంభించండి పెళ్లి ప్రయత్నాలు' అంది అమ్మ, విజయసూచకమైన నవ్వుతో

"నువ్వే వీరమ్మ రత్తమ్మగారు మా అబ్బాయికి పిల్లని చూడండి అనిగాని లేకపోతే 'విఠండోయ్ పిన్నిగారు మా అబ్బాయికిమంచి సంబంధం చూడండి' అనో అడగాలి అప్పుడు మీ ఫ్రెండ్సు తెస్తారెన్నో సంబంధాలు" అన్నా నవ్వుతూ నేను

ఈసారి అమ్మకి కోపం వచ్చింది కాని అప్రయత్నంగా నవ్వేసింది

'ఏదో నా ఆరాటం కోడలువస్తే సగం బరువు దిగుతుంది ఏదో వాడిని ఒప్పించాలి పెళ్ళి త్వరలో అవుతే బాగుంటుంది' అంది అమ్మ

సినిమానుంచి అప్పుడే వచ్చిన అన్నయ్య 'ఎవరిపెళ్ళి' అని ప్రశ్నించాడు నేను అన్నా 'నీపెళ్ళే' అని

'నా పెళ్లా ఇంత తొందరెందుకూ' అన్నాడు ఆముదం తాగినవాడిలా

'నేను మీకు చాకిరీ చేయలేను ఏదో కోడలువస్తే బరువు దిగుతుంది. అందుకనే నేను చెప్తున్నా పెళ్ళిచేసుకోమని' అంది అమ్మ

'సరే మీ ఇష్టం' అన్నాడు అన్నయ్య

"సినిమా ఎలాగవుందిరా" అని అడిగా నేను

మా అన్నయ్యకి సినిమాపిచ్చి ఎక్కువ


'చిత్రానికేం బాగా నే వుంది' అని అన్నాడు మేజోళ్ళు తీసేస్తూ

* * *

సంబంధా లొచ్చాయి నాన్నకి అమ్మకి నచ్చితే మాకు నచ్చేవికావు. మాకు నచ్చితే వాళ్లు చెడగొట్టేవారు

ఆఖరికి ఓ సంబంధం అందరికీ నచ్చింది.

(49-వ పేజీ చూడండి)



సహజీవులు

ఫొటో డి. రామలింగేశ్వరరావు

వనితాలోకం

లలిత కళాభిరుచి ★

"ఏమండోయ్! ఆ సుశీల వాళ్ళమ్మాయికి ఒక పేద్దగురుని పెట్టి నాట్యం నేర్పిస్తోందిట."

"ఆ! ఎందుకొచ్చిన డాన్సులెద్దురూ! రేపు ఆ అమ్మాయి కాపురానికి వెళ్ళినతరువాత యీ విద్యలన్నీ ఎందుకు అక్కరకు వస్తాయి? కూటికా గుడ్డకా?"

"అదేనండీ నాకూ వచ్చిన సందేహం. మా అమ్మాయి నాట్యం నేర్పించమని గోల పెడితే దండగ వద్దన్నాను."

ఓ పేరంటములో ఆడపిల్లలు గల యిద్దరు తల్లుల సంభాషణ యిది. కూటికీ గుడ్డకీ సంబంధించిన అనేక చిక్కులలో కృంగిపోయే సామాన్య కుటుంబీకులకి యీ లలిత కళలు ఎందుకు? కూటికా గుడ్డకా? అనే సందేహం కలగడం సహజమే. ఆర్థిక చిక్కులతో బాధపడే సామాన్యుల జీవిత భారాన్ని ఈ లలితకళలు కొంతలో కొంతయినా ఆత్మసంతృప్తితో తగ్గించగలవనే విషయం వివాదగ్రస్తమైతే కావచ్చు. కానీ జీవితానికి కొన్ని శోభలు లేకపోతే కూడూ గుడ్డా కూడా అవసరం లేదని కొందరంటారు. ఏ లాభాన్ని కానీ, ప్రయోజనాన్ని కానీ కోరకుండా, తమలోని కళాతృష్ణ తీర్చుకునేందుకు, ఆత్మసంతృప్తి కోసం లలితకళలకి తమ జీవితంలో ఒక ముఖ్యస్థానం యిచ్చేవారికి బహుశా "కూటికా గుడ్డకా" అనే ప్రశ్నకు అర్థంకూడా తెలియకపోవచ్చు.

కొందరు చిన్నతనంనుంచీ లలితకళలపై చక్కటి అభిరుచినీ ఆసక్తినీ చూపిస్తారు. అసలు చిన్నపిల్లలలో కల్పనాశక్తి ఎక్కువగా వుంటుంది. జీవితపు సుడిగుండా-

కొమ్మూరి ఉషారాణి

-లలో యింకా అడుగుపెట్టని ఆ లేత వయసులో సామాన్యంగా ఊహాప్రపంచంలోనే తిరుగుతారు. పసితనంలో బొమ్మల పెళ్ళిళ్ళు, పిట్టకథలతో తృప్తిచెందే వారి కల్పనాతృష్ణ కొంత వయస్సు రాగానే లలితకళలపైకి ప్రసరిస్తుంది. ఏ పిల్లని ఏ కళ ఆకర్షిస్తుందా అనే విషయం పిల్ల పెరుగుతున్న వాతావరణం మీదా, ఆమెలో స్వతహాగా వుండే ప్రత్యేక ప్రతిభమీదా ఆధారపడి వుంటుంది. కల్పనాతృష్ణ వున్న పిల్లలు ఎవరూ చెప్పకుండానే అడక్కుండానే, సంగీతం వినగానే తాళం వేస్తారు, ఏదైనా వాయిద్యం వినిపించగానే ముద్దుగా చేతులూ కాళ్లూ తిప్పుతూ నాట్యం చేయడానికి ప్రయత్నిస్తారు. ఒకరు ఆడిగారని గానీ, చూసి ఆనందిస్తారని గానీ వారిలో ఆ ఉత్సాహము వచ్చిందని చెప్పగలమా? అవసీ గూడా కూటికా గుడ్డకా అని ఆ పసిపిల్లల్ని అడిగే ధైర్యం ఎవరికుంటుంది?

ఆలా చిన్నతనంలో పాటలుపాడీ, నాట్యము చేసేవారంతా ప్రతిభావంతులు కాకపోవచ్చు. కొందరు పిల్లలలో ఆ ఆసక్తి క్రమంగా క్షీణించిపోతుంది. కొందరిలో పూర్తిగా నశించిపోతుంది. అటువంటి పిల్లల్లో ఏ ఒక్క పిల్లో ప్రతిభావంతురాలయిన గాయకురాలుగానో, నర్తకిగానో తయారవుతుంది. ప్రతిభవుండీ ప్రోత్సహించేవారు లేక, అవకాశాలు దొరకక, అజ్ఞాతంలో పడిపోయేవారూ వుంటారు.

లలితకళలమీద ఆసక్తివున్న పిల్లలపట్ల తల్లిదండ్రుల వైఖరి ఒకొక్కప్పుడు విచిత్రంగా వుంటుంది. ఉదాహరణకు ఏదైనా సంగీతం వినిపించగానే సన్నగా కూనిరాగం తీసే పిల్లనుద్దేశించి "ఎప్పుడూ ఏమిటా పాట. పోయి పాఠం చదువుకో" అని కసురుకుంటుంది ఒక తల్లి. అప్పటికీ అమ్మాయి వినిపించుకోకపోతే భర్తరాగానే ఫిర్యాదు చేస్తుంది. ఆఫీసునుంచి అలసిపోయి గుమ్మంలో అడుగుపెట్టిన భర్త ఆ

★ లలితకళాభిరుచి ★

కీర్త్యాదు వినగానే, విసుగుతో అమ్మాయిని నాలుగు చివాట్లు పెడతాడు. కల్పనా తృష్ణ, లలిత కళలమీద ఆసక్తివున్న ఆ అమ్మాయి తల్లిదండ్రులకు భయపడి, అవి అణచివేయటానికి ప్రయత్నిస్తుంది. కానీ కల్పనాతృష్ణని చంపుకోలేక, అసంతృప్తితో పెరిగి పెద్దదై, మానసికంగానూ శారీరకంగానూ అనారోగ్యంగా తయారవుతుంది. చిన్నపిల్లల్లో కలిగే ఉత్సాహాన్ని అణచివేయటంవల్ల కలిగే నష్టమిది.

ఇక మరోరకం తల్లిదండ్రులు అమ్మాయి కూనిరాగం తీసింతే తరువాయి, చుట్టూ మూగి, పెద్ద గల్లంతుచేసి, వారి ఆనందాన్ని ప్రకటిస్తారు. అమ్మాయి పెద్ద గాయకురాలు అవుతుందని కలలు కంటూ, ఒక మేష్టరుని పెట్టించి పొద్దుటా సాయంకాలమూ శిక్షణయిస్తారు. అలాగే పసితనంలో చేతులు ముద్దుగా తిప్పితే ఆ పిల్లకి పైనుంచీ కిందివరకూ ఒక డాన్సు డ్రస్సు కుట్టించి డాన్సు స్కూలుకి పంపుతారు. సంగీతానికి కంఠమాధుర్యమూ లయా వున్నాయా, నాట్యానికి చక్కటి రూపురేఖలూ, సౌష్టవమైన అంగనిర్మాణం, అడుగులకి సరుంగా అందంగా చేతులు తిప్పటమూ, భావప్రకటనా ఉన్నాయా అని ఆలోచించకుండా శిక్షణ ప్రారంభిస్తారు. పొద్దుటనుంచీ సాయంకాలందాకా పాఠాలకు వెళ్ళవలసిన పిల్ల రెండూ నేర్చుకోలేనని మారాంచేస్తే స్కూలైనా మాన్పిస్తారు గానీ డాన్సుకోర్సు పూర్తి చేయవలసిందే!

అంతటితో సంతృప్తిచెందుతే బాగుండేది పోను. ఊహూ! ఇంటికి ఎవరువచ్చినా ఏదో ఒక సందర్భంలో అమ్మాయి సంగీతాన్ని గురించీ, నాట్యాన్ని గురించీ మాట్లాడతారు. హార్మోనియం ముందుపెట్టి పాడమనీ, గ్రామఫోను పెట్టి నాట్యం చెయ్యమనీ బలవంతం చేస్తారు. అలా రోజుకి కనీసం నాలుగైదు సార్లన్నా అమ్మాయి తాను అభ్యసిస్తున్న లలితకళాప్రదర్శనం జరుపవలసి వస్తుంది. అది ఎంత దుర్భరంగా వుంటుందో అనుభవించే ఆ అమ్మాయికి తప్ప మరెవ్వరికీ బోధపడదు. తల్లిదండ్రులకి భయపడి మొదట్లో లొంగినా క్రమంగా మొండికేస్తుంది. ఏ నాడైనా "నేను చెయ్యను" అన్నదా, ఏ విసనకర్రతోనో వీపు బజాయిస్తారు. లేదా "రాను రాను రాజుగుర్రం గాడిద అవుతోంది" అని చివాట్లు పెడతారు. ఆమెమీద కొండంత ఆశలు పెట్టుకోవటమువల్లన నిరాశ చెంది ఆమెనిఒట్టి దద్దమ్మక్రింద చూస్తారు. ఏ ఆత్మసంతృప్తికోసం ఏ ఆనందంకోసం లలితకళలమీదకు ఆ పిల్లమనసు పోయిందో, ఆ తృప్తీ ఆ ఆనందం నశిస్తాయి. వాటి సాధన బడలికతోనూ నిరుత్సాహంతోనూ కూడుకున్న ఒక శ్రమకింద తయారవుతుంది. అందులో ఉత్సాహం పోవటమేగాకుండా, కొంత అసహ్యంగూడా కలుగుతుంది. ఆ తృష్ణ అలాగే వుంటుంది. ఉత్సాహం నశించటంవల్లన ఎంత అభ్యసించినా ఆ విద్య అలవడదు. తల్లిదండ్రుల వైఖరిని బట్టి తాను ఒట్టి దద్దమ్మననే అనుమానం, అశాంతీ మటుకు మిగులుతాయి.

ఇక మూడోరకం తల్లిదండ్రులు పిల్లల ఉత్సాహాన్ని గమనించరు. ఒకవేళ ఎప్పుడైనా గమనించినా అంతగా పట్టించుకోరు. వారి ఆసక్తిని అణచివేయడానికీ ఉత్సాహపరచటానికీ ప్రయత్నించరు. వెంటనే ఒక మేష్టరుని పెట్టి ఉత్సాహపరచరు. ఒకవిధంగా పై రెండురకాలవారికన్నా ఈ రకం తల్లిదండ్రులే మేలని తోస్తుంది. వారి ప్రవర్తన అమ్మాయికి మంచి కాకపోవచ్చు. కాని హాని మటుకు జరగదు.

పిల్లలు ఏ కళలోనైనా చక్కటి అభిరుచిని కనపరుస్తే దానిమీదే పూర్తిగా మనసు లగ్నం చెయ్యమని బలవంతపెట్టకుండా, ఆడపిల్లలను కనీసం ఏ స్కూలు ఫైనలు వరకైనా చదివించటం మంచిది. విద్యాభ్యాసానికీ కళాసాధనకీ ఎటువంటి వైరుధ్యం రానీయకుండా ఆ పిల్ల ఆసక్తి చూపే సంగీతంలోగానీ నాట్యంలోగానీ చిత్రలేఖనంలోగానీ ఉన్న కళాభిరుచిని పెంపొందించటానికి ప్రోత్సాహం ఇవ్వాలి. అలా లలితకళలలో అభిరుచి వుండీ, క్రమశిక్షణపొంది దానిని ఒక జీవనోపాధిగా తీసుకోవటంలో తప్పులేదు. ప్రస్తుతం మన సమాజంలో లలితకళలని వృత్తులకింద తీసుకొనేవారి సంఖ్య చాలా తక్కువనే చెప్పాల్సి వుంటుంది. అంతమాత్రాన అవి గౌరవప్రదమైన వృత్తులు కావని అపోహపడ నవసరంలేదు.

లలితకళలలో ప్రవేశమున్నంత మాత్రాన నిత్యజీవితంలో వాటిని ఉపయోగించుకోవాలనే తాపత్రయం హాస్యాస్పదంగా తయారుకావచ్చు. చిన్నతనంలో ఆత్మసంతృప్తికోసం కూనిరాగాలు తీసినా, నాట్యంచేసినా, బొమ్మలు గీసినా, కొత్తరానికి వచ్చినతరువాత "నా ఆత్మసంతృప్తి

విడాకులు విమర్శలు

శ్రీమతి సీతాదేవి గారు (మద్రాసు) యిట్లా వ్రాస్తున్నారు

"విడాకులవలన పిల్లల భవిష్యత్తున కట్టి కోని కలుగ జేసియు, మనఃక్లేశములతో నిండిన కుటుంబములో నుండుటకంటె విడాకులు పొందిన తల్లిదగ్గరో తండ్రి దగ్గరో నుండుటయే ఉత్తమమనియు అన్నారు. ఇది అంత సమంజసముగ కనబడదు. తల్లిదండ్రులు కలిసి యున్నప్పుడు లేని సౌకర్యము పిల్లలకు తర్వాత కలుగుతుందనుకోవటము ఉత్త భ్రమ. వారి మధ్య ఎన్ని భేదములున్నను పిల్లలమీద ద్వేషముండదు. వారు ఈ క్లేశములవలన పిల్లల భవిష్యత్తు పాడవకుండా ఉండుటకు ప్రయత్నింతురు.

"విడాకులు పొందిన తండ్రి దగ్గరనున్న పిల్లల క్రమశిక్షణ భారము సవతితల్లి వహింపజాలదు. అట్టి స్థితిలో పిల్లలస్థితి హీనమగును. మొదటిభార్యయందు పిల్లలయందు మక్కువగల పురుషులే రెండవ భార్య కొమరు చెప్ప లేక పిల్లల భవిష్యత్తును పాడు చేయుట చూచుచున్నాము.

"ఆర్థిక స్తోమతు లేని స్త్రీలు విడాకులు పొంది సుఖపడలేరు. వారు ఇతరుల ఆశ్రయములో నుండక తప్పదు; మరల వివాహము చేసికొనక తప్పదు. భార్యతోవచ్చిన పిల్లల పోషణభారమును వహించుటకు రెండవభర్త ఒప్పుకొనగలడా, అనేది పెద్దసమస్య. ఇటువంటి విషయములలో పురుషులు చాల సంకుచితమైన అభిప్రాయములు కలిగి వుంటారు (ముఖ్యముగా మన దేశములో). ఒకవేళ తాత్కాలికముగా ఒప్పుకొన్నా, తరువాత వారి మనోవైకల్యము దౌర్జన్యములవలన పిల్లల స్థితి తారుమారవక తప్పదు. ఇక్కడైనా శాంతిసౌఖ్యములు పొందుదామనుకున్న తల్లి చిక్కులలో పడకతప్పదు. ఇటువంటి సంఘటనలు విదేశములలో జరుగుచునేయున్నవి. మన దేశములో కూడ నాటకజనములో చూడ వచ్చును. కాబట్టి తల్లి విద్యావంతురాలై తన బిడ్డలను తాను పోషించుకొనగల స్థితికి వచ్చినప్పుడుగాని పిల్లల భవిష్యత్తు బాగుపడదు."

ఒక పురుషుడూ స్త్రీ విడాకులు పుచ్చుకోదలచినంత బలమైన కారణాలు ఉన్నట్లయితే, ఆ సంసారం ముక్కచెక్కలవటానికి గతంలో కొంత కాలమైనా, పిల్లలు మనఃక్షోభ సంభవించక మానదు. తల్లిదండ్రులు కలిసివుండాలనే కోరిక ఉన్నది, అటువంటి పరిస్థితి దుర్భరమైనప్పుడు, అటువంటి పిల్లలకు సౌకర్యము నిచ్చి ఉంటుందనుకోవటం పొరపాటు. తల్లిదండ్రుల మధ్య భేదాలు పిల్లలమీద ద్వేషంగా మారకనే మాట కొంతవరకు నిజమే. తమ కలహాల వల్ల పిల్లల భవిష్యత్తు పాడవకూడదనే జ్ఞానం [illegible] వారు అటువంటిది రాకుండా ప్రయత్నిస్తారు; విడాకులకు అవసరం కలుగకుండా. కాని అటువంటి ప్రయత్నాలు ఫలించక, దాంపత్య జీవితం దుర్భరమైనప్పుడు, పిల్లల భవిష్యత్తు దెబ్బతినే ప్రమాదం వుంటుంది.

పసిపిల్లలను తల్లి దగ్గరనుంచి తీసుకుపోయే హక్కు భర్తకెప్పుడూ లేదు. అయితే వాళ్ళు పై నారింటి లేక కొంతవరకు వారికి ప్రత్యేకమైన

...కోవటం" అంటూ వాటిని చుట్టూవున్న వాళ్ళ మీద రుద్దటం ప్రారంభిస్తే విసుక్కుంటారు. సంగీతంలో ప్రవేశమున్న భార్య, ప్రతి దినం భర్త ఆఫీసునుంచి యింటికిరాగానే ఓ గంటసేపు ఆమె గాత్రం విని ఆనందించాలని కోరుకోవటంలో అర్థం లేదు. అలాగే శాస్త్రీయ నృత్యం అభ్యసించిన స్త్రీ నలుగురిలో పులుసుగరిటె గట్టుకు [illegible] నాట్యం చెయ్యవలసిన అవసరం లేదు. తాము అభ్యసించిన కళలని అవకాశం దొరికినప్పుడల్లా ప్రదర్శించాలని ప్రయత్నించడం బూనుకోవటం పొరపాటు. అటువంటి వుద్దేశంతోనే అనుకుంటా ఉన్న ఓ పెళ్ళిలో పెళ్ళికూతురు అమాంతం కూర్చుని ప్రక్కనుంచి లేచి నిలబడి కొంచెం చుట్టూవున్న వారిని కాస్త జరగమని చోటు చేసుకుని, భరతనాట్యం ప్రారంభించింది. వరుడు ఏమీ పాలుపోక [illegible] తల వూపుతూ తాళం వేశాడు. ఆ దృశ్యం ఏమంత ప్రశంసనీయంగా [illegible] పోయినా మాచేతుల్లో కొంచెం [illegible] గానే వుంది మరి.

ఆ అవకాశం కలిగినప్పుడు తాము అభ్యసించిన విద్యలని ప్రదర్శించి వినోదాన్ని కలుగజేయవచ్చు. కాని నిత్యజీవితంలో [illegible] కూడా అది బూడిదలోపోసిన పన్నీరయిందని తన కళాభిరుచి ఎందుకూ కొరగాకుండా పోయిందనీ చింతించవలసిన అవసరం లేదు. లలితకళల వల్ల కలిగే ప్రయోజనాన్ని కొలిచేందుకూ, స్పష్టంగా తెలుసుకునేందుకూ ప్రమాణం ఏదీ లేకపోయినంతమాత్రాన ఆ అభ్యాసం నిష్ప్రయోజనమైనట్లు భావించటం తప్పు.

పాండిత్యం పదిమందిలోనూ ప్రదర్శించకుండానే చదువుకున్న స్త్రీలలో సభ్యాచారం ఏవిధంగా రాణిస్తుందో ఆ విధంగా కళాభిరుచివున్న స్త్రీలలో ఒక ప్రత్యేక సంస్కారం, శోభ ప్రస్ఫుటంగా గోచరిస్తాయి. ప్రదర్శనల అవసరం లేకుండానే అవిన్నీ, కళాభిరుచీ ఆ స్త్రీ వ్యక్తిత్వంలో తొంగి చూస్తూనే వుంటాయి. ఆ స్త్రీ వ్యక్తిత్వానికి లలితకళలు కొంత శోభ చేకూర్చుతాయి. మాటల్లో మాధుర్యమూ, లాలన, తీరులో ఒద్దికా, పూర్తిగా లలితకళలవల్ల రాకపోయినా, కళాభిరుచి స్త్రీలలో ఒక ప్రత్యేక ఆకర్షణని కలుగజేస్తోంది. లలితకళలు కల్పించే ఆ శోభ వ్యక్తిత్వానికీ, పరిపూర్ణతకీ చాలావరకు తోడ్పడతాయి. సౌందర్యోపాసనవున్న స్త్రీలు జీవితానికి చేసుకునే అలంకారాలలో లలితకళ ఒక "తోరణం" లాంటిది ★

★ విడాకులు విమర్శలు : ★

గావుండి, పోషించేభారం తండ్రిదే. కాని సవతితల్లి హింసవల్లగాని తదితర కారణాలవల్లగాని పిల్లలు కష్టాలు అనుభవిస్తూఉంటే, తగినంతసాక్ష్యముతో అది ఋజువు చేసి కోర్టువారిని తెచ్చుకునేహక్కు తల్లికి వుంది సామాన్యంగా భార్యాభర్తలు విడాకులకి అర్జీలు పెట్టుకునే కారణాలని పురస్కరించుకునే ఈ రకంసమస్యలని కోర్టువారు పరిష్కరిస్తారు ఉదాహరణకి, భర్త దౌర్జన్యాన్ని ఋజువుచేసి విడాకులు పొందగలిగే స్త్రీకి పిల్లలని స్వాధీనంచేసుకోడం అంతకష్టం కాదు. భార్యప్రవర్తనలో దోషముందనీ, సక్రమంగా కాపురం చేయటంలేదనీ ఋజువుచేసి విడాకులు తెచ్చుకున్న భర్తవద్దనుండిమాత్రం పిల్లలని తిరిగి తీసుకోవటం తల్లికి కొంత కష్టమే అవుతుంది అయినా ఒకటికి రెండుమూడుమారులు వివాహం చేసుకుంటూ పిల్లల భవిష్యత్తును పాడుచేసేవి ఒకరిద్దరు పురుషులనో నిదర్శనం చూపి అందరిమీదా అపోహపడ నవసరంలేదు.

అర్థిక స్తోమతులేని స్త్రీలు విడాకులవల్ల ఎక్కువ సుఖపడరనే విషయం చాలవరకు నిజమే ఆ పరిస్థితిలో యితరులమీద ఆధారపడటమో, తిరిగి వివాహము చేసుకోవటమో తప్పదు ఒకమాటు విడాకులుపొందిన స్త్రీని తిరిగి వివాహమాడే హృదయవైశాల్యం గల పురుషుడే లభిస్తే, ఆమెతో వచ్చే పిల్లలను తిరస్కరించడు పిల్లలు గల స్త్రీని స్వీకరించడానికి వెనక్కి తీసే పురుషుడు ఆమె నెలాగూ వివాహమాడడు ఈ సమస్యలని వారు వివాహానికి ముందే తేల్చుకుంటారు. మీరు చెప్పినట్లు పురుషులకి సంకుచిత అభిప్రాయాలే వున్నాయనుకున్నప్పటికీ మనం న్యాయంకోసం పోరాడకూడదని ఎక్కడుంది? తన పిల్లలమీద ప్రేమచూపలేక దౌర్జన్యం చూపే పురుషుని ఎన్నుకొన్న స్త్రీ పెద్ద పొరబాటు చేసిందన్నమాటే కానీ నా వుద్దేశంలో, ఒకసారి జీవితంలో పొరబాటు చేసి విడాకులకి కోర్టువరకూ వెళ్ళిన యువతి, రెండవసారి సామాన్యంగా పొరబాటు చెయ్యదు సంకుచితతత్వం మనదేశంలోని పురుషులకి ఎక్కువనే మీవాదననిబట్టి, మరి విదేశాలలో ఇటువంటి సంఘటనలు జరగవనే ఒప్పుకోవలసి వస్తుంది పాటకపు స్త్రీలకి కోర్టువరకూ వెళ్ళి విడాకులు తెచ్చుకునే ఆర్థిక స్తోమతులేదు స్వతంత్రంగా ధనార్జనచేసే వారు ఈ సమస్యలని స్వయంగానే పరిష్కరించుకుంటున్నారు

కటక్ నుంచి శ్రీమతి సువర్ణ సరస్వతిగారు ఇలా వ్రాస్తున్నారు:

"ఈమధ్య విడాకుల బిల్లును గూర్చి ఢిల్లీలో జోరుగా చర్చలు సాగిపోయేయి. ఇంతకు ఈ విడాకుల సమస్య మనకు ఎంతవరకు ఉపకరిస్తుందో జాగ్రత్తగా ఆలోచించడం అవసరమనుకుంటా.

"నిరంకుశుడైన పురుషుని బారి పడి వాని బాధలనుండి విముక్తి పొందడానికే కదా ఈ విడాకుల బిల్లు ఉద్దేశ్యము? కానీ తాత్కాలికంగా సంసారాల్లో కలిగే మన స్పర్థలను పురస్కరించుకొని శాశ్వతంగా తెగిపోయే విడాకులకు పోవడం, గాయం తగిలిందని కాలిని మొదలంటా నరికివేయడం వంటిది కాదుగదా?

"ఇంతకూ, మొన్న నొక స్త్రీ పార్లమెంటులో చెప్పినట్లు, ఈ విడాకులు రెండుపక్కల పదునైన ఆయుధంగా స్త్రీలకు పరిణమిస్తుందేమో! తన్ను తాను రక్షించుకొనుటకు చేసుకొన్న బిల్లు తనకే ప్రమాదముగా పరిణమించవచ్చు కదా? ఈ అవకాశాన్ని పురస్కరించుకొని, ఆ మాత్రం ఈ మాత్రం మనస్పర్థలున్నా, గుట్టుగా కాలక్షేపం చేసే దంపతులు బజారు కెక్కరుకదా?

"భర్త ఎట్టివాడైనా ఓర్చి, గుట్టుగా కాలం వెళ్ళబుచ్చి, తన సత్ప్రవర్తనవల్లనే అతనిలో హృదయ పరివర్తన కలుగచేసి సన్మార్గమునకు తెచ్చి సంసారమును స్వర్గప్రాయముగా చేయగల సతీమతల్లులకు నిలయమైన మన భారతభూమికిది కళంకము కాదా?"

తాత్కాలికంగా సంసారాల్లో వచ్చే గొడవలని పురస్కరించుకుని శాశ్వతంగా విడాకులు కోరే అవివేకులు ఎక్కడోగాని వుండరు. తాత్కాలికంగా వచ్చే మనస్పర్థలని గోరంతలు కొండంతలుగా చేసి విడాకులకి అర్జీలు పెట్టుకునేటంత చిత్తచాంచల్యమున్న మనుష్యులకి విడాకులేకాదు, యింకా అనేక ప్రమాదాలలో చిక్కుబడే అవకాశం వుంది అలాంటివారికి మనం ఎలాగూ సహాయం చెయ్యలేము. న్యాయాన్ని నిర్ణయించేవారే ఆ ప్రమాదాన్ని నివారించటానికి ప్రయత్నిస్తారు

కట్నాలు చాలినంత యివ్వలేదనో, పుట్టిల్లు దోచి తీసుకురాలేదనో, లేక అత్త ఆడబడుచులకు వొంగివొంగి నమస్కారాలు చెయ్యలేదనో—ఇటువంటి కారణాలు పురస్కరించుకొని భార్యలను నానాహింసలకు గురిచేసే భర్తలుమాత్రం ఇటువంటి సంస్కరణలవల్ల కొంత జాగ్రత్తగా ప్రవర్తిస్తారు

ఓర్పు సహనం వుండి, భర్తలయందు హృదయపరివర్తనము తెచ్చే సతీమతల్లులు మనదేశంలో లేరని ఎవరూ అనలేరు అటువంటి వారంతా తక్షణం విడాకులు పుచ్చుకోవాలనీ అనటంలేదు కాని భర్తలలో హృదయ పరివర్తనం తీసుకురాగలుగుతున్న భార్యలు మనం చూస్తున్న యీ సంసారాలలో ఎంతమంది ఉంటారో చెప్పగలరా? మర్యాదగా వేరే బ్రతికే అవకాశమే ఉంటే సంసారమనే నరకంలోనుండి బయటపడాలని కోరుకునే భార్యలెంతమంది? వేరే జీవనాధారం లేని స్త్రీలకి విడాకులు రెండువైపుల పదునైన కత్తివంటిదనే మాట నిజమే ఇందుకే స్త్రీలు జీవనోపాధికూడా తెలుసుకోవటం అవసరమని చెప్పడం. ఓర్పుతో భర్తలో హృదయపరివర్తన తీసుకురావాలనిచేసే ఆ ప్రయత్నాలను కూడా అతిక్రమించి మరి పురుషుల లోపంవల్లనో, ప్రస్తుత సామాజిక పరిస్థితులయందు కలుగుతున్న మార్పువల్లనో, కొందరు స్త్రీలు కష్టాలపాలవుతున్నప్పుడే, భారత భూమికి కళంకము వస్తుందేమో అని ఆదుర్దాపడటం కంటె, వారికి వేరేమార్గం చూపవలసిన బాధ్యత సమాజంపైనవుందని నా వుద్దేశం ★

వనితాలోకం సీరియల్



15

పూలపానుపు నాటిరాత్రి కొంచెం చాటుగా ఉన్న చదువుల గదిలో కూర్చుని ఈ నవదంపతులు ప్రారంభించిన విద్యాసాధన ఉభయుల ఉత్సాహోత్సాహం వల్ల నిరభ్యంతరంగా కొనసాగుతూ వస్తోంది. అపూర్వమైన సాధన వారిది. వారి లక్ష్యం మోక్షం కాదు. సంస్కృతి, దానిద్వారా పరిపూర్ణ మానవత్వసిద్ధి. ఆ సిద్ధికోసం చెయ్యవలసింది నిండు మనస్సుతో చదువుల తల్లిని ఆరాధించటం. ముమ్మరమైన యౌవనంలో వదిలించుకోటానికి కలవి కాని హావభావాలు, సరసపరిహాసాలు, చతురోక్తులు, చమత్కారాలూ మొదలైనవన్నీ సంపూర్ణమానవత్వ సాధనకు ముఖ్యమైన కఠోర నిష్ఠలో కలిసిపోయాయి. ఈ అపూర్వ యువతీయువకులకు చిత్తశుద్ధిని కలిగించి వివేకాన్ని పురికొల్పి, వారిని ఉజ్జ్వల హృదయుల్నిగా చేశాయి.

ఇష్టలాభసిద్ధికై సరస్వతీదేవిని పూజించటానికి కంకణంకట్టుకున్నవాడు భర్త. అతడికి ఆచార్యత్వం వహించింది భార్య. ఆమె మంత్రనిర్దేశంలో కాని, దాన్ని అనుష్ఠించే విధానంలో కాని, భర్త కివ్వవలసిన గౌరవానికి భంగం కలిగించటంలేదు. అతణ్ణి ఏవిషయంలోనూ న్యూనపరచటం లేదు.

తాను లాహోరులో ఉండగా బహువిదుడైన మాతామహుడివద్ద ఏయే పద్ధతుల్లో శిక్షణపొందిందో, సరిగ్గా ఆపద్ధతుల్లోనే చండీ గోవిందునికి శిక్షణ నివ్వసాగింది. సరస్వతీదేవిని ప్రసన్నురాలినిగా చేసుకుని, విద్వాంసుణ్ణి కావచ్చునని పట్టుదలతో వ్రాయటం చదవటం నేర్చుకుంటూ ప్రపంచదర్శనాన్ని బోధపరచుకోవటం ప్రజ్ఞావిద్యకోసమని గోవిందుడు గ్రహించాడు. సరస్వతీదేవి పూజోపచారాల్లో ప్రధానమైనవి చదవటం వ్రాయటమే. ఆమెని అతిత్వరలో ప్రసన్నురాలినిగా చేసుకోటానికి కావలసింది ఏకాగ్రసాధన. అతడికి చందనంమీద, పుష్పాలమీద, ఆ తరువాతమీదకన్నా చదువుమీదనే అభిరుచి ఏర్పడింది. మూర్ఖుడైన కాళిదాసు అరణ్యంలో కూర్చుని, దేవిమీదనే దృష్టి నిలిపి, విద్యల్ని అభ్యసించటంవల్ల ఆమె వరపుత్రుడు కాగలిగాడు. ఆ సంఘటన గోవిందుడి మనస్సులో ఆశను కల్పించింది. ఆ ఉత్సాహంలో అతడి మనస్సు నృత్యం చేసింది. సరస్వతీదేవిని ప్రసన్నురాలినిగా చేసుకుని, ఆమె అనుగ్రహంవల్ల విద్వాంసుడు కాగల సులభమైన ఉపాయాల్ని అతడికి ఇంతవరకు ఎవ్వరూ చెప్పలేదు. కళ్లురెండూ మూసుకుని, నిద్రాహారాలు విసర్జించి, మనస్సులో మంత్రాన్ని జపిస్తూ కూచోవక్కర్లేదు. చేతులెత్తి ఆక్రోశిస్తూ దేవిని పిలవవలసిన పనిలేదు. ఎప్పుడూ పుస్తకం చేతపట్టుకుని చదవటం, తాను చదువుకున్న విషయాలు వ్రాసుకుంటూ ఉండటం - చేస్తేచాలు. అన్ని పుస్తకాలూ చదవగలిగితే, చక్కగా ముత్యాలకోవలా అక్షరాలు వ్రాయగలిగితే సరస్వతీదేవి ప్రసన్నురాలై దర్శనమిస్తుంది. కోరిన వరాలిచ్చి తనవిటూడా కాళిదాసంతటివాణ్ణి చేస్తుంది! ఓహో! ఇంకేం కావాలి!

చండీ ఉపదేశప్రభావంవల్ల అతడిమనస్సు, బాకా అతడిలో గడ్డకటిన జడత్వం కరిగిపోసాగింది. ఇష్టసిద్ధి కలగటంతోపాటునే ఉత్సాహం [illegible] అతడిలో ఒక విచిత్రమైన ప్రతిభ క్రమంగా వికసించసాగింది.

ఈ దంపతుల అదృష్టంవల్ల మూడు మాసాలు గడిచేవరకు వీరిసాధనకు ఎలాంటి అవాంతరాలూ రాలేదు. దూరదర్శినిలాంటిది చండీ, అవాంతరాలేవీ వాటిల్లకుండా ముందుగానే కట్టడిచేసి, అతణ్ణి దీక్షాబద్ధుణ్ణి చేసింది.

వివాహం నాటిరాత్రి భర్తతో కలిగిన స్వల్పపరిచయంతోనే, అతడి విద్యాబుద్ధుల్ని - స్వభావాన్ని ఆకళింపుచేసుకుని, తన బుద్ధికి తోచినట్లు అతణ్ణి సంస్కరించవలసిన విధానాన్ని చండీ అప్పుడే నిర్ణయించుకుంది. తన అసాధారణ ప్రతిభవల్ల, ఆదర్శశిక్షకుడైన తన తాతగారి మాదిరి శిక్షావిధానంవల్ల ఆమె కొద్ది వయస్సులోనే ఎన్నో విద్యల్ని సాధించగలిగింది. ఈ విద్యల్ని సాధించటానికి తనకు సహాయభూతాలైన పుస్తకాలు మొదలైన వాటినన్నిటినీ - అష్టకవచంలాగా భద్రంగా లాహోరునుంచి శ్యామపురానికి తెచ్చుకుంది. ఆ గ్రంథాల్ని అక్కడినుంచి ఇక్కడికి తెచ్చుకుంది. వాటి చలవవల్లనే తాను విశ్వసాహిత్య భాండారంలోని ఎన్నో అమూల్య విషయాల్ని తెలుసుకుంది. అజ్ఞానియైన తన భర్తని విజ్ఞానిగా చేసి, అతడిముందు ఆవిజ్ఞానభాండారం తలుపులు తెరిచే అవకాశంకోసం ఎదురుచూస్తోంది. లాహోరులో ఈ అమూల్య విషయాల నన్నిటినీ తెలుసుకున్నప్పుడు - తన తాతగారే సాక్షాత్తూ తనకు విద్యాగురువులుగా ఉన్న సంగతి ఆమెకి ప్రతిక్షణమూ జ్ఞాపకం వస్తూనే ఉంటుంది. కాని మరి ఇక్కడికి

మూలం: మణిలాల్ వంద్యోపాధ్యాయ   అనువాదం: మద్దిపట్ల సూరి

★ స్వయంసిద్ధ ★

నూతన వధువు – ఒక విధంగా విద్యావిషయంలో భర్తకు గురువైనప్పటికీ – అగౌరవాన్నే చూసుకోకుండా సహపాఠినిలాగా భర్తతోపాటు తానూ సాధనలో కూర్చుంది. పైకి చూస్తే ఈ యువతీయువకులు పరమోత్సాహంతో ఇద్దరూ ఒక్కసారే ఏకాగ్రసాధనతో విద్యల్ని ఆర్జించటానికి ప్రయాసపడుతున్నారా అనిపిస్తుంది. అయినా నిజానికి చండి విద్యాపారదర్శిని కనుక తన సహపాఠికి ఎర్వలో ముఖ్యంగా సహాయం చేయసాగింది.

చాటుగా ఉన్న గదిలో వీరు సాగిస్తున్న ఈ అపూర్వవిద్యాసాధన విషయం గదికి వెలుపల ఉన్న గంభీర వంశీయుల కెవరికీ తెలియదు. పరిచారకుల్నందర్నీ పంపించేసి, తలుపులు లోపల బంధించి, భర్తతోపాటు చండి అహోరాత్రాలూ ఎక్కువ సమయం ఈ సాధనలోనే గడపసాగింది. దంపతులిద్దరూ తలుపులు బిడాయించుకుని ఇల్లా లోపల కూర్చోటాన్ని గురించి బయట రకరకాలపుకార్లు వ్యాపించాయి. కాని భర్తే తన సర్వస్వం అనుకున్న వధువుకు బాహ్యప్రపంచంపైన దృష్టిలేదు. ఆమె ఆలోచనలన్నీ ఎప్పుడూ భర్తగురించే. అవి యెప్పుడూ అతడి చుట్టూనే తిరుగుతూ ఉండేవి. భర్తకి విద్య కలిగించటానికి ఈ తేజస్వినియైన యువతి తన సర్వస్వాన్నీ ధారపోస్తోంది. అతడి జడత్వాన్ని తొలగించి, అతణ్ణి దేవతా స్వరూపుణ్ణిగా తయారుచేసే తీరుతుంది! తన భర్త ఒక్కడే అధికారాల నన్నిటినీ చేతుల్లో పెట్టుకుని, మానవరూపం ధరించిన దేవతలాగా విరాజిల్లుతున్నట్లు – ఆమె భావనాదృష్టితో స్పష్టంగా చూస్తూ ఉంటుంది.

లోకం కంటపడకుండా వీరి విద్యాసాధన మూడు అహోరాత్రాలు నిర్విఘ్నంగా సాగింది. వీరి సాధనాప్రభావం వల్లనే నేమో, చండికి విరుద్ధంగా తీసుకురాబడిన అభియోగం – ఈ మూడు రోజుల మధ్య విచారణకు వచ్చి వారి సాధనకు విఘ్నాన్ని కలిగించలేకపోయింది.

మూడు రోజుల తర్వాత ఒక నాటి మధ్యాహ్నం ఎవరో బయటతలుపు కొడుతున్న చప్పుడై – వారి చదువుల గదిలోని నిశ్శబ్దతకు భంగం కలిగింది. చిన్న టేబిల్ ముందు ఒకరికొకరు ఎదురుగా కూర్చుని దంపతులు లెక్కలు చేస్తున్నారప్పుడు. తలుపు మాటిమాటికీ చప్పుడవుతూండటం మూలంగా చండి గుణింతాల లెక్కల పుస్తకం అవతలకు నెట్టివేసింది. గోవిందుడు మాత్రం తన ధ్యాసలోనే పడిఉన్నాడు. ఆ తలుపు చప్పుడు కాని, ఎదురుగా కూర్చుని ఉన్న సహపాఠిని అక్కడినుంచి లేచివెళ్లటం కాని, అతను గమనించనేలేదు. బాహ్యజగత్తులో పరికించవలసిందేమీ లేదన్నట్టు అతడి సర్వేంద్రియాలూ చదువుమీదికే ఆకృష్టములయినాయి. అది పూర్తి అయ్యేంతవరకు బయట ప్రపంచమంటూ ఒకటి ఉన్నదన్న సంగతికూడా అతడికి గుర్తు ఉండేట్లు లేదు.

ఈ మహల్లో ఇద్దరు పరిచారికలు హమేషా కనిపెట్టుకుని ఉండాలి. భోజనాలన్నీ అయిపోగానే చండి వాళ్ల నిద్దర్నీ పంపించేసి, తలుపులు బిగిస్తుంది. మళ్లీ సాయంత్రం వాళ్లు పనికివచ్చేవేళకు తలుపులు తెరుస్తుంది. ఈ కున్యాయంతో సమయమంతా నిర్విఘ్నంగా వాళ్ల చదువుల్లో గడిచిపోతూ ఉంటుంది. ఇవాళ మధ్యాహ్నం తలుపులు వేసిన కొద్దిసేపటికే మళ్లీ తలుపు చప్పుడవటంతో ఆమె చాలా విసుక్కుంటూవచ్చి, తలుపులు తెరిచింది.

కాని తలుపులు తెరవగానే తలవని తలంపుగా అక్కడికివచ్చి నిలబడిఉన్న వ్యక్తిని చూసేసరికి ఆమె విసుగుదలంతా విస్మయంగా మారింది. ఆమె అలిచిప్పలంతకళ్లు చేసుకుని చూసింది. తన పరిచారికలో మ్మాలిని కాని, పురవాసిని కాని ఇద్దరిలో ఎవరూ కానే కాదు – తలుపులుకొట్టి తనకు విసుగు కలిగించింది! సాక్షాత్తూ గృహయజమానే తనయెదుట నిటారుగా నిలబడిఉన్నారు.

"ఓ మామగారా!" చండినోటినుంచి మెల్లిగా వచ్చిందిమాట!

కాని మామగారిదగ్గిర్నుంచి దీనికి సరియైన సమాధానం రాలేదు. పైగా అప్రసన్నంగా ఉన్న అతడి చూపులుకూడా చండిని ఆకర్షింపకపోలేదు. తన విస్ఫారిత దృష్టిని చటుక్కున తీక్ష్ణంగా మార్చుకుని, దేవతుల్యుడైన మామగారి ముఖంకేసి చూసింది.

కోడలింత నిస్సంకోచంగా, తీక్ష్ణంగా తనకేసి చూడటం ఆయన మనస్సుకు గుచ్చుకున్నట్లుంది. కాని ఆయన ఈ భావాన్ని బయటపెట్టకుండా తన మనోమాలిన్యాన్ని వ్యక్తంచేస్తూ – కించెం తీక్ష్ణంగా "మిట్టమధ్యాహ్నం మధ్యాహ్నం ఈ తలుపులు మూసిఉన్నాయేం? దాసీలంతా ఎక్కడికెళ్లారు?" అని అడిగారు.

"నేను వాళ్లని పంపించేశాను" అని సమాధానమిచ్చింది చండి సహజమైన గంభీరతతో.

కోడలింత సూటిగా జవాబు చెప్పటంతో

మామగారికళ్లు అస్వాభావికంగా ఎర్రబడ్డాయి "పంపించేశావా? ఎందుకని?"

ఈసామాన్య విషయానికి ఆ అసామాన్య వ్యక్తి సంజాయిషీ కోరుతున్నట్టలా అడగటం చండికి బాధ కలిగించింది. చటుక్కున ఆమె ఆత్మగౌరవజ్ఞానం జాగృతమయింది. ఆమె ఇవాళ ధైర్యాన్ని కోల్పోలేదు. వెంటనే ముక్కుతిప్పుకుని, కంఠస్వరాన్ని వీలైనంత కోమలపరచుకుని, జవాబిచ్చింది "అస్తమానం వాళ్లకి పనేమీ ఉండదు. ఇక్కడ ఊరికే పనికి పాల్పడుతూ కూర్చుంటారు. తలుపులు తెరిచి ఉంచితే అందరూ వచ్చి ఏదో ఒక గొడవ చేసి విసిగిస్తూ ఉంటారు. అంచేత వాళ్లని పంపించేసి తలుపులు వేసేశాను."

ఆయన అడిగిన ఈ స్వల్పవిషయానికి ఈ చెప్పిన సమాధానమే చాలు. ప్రశ్నించిన వ్యక్తి అంతటితో తృప్తిపడితే చాలును. లేదు. కాని అతడివాళ ప్రగల్భయైన వధువు మీద తన మనస్సులోని అసంతుష్టినంతా వెళ్లగక్కి ఆమెని అఘాతపరచాలనే సంకల్పంతోనే వచ్చాడు. అంచేతనే ఆమె సమాధానం చెప్పాకకూడా మామగారు కటువైన అభిప్రాయాన్ని వెలిబుచ్చాడు – "ఇలా చెయ్యటంవల్ల ప్రయోజనమేమీ ఉన్నట్టు తోచదు నాకు. అదీకాక నువ్వు ఎలాంటి యింటికి కాపురం చెయ్యటానికి వచ్చావో, ఆయిల్లు ఈనాడకల్లా చాలా ఘనమైనదనీ, ఆయిల్లు మధ్యాహ్నం పూట తలుపులు బిడాయించి ఉంచే యిల్లు కాదనీ, ఈ సంగతులన్నీ నువ్వు మరిచిపోయావనుకుంటాను. ఏ యింటికొస్తే ఆ యింటి మర్యాదలు, సంప్రదాయాలూ మన్నించాలన్న సంగతి తెలుసా?"

అభిజాత్యానికి సంబంధించిన ఈ యెత్తిపొడుపుమాటలను వధువు నోరెత్తకుండా సహించి ఊరుకుంది. ఆమె దరిద్రులయింటి పిల్ల, ధనికుల యింటికి కాపురానికి వచ్చింది. కాని ఈ సందర్భంలో దరిద్ర గృహస్థులను గురించి ఎత్తిపొడవటం ఎందుకో మాత్రం ఆమెకి అర్థం కాలేదు. ఆ విషయమై అడగాలనే అభిలాష కలిగింది. కాని అతి ప్రయత్నం మీద దాన్ని అణచుకోగలిగింది. అయినా ఆమె సర్వావయవాలూ ఉద్రేకంతో ఉడుకెత్తిపోసాగాయి. ఒంట్లో రక్తం దుడుకుగా ప్రవహించసాగింది.

వధువు ముఖంకేసి వక్రదృష్టితో చూసి, అతడింకా అనటం మొదలెట్టాడు "అదీకాక, క్రొత్తకోడలివి నువ్వు. ఆడవాళ్లూ వాళ్లూ తరచు ఇక్కడికి వస్తూ పోతూ ఉంటారు. దానివల్ల చాలామందితో పరిచయమూ, చనువూ ఏర్పడుతుంది. నీకు నువ్వుకూడా అనేక విషయాలు తెలుసుకునేందుకు అవకాశం కలుగుతుంది. కాని నీ వైఖరి చూస్తే విపరీతంగా ఉంది. ఎవరితోనూ కలుపుగోలుతనంగా ఉండవు. అస్తమానం తలుపులు బిగించుకుని మహల్ లోనే కూర్చుంటారు మీరిద్దరూ. నీయెదుటికి రావాలంటే అందరికీ జడతే. అంచేత ఆఖరికి నేనే రావాల్సివచ్చిందిక్కడికి. వచ్చిన సంగతు – నేను నిన్ను గురించి విన్నదంతా నిజమేనని తేలిపోయింది."

మామగారు ఇంత తీవ్రంగా మాట్లాడుతూంటే – చండి మెదలకుండా తలవంచుకుని వింటూ ఊరుకుంది.

యజమానికి మరింత ఉత్సాహం హెచ్చింది. కోడలికేసి కొరచూపులు చూస్తూ "నిన్ను గురించి మనస్సులో నేనెంత పెద్దపెద్ద ఆశలు పెట్టుకున్నానో తెలుసా?" అని అడిగాడు.

మామగారంటున్న మాటలన్నీ చండి వింటూనే ఉంది. కాని కన్నెత్తిమాత్రం చూడలేదు. అతడి మనస్సులోని అభిప్రాయమేమిటో తెలుసుకోవాలనే ఆసక్తి ఉన్నట్టుకూడా కన్పించలేదు. మామగారు మాత్రం అలా చురచుర చూస్తూ, కోరకోర లాడుతూనే మాట్లాడుతున్నాడు "నేను నిన్ను మొదట్లో చూసినప్పుడు, నీమాటలు విన్నప్పుడు, నీప్రవర్తన తెలుసుకున్నప్పుడు – ఈ బాహ్య విషయిక పరిచయానికే చాలా ముగ్ధుణ్ణి అయినాను. నువ్వు ఇక్కడకు వచ్చాక నీ అంతర్యాన్ని కూడా తెలుసుకోగలను కదా అని, తెలుసుకున్నాక నాలాగే ఇక్కడవాళ్లంతాకూడా ముగ్ధులవుతారని ఆశగా ఉండేదినాకు. కాని ఇక్కడికి వచ్చాక నీ ప్రవర్తన చూసి ఇంటిల్లిపాదీ విస్తుపోతున్నారు. దాంతో నాకూ తల నేలకేసి కొట్టుకున్నట్లుంటోంది."

తన విశాలనేత్రాలను మామగారి ముఖం మీదనిలిపి, చండి తొణక్కుండా ఇలా అన్నది "నేను మిమ్మల్ని చూడగానే – ఇక్కడి విషయాలు ఎన్నో మీరు నాతో చెప్పి, వాటికి నా సమాధానాన్ని కూడా కోరుతారని – అనుకున్నాను. కాని మీరిలా ఇక్కడ నిలబడి అడగటం ఏం భావ్యంగా లేదు. లోపలికి దయచేయండి. అక్కడకు వచ్చి కూచున్నాక—"

మామగారామె మాటలకు అడ్డువచ్చి, "ఊహూఁ. ఆ దేం అవసరం లేదు. ఇక్కడిలా ఉంటునే నేను—"

"అలా వీల్లేదు మామగారూ! తమరు కూర్చోకతప్పదు" అని అంటూనే చండి చటుక్కున వెళ్లి వరండాలో ఉన్న పెద్ద పడకకుర్చీ రెండుచేతులతో చులాగ్గా ఎత్తి తీసుకువచ్చి మామగారు నుంచున్నచోట వేసింది. తర్వాత సవినయంగా "లోపలికి రావటానికి తమకి అభ్యంతరమయితే ఇక్కడే కూర్చోండి. తమరు నన్ను విచారించటానికి వచ్చినప్పుడు అలా నుంచుని ఉండగానే తేలేది కాదది. అదీకాక అసలది భావ్యంగానూ ఉండదు" అన్నది.

ఆయన కుర్చీలో కూచుంటూనే మనసులోని విస్మయాన్ని బయటపడనీకుండా గాంభీర్యాన్ని తెచ్చిపెట్టుకొని, "నేనివాళ యిక్కడకు వచ్చానంటే నీ విషయమై విచారించటానికే వచ్చానని నీ అంతట నువ్వే గ్రహించావన్నమాట!" అన్నాడు.


చండి ఏమాత్రం తొణక్కుండానే – "మీరు రావటానికి ముందే – మీదర్వాను నాకు పిలుపులు ఎప్పుడో ఒకప్పుడు వస్తుందని తెలుసునాకు. కాని మీరే ఇలా అసమయంలో ఇక్కడకు వస్తారని మాత్రం నేను ఊహించలేదు" అన్నది.

యజమానే స్వయంగా వచ్చి విచారణ మొదలెడితే విచారింపబడే వ్యక్తి ఎంత సాహసి అయినప్పటికీ గుండె గుబగుబకొట్టుకోకమానదు. కాని చండి ముఖంలో ఎక్కడా లవలేశమైనా భయంకాని, దిగులుకాని లేకపోవటం జమీందారు గ్రహించాడు. ఆయన కొంచెం ఎకసెక్కెంగా "అయితే నువ్వు మొదటినుంచీ అన్నీ తెలిసే తయారుగా ఉన్నావన్నమాట! అలా చెప్పు! మెలకువగా ఉండే నిద్రపోతున్నట్లు నటించేవాళ్లని – సహజంగా ఎవరూ లేపలేరు. అలాగే విచారణ జరుగుతుందని తెలిసి నేరాలుచేసేవాళ్లని – అందుకు మొదటినుంచి సిద్ధపడి ఉండేవాళ్లని ఎంత పెద్ద బారిష్టరయినా క్రాస్ పరీక్షలో పట్టలేరు" అన్నాడు.


ఇద్దరు వ్యక్తులు మాట్లాడుకునేప్పుడు – సందర్భవశాత్తూ మూడోవ్యక్తి అంటిపెట్టుకుండా మాట్లాడినట్లు మాట్లాడింది చండి కూడా "వాళ్ళకదే వృత్తి మామగారూ! వాళ్లెలా పట్టుపడతారు చెప్పండి? వాళ్లు క్రాస్ పరీక్షలో పడినా వెనక్కుతగ్గరు. అదీకాక ఈరోజుల్లో తాముచేసిన నేరమేమిటో తమకు తెలియనివాళ్లుకూడా విచారణ స్థానానికి రావలసివస్తోంది. విచారణవల్ల వారికివచ్చే నష్టమేమీ ఉండదుకాని, పిడుగుపడ్డట్లు శిక్షపడుతుంది."

తన దౌర్బల్యాన్ని ఎలా గ్రహించి

(30-వ పేజీ చూడండి)



చంద్రగిరి రాజమహల్



ఫోటో: మంగళగిరి—గుంటూరు.

★ స్వయంసిద్ధ ★

కోడలు తన ముఖంమీదనే ఇంత నిర్లక్ష్యంగా ఎలా జవాబివ్వగలిగిందో – ఆ సంగతే ఒక్క క్షణం తనలో తాను ఆలోచించుకున్నాడతడు. ఇక్కడకు వచ్చాక అతడు తన కంఠస్వరాన్ని రోజూ వున్న స్థాయికి పోనిచ్చి, అక్కడినుంచి మళ్ళీ మందరస్థాయికి రానిచ్చాడో – అదంతా ఆ తెలివికల కోడలు గ్రహించి అవకాశాన్ని జారవిడుచుకోలేదు. క్షణంలో మళ్లీ ముఖభంగిమనీ, కంఠస్వరాన్నీ ఉగ్రంగా మార్చుకుని – "నీమీద ఒకదాని వెంట ఒకటి ఎన్ని ఫిర్యాదులొచ్చాయో తెలుసా నీకు?" అని అడిగాడు.

జవాబు వచ్చింది – "నేను బయటి విషయాలే పట్టించుకోను అన్న సంగతి మీరిక్కడికి రాగానే గ్రహించారుగా!" అన్నది.

అతడు కళ్లు రెండూ ఎర్రచేసి, "ఇది కూడా నీమీదవచ్చిన ఫిర్యాదుల్లో ఒకటి" అన్నాడు.

చంద్రముఖంలో నవ్వు మాయమైంది. మామగారి ముఖంమీదనుంచి తన స్నిగ్ధ దృష్టిని మరల్చుకుంది. కాని ఆయనమాటకి సమాధానం మాత్రం ఏమీ చెప్పలేదు.

జమీందారు మళ్ళీ కఠినంగా అన్నాడు – "నేను నిన్ను విశ్వసించి నీచేతికి బంగారు కొరడా బహుమతిగా యిచ్చాను—"

చూపులు మరల్చుకుని తలవంచుకుని నిలబడివున్న చంద్ర చటుక్కున మళ్ళీ మామగారి ముఖంకేసి తీక్ష్ణంగా చూసింది. ఆ చూపులోనే తన ప్రశ్నను ప్రకటిస్తున్నట్లు.

"నిన్ను నేను పైపైన అర్థంచేసుకున్నంతవరకు – నేను నీతో 'గాడిద' అని ఎవర్ని ఉద్దేశించి అన్నానో – ఆగాడిదను నువ్వు గుర్తించగలవనీ, ఆగాడిదను నువ్వు ఒకదారికి తీసుకురాగలవనీ – నాకెంతో ధైర్యంగా ఉండేది. కాని నువ్వు నామాటను గ్రహించనే లేకపోయావు."

చంద్ర సమాధానం చెప్పకుండా మామగారి ముఖంకేసి మళ్ళీ అలాగే చూసింది. ఆ ప్రసన్నంగా ఉన్న ముఖాన్ని వికృతంగా కూడా పెట్టి, "ఇక్కడికి రాగానే నువ్వు నీమరిదినే ఆగాడిదగా నిర్ణయించావు. అంతే కాదు అందరియెదుట నువ్వు ఆ మాటను సగర్వంగా ఖండించావు. ఖండించలేదూ నువ్వు? లేదు అని యెదుట చెప్పటానికి సాహసించగలవా?" అని అడిగాడు మామగారు.

అందమైన చంద్రముఖం క్షణంలో కందగడ్డలా అయింది. కాని మామగారి మాటలకు ఏమాత్రం తెల్లమొహం వెయ్యకుండానే, "నానోటిమీదుగా వచ్చినమాటను దాచటమనే అభ్యాసం నాకెన్నడూ లేదు మామగారూ!" అన్నది స్థైర్యంతో.

"అయితే నువ్వు నీమరిదిని అందరి యెదుటా 'గాడిద' అని అన్నట్లు నా యెదుటకూడా అంగీకరిస్తున్నావన్న మాటేగా?"

"ఆఁ అంగీకరిస్తున్నాను. ఒకరోజున అతణ్ణి గాడిద అని అన్నాను. మరొకరోజున 'నిన్ను గాడిద అని అనటం గాడిదనుకూడా చిన్నబుచ్చినట్లవుతుంది' అని కూడా అన్నాను."

"నిజమే! కాని ఈమాట నివారణుడు నాతో చెప్పలేదే!"

"బహుశా చెప్పటం అనవసరమని అనుకొని ఉండొచ్చు. లేక మరిచిపోయి ఉండొచ్చు. కాని నేను అన్నమాట మాత్రం నిజం!"

"కాని నీవునే నిక్కడ ఇంతకుముందెంత చనువిచ్చానో ఇవ్వలేదు. ఈ ఇంట్లో ఇంతవరకు ఎవ్వరూ నివారణుడి ముఖంకేసి కళ్ళెత్తిగట్టిగా చూడటానికికూడా సాహసించి యెరుగరు. మా ఆఫీసులో ఎవ్వరైనా సరే – అంతదాకా యెందుకు – మా దివాన్ కూడా నివారణుడంటే భయపడతారు."

"చిన్నప్పటినుంచీ నేనూ యెవ్వరికీ భయపడటమనేది నేర్చుకొని యెరుగనని బహుశా తెలియదనుకుంటాను."

"ఈమాట ఇంత బాహాటంగా చెప్పగలిగే వాళ్లెలాంటి వాళ్ళయి ఉంటారో తెలుసా? జీవితంలో ఎవరన్నా ఎదురూ - బెదురూ లేనివాళ్లు—"

"అంతేకాదు, జీవితంలో ఎన్నడూ అన్యాయాలజోలికి పోనివాళ్లు, భగవంతుని మీద విశ్వాసాన్ని పోగొట్టుకోనివాళ్లు—"

"నువ్వు నాయెదుట నిలబడి ఇవాళ ఇలా మాట్లాడగలుగుతున్నావన్నమాట! కాని నీకూ తెలుసు నాకూ తెలుసు. ఒకళ్ళదగ్గిర ఇద్దరిదగ్గిర కాదు నువ్వు దాదాపు జనమందరియెదుట ఈ అన్యాయాన్ని చేశావు"

"నేను అన్యాయంచేశానా?"

"కచ్చితంగా ... క్షణంక్రితం నువ్వే ఒప్పుకున్నావుగా!"

"నేను చేసినపనిని ఒప్పుకునేసరికి అప్పుడే దాన్ని అన్యాయంగా నిర్ణయించేశారా?"

"నువ్వు నాకివాళ న్యాయాన్యాయ విచక్షణను క్రొత్తగా నేర్పబోతున్నావల్లే ఉంది! చిత్రమే!"

"అయితే ఇంకదాన్నిగురించి నేను చెప్పేదేమీలేదు. కాని మీరు న్యాయాన్యాయాలను నిర్ణయించటానికి న్యాయాధిపతిగా ఇక్కడకు వచ్చారన్న సంగతి మరిచిపోతున్నారు"

"సరియైనమాటే చెప్పావు నువ్వు. నీ అపరాధాల్ని, నువ్వుచేసిన అన్యాయాల్ని నేను విడివిడిగానే విచారిస్తానయితే—"

"అలా చెయ్యండి. కాని నామీదవచ్చిన ఈఅభియోగాలన్నింటికీ మూలకారణం ఏమిటో అదికూడా తెలుసుకోవటం తమ కర్తవ్యమని మనవి"

"మంచిదే నీదగ్గిర క్రొత్తగా కర్తవ్యాన్ని తెలుసుకోవటమేకాదు. కావాలంటే శిక్షణాకూడా పొందుతాను. కాని నువ్వు ఇలా మాటకారితనంతో నన్ను వంచించి జయిస్తావని మాత్రం నేనెన్నడూ అనుకోలేదు—"

"మాటకారితనంతో తమని నేనెప్పుడూ వంచించలేదు మామగారూ!"

"వంచించలేదూ! కచ్చితంగా వంచించావు. మాటలతోనూ వంచించావు - శరీర దార్ఢ్యం చూపి వంచించావు"

"మామగారూ!"

"ఎందుకలా హుంకరిస్తావ్? నామాటలు కొంటావా? ఆప్పుడలా పరవళ్ళు త్రొక్కుతూవచ్చిన ఆవును కొమ్ములు పట్టుకుని నువ్వు లొంగతీయటం చూసి విస్తుపోయి నేనెంతో ఇదయినాను. తర్వాత నువ్వు పాఠశాల స్థాపించమని కోరటంవిని ముగ్ధుణ్ణి అయినాను. కేవలం శరీరబలిమి, మాటకారితనమేకాదు స్త్రీలో చూడవలసింది, వాళ్ళ అంతర్యాన్నికూడా తెలుసుకుని ఉండాలన్న సంగతి నా ఆలోచనకు అప్పుడు తట్టలేదు. అందుకనే ఇప్పుడింత పెద్ద చిక్కును ఎదుర్కోవలసి వచ్చింది. నన్నెలా నువ్వు మోసగించగలిగావు!"

"మోసగించానా? మిమ్మల్నా? నేను మిమ్మల్ని మోసగించానా? ఇదేనా మీవ్యక్తి విశ్వాసం?"

"ఆఁ. ఆఁ. ఇదే నా దృఢవిశ్వాసం. పైకి కన్పించే నీప్రవర్తనను, స్వభావాన్ని చూపి నువ్వు నాకు మైకాన్ని కలిగించావు. ఇంక ఇక్కడికి వచ్చాక నీలోఉన్న విషాన్ని వెళ్ళగ్రక్కి నన్ను కప్పుకొట్టావు. క్రొత్త కోడలివి నువ్వు. నీప్రవర్తనని చూసి లోకమంతా నవ్వుతోంది. నువ్వుమాత్రం ఎవరినీ లక్ష్యపెట్టవు. ఎటువంటిస్త్రీ అయినా చూపవు. నివారణాన్ని అవమానించావు. మృణాళినిమీద దెబ్బతీసుకోబోయావు. మామగారి పేరెత్తికూడా నువ్వు దెబ్బతీశావు. ఇంతటి సాహసంనీది. ఇవన్నీ అపరాధాలుకావూ? ఇప్పటికీ 'నేనపరాధిని కాను' అని చెప్పటానికి సాహసించగలవా?"

తానువలసిన నాలుగు మాటలూ అనేసి ఆతను నిప్పులు కక్కుతూ చండికేసి చూస్తూ ఊరుకున్నాడు. మామగారు అన్న ప్రతి మాటాబల్లెంలా గుచ్చుకున్నా అవాంతరాన్నంతటినీ ఎంతో ఓర్పుతో సహించి, "అయితే నామీద ఇతరులు ఫిర్యాదులు చెయ్యటమే కాదు. మీమనస్సులోనూ ఉన్నాయి ఫిర్యాదులు. అవి పేటికన్న పెద్దపెద్ద ఫిర్యాదులు. కాని ఇప్పుడే చెపుతున్నాను నేను నా ఫిర్యాదుకూడా ఒకటిఉంది. అదీ నిర్లక్ష్యం చెయ్యతగిందికాదు - ఒక్కసారే ఆ ఫిర్యాదుల్నీ - ఈఫిర్యాదునూ విచారించటం మంచిది"

"నీదొక ఫిర్యాదు ఉందా? ఎవరిమీదనో చెప్పు?"

"నేనూ వంచింపబడ్డాను మామగారూ! అదే నాఫిర్యాదు."

"నువ్వు వంచింపబడ్డావా? అయితే మరి ఇంతకుముందెప్పుడూ ఎందుకు ఫిర్యాదు చెయ్యలేదు?"

"అప్పుడు అవసరమని గ్రహించలేదు. మోసగింపబడి నష్టపడినా ఫిర్యాదు చెయ్యటానికి అందరూ ముందుకురారు కాని నేను అందరికన్నా ఎక్కువ వంచింపబడినా, నేనేప్రయత్నించి ఆనష్టాన్ని పూరించుకోగలనని అనుకుని, ఇన్నాళ్ళనుంచీ ఫిర్యాదు చెయ్యలేదు."

"అయితే మరి యిప్పుడెందుకు చేస్తున్నావ్?"

"నన్నెవరు వంచించారో, వారే ఇవాళ నామీద ఫిర్యాదు లేవతీశారు. అందుకనే నా ఫిర్యాదు సంగతి రేయేత్తాను. లేకపోతే నేనెవరిమీదా ఇంతవరకు ఫిర్యాదు చేసినదాన్ని కాను"

"ఏమంటున్నావ్ నువ్వు? నీసమస్యను ఇలా పెట్టు నా ముందర. నేను వింటాను. ఎవరు నిన్ను వంచించింది? ఎవరిమీద నీ ఫిర్యాదు?"

తన మనస్సులోని క్షోభనంతా బయట పడనీకుండా నిగ్రహించుకుని, చండి ఒక్క మాటలో చెప్పేసింది. "మీయెదుట మీమీదనే నాఫిర్యాదు. మీరే స్వయంగా వంచించారు నన్ను"

"ఏమన్నావ్ నువ్వు? నేను వంచించానా నిన్ను?" అని గర్జించా డాయన. కోపంతో ఆయన గొంతు వణికిపోయింది. కాని చూపులుమాత్రం చండిమీద నిప్పులు చెరుగుతున్నాయి.

చండి ఏమాత్రం జంకకుండా - "ఆఁ. నామాటని రుజువుచేస్తాను. మీరు వంచించింది నన్నొక్కదాన్నేకాదు. స్వర్గస్థురాలైన మీ భార్యను, ఆమె పుత్రుణ్ణీ, చివరికి నన్నూ - ముగ్గుర్ని వంచించారు. దీనికి అవసరమైన ఆధారాలన్నిటినీ మీకు ప్రత్యక్షంగా చూపగలను. నిజంగా వంచింపబడిన దెవరో, అన్యాయం ఎవరిదో మీరే విచారించి తీర్పుచెప్పాలి" అన్నది ధైర్యంగా. (ఇంకావుంది)

భార్యాభర్తలు

కథ:
పెకింగ్ పీపుల్స్ ఆర్ట్ థియేటర్ గ్రూపు

అనువాదం:
మద్దులూరి రామకృష్ణ

(గతసంచిక తరువాయి)

(చాంగ్ వేగంగా వస్తాడు. గబగబా డ్రాయర్లన్నీ వెతుకుతుంటాడు. వస్తువులన్నీ చిందరవందరగా పారేస్తుంటాడు.)

ఆర్-చిడ్ (వంటయింట్లోనుంచి బయటికి వస్తుంది) నీవు అప్పుడే తిరిగి వచ్చావే చాంగ్

చాంగ్ నేను ఏదో మరచిపోయాను. అందుకని వచ్చాను

ఆర్-చిడ్ (చమత్కారంగా) మా అక్క మరచిపోయింది

చాంగ్ వేళాకోళం చేయకు,-నాకేమీ తీరిక లేదు

ఆర్-చిడ్ (విసన ఎత్తుకొని) పిల్లాడిని మా యింటికి తీసికొని వెళ్లమంటావుటయ్యా

చాంగ్ నన్నేమీ విసిగించకు (గది అంతా చిందులు తొక్కుతూ - అదీ యిదీ అన్నీ వెతుకుతూవుంటాడు. వంట ఇంట్లోకి వెళ్ళి) ఇదిగో! ఎక్కడా! ఎక్కడా! ఏం చేస్తున్నావు? ఈవిడ ఎక్కడికి వెళ్ళింది? (గోడ్డేసుమ్మంవద్దకు వెళ్లి) ఈ మనిషితో మరీ యిదిగా ఉంది.

ఆర్-చిడ్ (దొడ్లోనుండి వచ్చి) (తెర వెనుక) ఆమె ప్రజారోగ్య కార్యక్రమంలో పాల్గొనబోయింది ఇప్పుడామె దేనికి?

చాంగ్ ఆమెతో అవసరమైన పని వుంది

ఆర్-చిడ్ ఏమి పనో?

చాంగ్ చాలా ముఖ్యమైన పని దయవుంచి ఆమెను పిలుచుకొనిరా అమ్మా

ఆర్-చిడ్ అలాగే - యిప్పుడే పిలుచుకొని వస్తాను

చాంగ్ ప్రజారోగ్య కార్యక్రమమట! కార్యక్రమం! ఇల్లేమో ఈరీతిగా గందరగోళంగా ఉంచుతుంది ఆమెవల్ల ఏమి పనులవుతవి ఇప్పటికింకా రాలేదు (పైకి క్రిందికి నడుస్తూ గడియారంవంక చూస్తుంటాడు.) ఇప్పటికే ఆలస్యమైపోయింది

(భార్య ప్రవేశిస్తుంది)

భార్య: నాతో మాట్లాడవలసిన ముఖ్యమైనవిషయ మేమిటి? సరిగ్గా పనిమధ్యలో పిలిపించారు.

చాంగ్ నా డిజైన్ డ్రాయింగ్ ఎక్కడ?

భార్య డిజైను డ్రాయింగా?

చాంగ్: ఎక్కడ పెట్టావు?

భార్య ఏమిటి? ఎక్కడ పెట్టేది?

చాంగ్: డ్రాయింగ్ - డ్రాయింగు.

భార్య, మీ రెక్కడుంచారండీ?

చాంగ్ అదే నిన్నడిగేది

భార్య అదేదో సరిగా చెపితే బాగుంటుంది

చాంగ్ అబ్బా! నీకు చెపితేమాత్రం అర్థమయితేగా డిజైన్ - ఒక కాగితం ప్రాశా అది ఇప్పుడా నివేదికతోబాటు దాన్ని చూపించాలి

భార్య అదా! ఇక్కడే మీరడుగుతారని ఉంచాను.

చాంగ్. తొందరగా కానీ ఎప్పుడో వెళ్ళాలని ఉంది (అడిరా క్రింద నుంచి కాగితం తీసియిస్తుంది) నేను దాన్ని చూడనే చూచా - కాని అదికాదు

భార్య అదికాకపోతే మరేమిటి? ఎక్కడ పెట్టారో కాస్త జాగ్రత్తగా ఆలోచించుకోండి

చాంగ్ (కోపంతో) ఎక్కడపడేసింది జ్ఞాపకముంటే నిన్ను అడగటం దేనికి?

భార్య అయితే దానికోసం మీరు కూడా వెతకండి (ఇద్దరూ గదంతా గాలిస్తూ వుంటారు

భార్య (తనలో) ఆయన అడిగే కాగితము ఏదైవుంటుందబ్బా

ఆర్-చిడ్ (తెరవెనుకనుండి) అక్కా! మీటింగు మొదలు పెట్టబోతున్నాము జనం అంతా నీకోసం ఎదురుచూస్తున్నారు

భార్య: ఒక నిమిషంలో వస్తున్నాను

చాంగ్: నా డ్రాయింగు కనిపించకపోతే నీ వల్లా మీటింగుకు తప్పించుకుపోతావ్?

భార్య: దానివిషయం వివరంగా చెప్పండి

చాంగ్ ఏం మొద్దుమనిషివి! (ఆని శాంతంగా ఉండ ప్రయత్నించుతాడు) అదొక ప్లాను వేసిన కాగితం

భార్య: ఆఁ ఆ కాగితమా మీ రడిగేది. (తన కోటుజేబునుండి కాగితం తీసియిస్తుంది)

చాంగ్: నా కాగితాలు దాచి పైగా వేళాకోళం చేస్తావేం?

భార్య ఎవరు వేళాకోళం చేసేది మీ బటలు ఉతకటానికి తీస్తుంటే అది మీ చొక్కాజేబులో ఉంది

చాంగ్ మరి ఆ పాడుపుస్తకంలో పెట్టావన్నమాట నా కాగితం?

భార్య పాడుపుస్తకమా? అది నేను చదువుకొనే పుస్తకం ఎక్కడన్నా పడితే పోతుందేమోనని నా పుస్తకంలో భద్రంగా దాచాను మీరు దానికోసం వెతుకుతున్నారో సరిగా చెప్పరాదూ ఇల్లంతా ఎంత గందరగోళం చేశారో చూడండి

సన్ (తెరవెనుకనుండి) చాంగ్ -

చాంగ్ (దొడ్డివాకిలిగుండా లోనికి ప్రవేశిస్తాడు) చాంగ్-చాంగ్-(అని పిలుస్తాడు)

చాంగ్ సన్ - కనపడ్డదోయ్ ఆలస్యమైందంటావా త్వరగా వెళ్లదాం పద

సన్ మీటింగు వాయిదా పడ్డది

చాంగ్ వాయిదా పడ్డదా?


సన్ నీవు డిజైన్‌కోసం యింటికి రాగానే పారిశ్రామికమంత్రి, ఫ్యాక్టరీ డైరెక్టర్‌ను తాము యేర్పాటుచేసిన సమావేశానికి రావలసిందని ఫోనులో చెప్పాడు. అందుకని డైరెక్టర్ మన సమావేశం అతి ముఖ్యమైందని తాను తప్పక దానికి హాజరు కావాలని మీటింగు వాయిదా వేయ

ఉన్నారు ఇప్పుడు వివరంగా మాట్లాడే సమయం లేదని వాయిదా వేశాం. మరల మాటలను ఏ తారీఖున చదువుతారో మీకు నేను మీకు తెలియజేస్తాను.

ఛాంగ్ : అదంతా ఈ చిన్న మాట తేయాయకోవచ్చు. కలగా వచ్చింది ... ఇక నిను గురించి నీకంత చింత ... తావు. అక్కడేనుండలి ఎంతో బాగా

ఛాంగ్ (జాలిగా నవ్వుతూ. వినా రంతో వుంటాను)

ఒక్ : సమావేశం ముగిసిందని చెప్పితే,



★ భార్యాభర్తలు ★

మరోకసారి ఏర్పాటుచేసినా ఒకటే వాస్తవానికి. నేటి సమావేశం చాలాతొందరగా ముగించాలిసివచ్చింది. నేను యూనియన్ ఆఫీసు వెళ్లవలసివుంది. అక్కడ మేము ఒక సినిమా చూపించబోతున్నాము. నీవు తప్పక వచ్చి చూడాలి (నవ్వి వెళ్లిపోతాడు)

చాంగ్ (ఉపన్యాసకాగితం బల్లమీద విసిరివేసి భార్యవైపు తిరిగి) ఇదంతా నీ లోపమే

భార్య: ఇంటిలో నా లోపమేమున్నది!

చాంగ్: నా కాగితాలు చిందరవందర చేయడం తప్ప మరోక మంచిపని నీ కేదీ దొరకదు. అంత ముఖ్యమైన కాగితం ఆ పాడు పుస్తకంలో పెట్టావ్. అందులో ఉంటుందని నే నెట్లా అనుకోనేది

భార్య: దేనికోసం చూస్తున్నారో చెప్పమంటే మీ రెప్పుడూ సరిగా చెప్ప లేదను

చాంగ్: నీకు ప్రతిక్షణమూ చెప్పాలనా ఏమిటి!

భార్య: మీరు నాకు చెప్పరు. అది కనిపించకపోతే కోప్పడతారు. ఇప్పుడు నష్టం చెయ్యమంటారా.

చాంగ్: ఏం అజ్ఞానం. మీకు తెలియని విషయాల జోలికి మీరు పోవడమెందుకు?

భార్య: నాకు తెలియదని మగ్గా కోపగిస్తారు. ఏ విషయమైనా మీరు నాకు నేర్పారా? ఇంటికివస్తే భోజనంచేయడం, లేకుంటే నిద్రపోవటం, లేక ఏదో విషయంలో నిమగ్నమై పత్రికలుచూడ్డం. ఫ్యాక్టరీలో ఏమి జరుగుతుందో, బయటేమి జరుగుతుందో వాటిని గూర్చి నాకేమీ చెప్పరు. మీ విషయాలతో నాకేమీ నిమిత్తం లేనట్లు నన్ను దూరంగా వుంచుతారు. వంటచేసుకోవడం - పిల్లాడిని చూసుకోవడం - చదువు ఇవన్నీ కాక ప్రజారోగ్యకార్యక్రమము నేను చూడాలి. పగలంతా క్షణం తీరిక లేదు. పైగా మీరు ఇంటికి వచ్చారంటే చిర్రుబుర్రుమంటుంటారు

చాంగ్: అందరి ఆడవాళ్లకన్నా నీవే మన్నా ఎక్కువ చేస్తున్నావా? ఫ్యాక్టరీ పనులను గురించి చెప్పే తీరికున్నా అర్థమవుతుందా? నా కృషిని గూర్చి చెప్పి ప్రయోజనం లేదు. ఆ ప్రజారోగ్య కార్యక్రమం సంగతేమిటంటావా? నీవు లేకపోయినా అది చక్కగానే సాగిపోతుంది

భార్య: నావల్ల మీకేమీ మేలు లేదంటారు. నాకేమీ అర్థం కాదనుకొంటారు. నావల్ల ఏపనీ సానుకూలపడదనుకొంటారు. నేనంత పనికిమాలినదానినని మీరెట్లా అనుకొంటున్నారు? నేను ప్రజారోగ్య కార్యక్రమం చేయగలుగుతున్నాను. కొత్తభావాలనుగురించి కొంత అర్థం చేసుకొంటున్నాను. కాని ఇంటికివచ్చి మిమ్మల్ని చూచేసరికి సగం కృంగిపోతున్నాను. అంత అకస్మికంగా ఎందుకూ పనికిరాకపోవటం ఎందువల్లనో అర్థం కావటం లేదు

చాంగ్: నీవు దేనికి పనికివస్తావ్. నీ వేమన్నా మాటికి గుడ్డలూ సంపాదించుకొస్తున్నావా?

భార్య: నిజమే. నేనెందుకూ పనికిరాను. మీరే చాలా తెలివిగలవారు. ఇంటిబాగంతా మీరే చూస్తున్నారు. బిడ్డను మీరే పోషిస్తున్నారు. వంట మీరే చేస్తున్నారు. గుడ్డలు మీరే ఉతుకుతున్నారు. అంతే కాదు.

చాంగ్: ఇదికూడా పనేనంటావ్. ఎవరైనా చేస్తారాపని

భార్య: అదేకావున్నది. మీరు ప్రతిదీ చేయగలరు. ఇల్లంతా మీకే ఒప్పగించేస్తాను. నేనేదన్నా ఉద్యోగం చేస్తాను. నేను బ్రతుకుతానో లేదో మీరే చూస్తారు. మన సైర్యక మావో బానిసత్వంలోనుంచి మీకు విముక్తి కలిగించాడు. నాకూ విముక్తి కలిగించాడని తెలుసుకోండి. మీరు ప్రజాసేవ చేస్తున్నారు. నేనూ అంతే. మీరు నన్నింత హీనంగా చూడ్డానికి మీకేమి హక్కున్నది?

చాంగ్: అయితే నీవు చేసినపని మంచిదేనంటావు. నీవు నాకేమీ రాజకీయాలు నేర్పనక్కరలేదు

భార్య: నేను మీకేమీ రాజకీయాలు చెప్పటంలేదు. నేను చెప్పేది నిజమా కాదా అని కొంచెం ఆలోచించండి

చాంగ్: నీ ఉపన్యాసం ముగించావా?

భార్య: లేదు. ఇంకా కాలేదు. నన్నేమీ మాట్లాడనీయదలచుకోలేదా? ఇంట్లో ఒక్కమాట మీతో చెప్పడానికి కూడా అవకాశమివ్వరు. ప్రజాప్రభుత్వంలో ప్రతి ఒక్కరికీ మాట్లాడే హక్కున్నది. నేను చెప్పదలచిందేదో చెప్పి తీరుతాను. 'చేతనయితే నన్ను మాట్లాడకుండా చేయండి

(ఆర్-చిడ్ ప్రవేశం)

ఆర్ చిడ్: అక్కా, అబ్బాయి నిద్రపోతున్నాడు (భార్య ఆమె చేతిలోనుంచి బిడ్డను తీసికొని పక్కమీద పరుండబెట్టుతుంది) మనకు వెళ్ళటానికి టైం అయింది.

భార్య: సరే!

చాంగ్: ఎక్కడికి వెళ్లుతున్నారు?

ఆర్ చిడ్: ప్రజారోగ్య కార్యక్రమానికి నమూనాలను సేకరించడానికి సమావేశమేర్పాటు చేసుకొంటున్నాము

చాంగ్ (నిరసనగా) నీవలాగు వెళ్లితే బిడ్డను ఎవరు చూసుంటారు?

భార్య: మీ రిప్పుడేమి పని చేయబోతున్నారు? మీ రెందుకు పిల్లాడిని చూడకూడదు?

చాంగ్: బిడ్డపని నాకు తప్పగిస్తున్నావన్నమాట? రేపు వంటచెయ్యమని, గుడ్డలుతకమనికూడా పురమాయిస్తావనుకొంటా. స్త్రీ స్వాతంత్ర్యం చాలా దూరం పోయేట్లు అవుపిస్తున్నది. పిల్లవాడిని నీతో మీటింగుకు తీసికొనిపో

భార్య: వాడు నిద్రపోతున్నాడు. బయటికెల్లా వాడిని తీసికెళ్లేది

చాంగ్: నీవు వాడిని చూడటం పట్టించుకోకపోతే వాడిని ఎవరికైనా ఇవ్వటం మంచిది

భార్య: మీ రట్లా అర్థం లేకుండా మాట్లాడుతారేమిటి? పెళ్లయినప్పటినుంచి మీకోసం అన్నిపనులూ చేస్తున్నా. నేను ఏదిచేసినా మీకోసమే. మీరు ఏదిచెప్పినా "కాదు" అనటం ఎప్పుడైనా విన్నారా? కాని మీరు నన్నుగురించి ఎప్పుడైనా ఆలోచించారా? నా మేలుకోసం మీ రేమైనా చేశారా?

నే నేమీ ఆడుకోవటానికి బయటకు వెళ్లటం లేదు. పైగా మీ కిప్పుడు పని లేదు. కాసేపు అబ్బాయిని చూసూ ఎందుకుండకూడదు

(చాంగ్ ఆమె మాటలు లక్ష్యం చేయడు)

భార్య: ఏమైనా కాని సమావేశానికి అబ్బాయిని తీసుకెళ్లను. పిల్లవాడిని కనిపెట్టుకు చూస్తుండండి. లేకపోతే మానండి. మీకు వదిలిపెట్టి వెళ్తున్నా

ఆర్ చిడ్: అక్కా. రా మీటింగుకు వెళ్దాము (భార్య వెళ్ళుతుంది)

చాంగ్: ఎక్కడికి వెళ్లుతున్నావ్ - తిరుగు వెనక్కు (ఆమెను లాక్కురావడానికి వెళ్ళతాడు)

ఆర్ చిడ్: (చాంగ్ కు అడ్డం వస్తుంది) అన్నా! నిజంగా మీ పనేమీ బాగాలేదు. బిడ్డ కేవలం అక్క సొత్తేమీ కాదు. ఇప్పుడు నీ కేమీ పని లేకుండా ఉన్నావు కొంచెము

నీవు పిల్లాడిని కనిపెట్టుకొని చూస్తే యేమి పోతుంది?

చాంగ్ . ఆర్చిడ్! నీవు పరిస్థితి అర్థం కాదు ఊరుకో! మా కుటుంబం సంగతి నీకు తెలియదు. నీవు అనవసరంగా జోక్యం చేసుకోకు

ఆర్చిడ్ : నాకు అర్థంకాదని ఎవరంటారు అక్క యింతకన్న ఎక్కువేమి సేవ చేయగలదు ? ఆమె యిల్లు శుభ్రంగా వుంచుతుంది పిల్లవాడింగూర్చి ఆమె నిన్ను బాధ పెట్టటంలేదు నీవు పనిచేసి యింటికి వచ్చేసరికి వేడినీళ్లు, కమ్మని భోజనం సమకూర్చిపెట్టుతుంది అన్నీ సిద్ధం చేసి పెట్టుంది. ముందు నీఆహారం, దుస్తుల సంగతి ఆలోచిస్తుంది ఈ వస్తువులు, అవస్తువులు సర్ది పొద్దస్తమానం ఆమె తీరిక లేకుండా ఉంటుంది ఇవన్నీ కాకుండా చదువు నేర్పుతుంటుంది. మహిళా సమాజంతరఫున కుట్టుపని మొదలైనవి నిర్వహిస్తూంటుంది నీకేమీ కొదువ లేకుండా చూస్తుంటుంది, కాని నీవో ఆమెనుగూర్చి క్షణమైనా ఆలోచించినట్లు తోచదు

చాంగ్. ఆర్చిడ్! ఆమె మంచి మాత్రమే చూస్తున్నావు ఆమెను ఎప్పుడైనా చెడు గామాలా? నేను చేయవలసిన దానికన్నా ఎక్కువచేశాను నేనెప్పుడైనా కొట్టానా? తిట్టానా? ప్రతినెలా నాజీతమంతా ఆమెకే తెచ్చియిస్తున్నాను ఆమె కోరిన తిండి, గుడ్డా కొదువలేకుండా లభిస్తున్నది ఇంకా అంతకన్నా నన్నేమి చేయమంటావు. అయినా ఆమెకు తృప్తి కలగటంలేదు వెనుకటి స్త్రీలు అనుభవించిన అవస్థలు ఎటువంటివో ఆమె ఆలోచించదలే ఆలోచించదు

ఆర్చిడ్, ఏంమనిషయ్యా! నీతో మాట్లాడడం దండుగ నేను మా మీటింగుకు వెళ్ళుతున్నా (తలుపువద్దకువెళ్లి తిరిగిచూచి) నీవు స్త్రీలను తక్కువగా చూస్తున్నావు. నీవు కేవలం అధికారం చలాయిస్తున్నావు. (ఆ మాటలు చాంగ్‌కు బాధ కలిగిస్తాయి),

సన్: (చాంగ్ ఆలోచనలో ఉంటాడు) (తెరవెనుక) చాంగ్! చాంగ్!! (జవాబు లేదు లోనికి సన్ వచ్చును) ఏయ్ చాంగ్! చాంగ్!! నీతో సంగతి చెప్పాలి. మన యానియన్ను . (చాంగ్ విచారంతో ఉన్న ముఖంచూచి - సన్ ఆగి) ఏమిటి అలా ఉన్నావ్! సంగతేమిటో చెప్పు

చాంగ్: ఏమీలేదు.

సన్ : ఏమిటో చెప్పవయ్యా, సమావేశం ఏర్పాటు చెయ్యలేదని కష్టంగా ఉందా?

చాంగ్ ఎబ్బే! ఆ సంగతికాదు

సన్ ఆ సంగతి కాదూ? మరేంగతి.

(చాంగ్ జవాబు యివ్వడు)

సన్ రా! సిగరెట్టు ముట్టించు

(చాంగ్ జవాబివ్వడు)

సన్ ఏమిటయ్యా! సిగరెట్టు ముట్టించి కూడా యివ్వమంటావా?

చాంగ్: మార్ఫ్చె సన్! మార్ఫ్చె - నాకేమీ అర్థంకాకుండా వున్నది నేను ఛాందసుడ నంటావా?

సన్ ఏమిటో నీవు దేనిని గూర్చి మాట్లాడుతున్నావ్. చెప్పేది ఏదో సూటిగా చెప్పు

చాంగ్ నాకుటుంబపరిస్థితులన్నీ నీకు తెలుసు ఆమె నన్నెట్లు చూస్తున్నది, ఆమెను నేనెట్లు చూస్తున్నది, నీకు తెలుసు. ఈ ఉదయం అకస్మికంగా ఆమె, నేను ఎన్నడూ ఆమెకు ఏమీ చెప్పననీ - ఆమె బాగోగులు ఆలోచించనని అంది నీవేమంటావు ఫ్యాక్టరీవద్ద జరిగేదంతా ఆమెకు చెప్పమంటావా? ఆమెకుచెప్పి ఏంప్రయోజనంలేదు ఇప్పుడే ఆమె మీటింగుకు వెళ్ళింది బిడ్డను నామీద వదిలేసి నాకు యిష్టమున్నా లేకపోయినా బిడ్డను చూడాలసిందని వెళ్ళిపోయింది ఇదేనా స్త్రీ స్వాతంత్ర్యం అంటేను ఇదే దాని అర్థమయితే నేనలాంటిదాన్ని సహించలేను

సన్ ఎందుకు సహించలేవు నిన్ను ఆమె ప్రేమతో చూస్తుంది ఇంకా నీవు ఆమె మీద నేరారోపణ చేస్తుంటావు అయితే నీభార్య ఎలా ఉండాలని నీ కోర్కె! తియ్యనిమాట చెప్పలేని పిరికిపంద, తనకొక ఆలోచనంటూ లేని దద్దమ్మ కావాలనా?

చాంగ్ అలా వుండాలని నే నెప్పుడూ అనను స్వాతంత్ర్యం వచ్చినంతమాత్రాన వాళ్లు హద్దుమీరి ప్రవర్తించరాదు

సన్ స్త్రీలు ఎలా వుండాలనీ ఉద్దేశం?

చాంగ్ స్త్రీస్వాతంత్ర్యం అంటే యితరులను ఏమాత్రం దిగ తొక్కకూడదని నా ఉద్దేశం నేను ఆమెను అణగతొక్కటంలేదు కొట్టటంలేదు, తిట్టటంలేదు నా అభ్యుదయానికి అడ్డురాకుండాలని నేను కోరేది ఆమె ప్రజారోగ్యం చేస్తానన్నా, చదువుకుంటానన్నా నేను కాదనను. ఎప్పుడూ అసంతృప్తితో ఉండేదానికంటే గృహనిర్వహణవిషయం ఆమె ఎక్కువ శ్రద్ధ తీసికోవాలని నా వుద్దేశం ఆమె బయటకువెళ్లి ప్రజాసేవలో మునిగివుంటే యింటిజాగ్రత్త నేను తీసికోవలసి వుంటుంది ప్రజాసేవ ఆమె సమర్థంగా చేయలేదు.

సన్ పోనీ యింటిపని చక్కదిద్దగలవా?

చాంగ్: ఆ. నేనా (అని గొణుకొనును)

సన్ చూడుచాంగ్ సహజంగా నీకు అందులో అనుభవం ఉండదు ఇంతకూ నీ కుటుంబంకోసం ఏమిచేస్తున్నావంటావు. నీమీద ఏదో భారం పడేసి పోయిందంటున్నావే అబద్ధ మేదో కాస్త చెప్పు మరి

చాంగ్ ఆమె బిడ్డను నామీద వదిలేసి పోయింది

సన్ బిడ్డను నీకిచ్చి ఆమె ఎక్కడికి వెళ్లింది?

చాంగ్ మీటింగుకి

సన్ మరి నీవేమిచేస్తున్నావిక్కడ?

చాంగ్ నేను వారం అంతా తీరిక లేకుండా పనిచేశాను ఆదివారంనాడైనా నాకు విశ్రాంతి అవసరంలేదా?

సన్ అది రైటే! నీకు యివాళ పని లేదు ఆదివారంనాడు ఖులాసాగా తిరుగుతావు అక్క ఉదయం మధ్యాహ్నం-రాత్రి తీరిక లేకుండా పనిచేస్తుంటుంది. ఆదివారం వచ్చిందంటే నీవు సినిమాకు తయారు ఇక అక్క సంగతి నీ మాదిరిగానే ఆమె పనిచేయటం లేదా? ఇవాళ ఆమె మీటింగుకు వెళ్ళింది అందుకని నీవు బిడ్డను చూస్తుండటంలో తప్పేమీ లేదు

చాంగ్: నిజం చెప్పాలంటే బిడ్డను చూడటం నాకేమీ కష్టంలేదు. కాని నా భయం ఏమంటే యిలాంటి అవకాశం యిచ్చానంటే ముందెప్పుడూ ఈ పని నాకు ఒప్పగిస్తుందేమోనని నా భయం. ఇరుగుపొరుగువాళ్లు చూస్తే భార్యను మార్ఫ్చెట్టి మేపుతున్నాడని, ఆమెను చూచి గజగజలాడుతాడని అంటారు వాళ్లు అట్లా అంటుంటే నా కెట్లా ముఖం చెల్లుతుంది బయటకు రావటానికి.

సన్ అదా సంగతి నీ భార్యకు నీవు కాస్త సహాయంచేస్తే ఆమెను మార్ఫ్చెట్టి మేపడమన్నమాట ఎవరైనా యిలా మాట్లాడుతున్నారంటే అది అతని ఆలోచనలో లోపం అంటాను సరే. అలాగైతే ఏభార్యయినా తన భర్తకు సహాయం చేస్తూంటే ఎవరైనా ఎందుకు నవ్వకూడదు. అదికూడా అతనికి సహాయం చేస్తున్నదంటే అది ఆమె విధి అనేనా నవ్వకుండా వుండడం? అటువంటి పాడు భావాలన్నీ పురాతనమైనవి. భార్యకు సహాయంచేసే భర్తసంగతేమంటావు నీకు ప్రజలకు

★ భార్యాభర్తలు ★

సహాయం చేయడం ఎల్లాగో తెలుసు. ఫ్యాక్టరీలో పని చేస్తున్న వాళ్ళంతా చాలా ఓర్పుగలవాడవనీ వాళ్ళ చదువు సంధ్యలలో ఎంతో సహాయం చేస్తున్నావనీ నీవు మంచి ఉపాధ్యాయుడవనీ అంటారు వాళ్ళు పనిలోకివచ్చి ఏడాది తిరక్కముందే యంత్రాలు నడపగల్గుతున్నారు, చదువ గలుగుతున్నారు, వ్రాయగలుగుతున్నారు

చాంగ్ అదంతా ఫ్యాక్టరీపని సహజంగా నేను వాళ్లకు సాయం చేయాలిసి వుంది. అయితే ఆమె యింట్లో చేసే చాదుగోలు చాకిరంతా నన్ను చేయమంటావా? ఆమె చేసే యింటిపనుల విషయమై తల తిక్కగా మాట్లాడబోకు

సన్ ఆమే లేకపోతే నీ పరిస్థితి అధ్వాన్నంగా ఉండేది అక్క యింటివిషయం యింత శ్రద్ధ తీసుకోకపోతే నీవు ఏ బాదరబందీ లేకుండా ఆలోచించగలవా? ఫ్యాక్టరీలో అధికోత్పత్తి కార్యక్రమంలో రాత్రింబగళ్ళు పనిచేస్తున్నప్పుడు అక్క నీకోసం వేడివేడి టీ-రొట్టె తీసుకొస్తుంటే అందరి నోట్స్ నీరు లేదూ? నీ పనిలో ఆమెకు కూడా భాగం వుందని మరచిపోతున్నావు నీవు కనుగొన్న కొత్త విధానానికి నీవు పొందిన గౌరవంలో ఆమెకేమీ భాగంలేదనేనా నీ వుద్దేశం అందువల్ల నీవు కొంచెమైనా ఆమెకు సహాయం చేసితీరాలి.

చాంగ్ నీ వెంతసేపు చెప్పినా ఆమెకు నేను సాయం చేయడంలేదనేగా? ఆమె ఎంత తెలివితక్కువ దద్దమ్మో నీకు తెలియదు ఆమెది ఒట్టి మట్టిబుర్ర ప్రపంచంలో ఏ విషయాన్ని గురించీ ఆమెకు తెలియదు ఏదైనా విషయాన్ని గూర్చి చెప్పితే ఆమె అంతులేకుండా ప్రశ్నలు వేస్తుంటుంది వాటన్నిటికి సమాధానం చెప్పడానికి నాకు తీరికలేదు

సన్ అదే - మళ్ళీ తప్పుదోవ పడుతున్నావు నీవద్ద పనిచేసేవాళ్ళకు బోధిస్తూ వుంటే వాళ్ళకు అర్థం కాలేదనుకో వాళ్లని దద్దమ్మలని తిట్టినా, నీకు ఓర్పు లేకపోయినా వాళ్లు ఎలా చదువగలరు ఎలా యంత్రాలు నడుపగలరు? అదేవిధంగా అక్క విషయంలోకూడా అనుకో (చాంగ్ క్షణం ఆలోచించును)

చాంగ్: బాగున్నది అదే వచ్చిన చిక్కు ఆమెకు నేను సరిగ్గా త్రోవ చూపించలేకున్నాను.

సన్: నేను చెప్పేది అదేకాదయ్యా! భార్యాభర్తలు పరస్పరము సహాయంగా ఉండాలని నేను చెప్పుతున్నాను (చాంగ్ మెదలకుండా వుండును) ఇంకా అర్థం కాలేదా చాంగ్ కొత్త విషయాల్ని ఇంకా చికాకు చేస్తున్నావు ఇక నేను చెప్పలేను చెప్పి చెప్పి నా నోరెండి పోయింది

చాంగ్ సరే కూర్చో మంచినీళ్లు తెస్తా (చాంగ్ రెండు కప్పులతో నీళ్లు తెస్తాడు)

సన్. నీతో మరోసంగతి మాట్లాడాలని వచ్చా

చాంగ్ సరే! సరే!! నీవిప్పుడు సరిగా అర్థం చేసుకోగలుగుతున్నా ఇంకా ఆ విషయాన్ని గురించి మరేమీ మాట్లాడవద్దు

సన్ నేనేమి చెప్పబోతున్నానో నీకెలా తెలిసింది నీకు ఒక మంచివార్త చెప్తాను

చాంగ్ నన్ను ఎగతాళి చేయబోకు

సన్ ఎవరుచేస్తారు ఎగతాళి నేను చెప్పబోయేవార్త నీకెంతో సంతోషం కలిగిస్తుంది టెక్నికల్ ట్రయినింగు సెంటరుకు నిన్ను పంపించాలని ఫ్యాక్టరీ కమిటీ నిర్ణయించింది

చాంగ్ (ఆశ్చర్యంతో) నిజంగానా!

సన్ అవును నిజంగానే

చాంగ్ అయితే ఈ సంగతి ముందే ఎందుకు చెప్పలేదు!

సన్ నేను వచ్చినపుడు నీ ముఖాన కళాకాంతి లేదు నేను నీతో ఏమిచెప్పేది ఈమాట చెప్పటానికి యింతసేపు పట్టిందావు

చాంగ్ ఎలా జరిగిందో వివరంగా చెప్పు ఆకథంతా

సన్ మన ఫ్యాక్టరీ మొత్తంనుండి "శ్రీ" వెళ్లుతున్నాడు మీరిద్దరూ చాలా కష్టపడి పనిచేస్తారని క్రొత్తమార్గాలు కనుగొన్నారని మీ ఇద్దరినీ పంపటానికి నిశ్చయమైంది ఈ అవకాశాన్ని జారవిడువవద్దు నీవు టెక్నికల్ ట్రయినింగుకు వెళ్లావంటే తిరిగి ఎన్నో కొత్త విషయాలు నేర్చుకొనివచ్చి చెప్పతావు

చాంగ్ నీవేమీ ఆవిషయంలో కలత చెందవద్దు నా శక్తికొద్దీ కొత్తవిషయాలన్నీ నేర్చుకొని వస్తా కాని మనబట్టు సంగతేమిటి మరి నా నివేదికో

సన్. మన బట్టు విషయం ఆందోళన చెందవద్దు. ఆ విషయంగురించి మన యూనియన్ ఏదో రీతిగా నిర్ణయిస్తుంది మీటింగు కూడా ఏర్పాటుచేయడం జరుగుతుంది నువ్వు వెళ్ళిన తరువాత ఏదో ఒక ఆదివారం నాడు ఆ మీటింగు ఏర్పాటు చేస్తాము ఫ్యాక్టరీ పనినిగూర్చి నీవేమీ గాభరాపడవద్దు. నీవు వెళ్లేలోగా యింటిపనులు చక్కదిద్దుకొని నీవు వెళ్ళాలి.

చాంగ్: రేపేనా!

సన్ అవును. ఈ సాయంకాలము నీవు యూనియన్ సభ్యులతో రెండు మాటలు మాట్లాడిరా రేపు పదింటికల్లా ట్రయినింగు తరగతికి వెళ్లాలి

చాంగ్ అది చాలా బాగున్నది కాని ఇవాళ మా యిద్దరికీ ఎందుకో వచ్చింది పోరుపు.

సన్ అదంతా నీ లోపమేనయ్యా

(ఆర్చిడ్ - భార్య ప్రవేశిస్తారు)

ఆర్చిడ్: అన్నా! నీవూ యిక్కడే వున్నావు

భార్య ఓహో! సన్ వచ్చావు

సన్ ఏమిటమ్మా యివాళటి మీటింగు విషయాలు

ఆర్చిడ్: మేము ఒక ఆదర్శస్త్రీని ఎన్నుకొన్నాము

సన్: ఎన్నిక ఎట్లా జరిగింది?

ఆర్చిడ్ చాలా బాగా జరిగింది కాని అక్క ఎన్నుకోబడలేదు

సన్ ఏం ఫరవాలేదులే ఈసారి యింకా కష్టపడి పనిచేస్తుందామె

చాంగ్ (గొణుగుతూ) ఆదర్శస్త్రీగా ఎన్నుకోవడం మాటలుకాదు

ఆర్చిడ్ (వ్యంగ్యంగా) నిజమే అది అనుకొన్నంత తేలికకాదు అక్కకు ఏమీ అర్థంకాదు ఆమె వట్టి దద్దమ్మ ఆమెకు చదువురాదు ఆమె వెనుకబడివున్నది మరి ఆమె ఆదర్శ గృహిణిగా ఎట్లా ఎన్నుకోబడుతుంది.

సన్ ఆర్చిడ్! ఆ విషయం ఎత్తుతావెందుకు?

ఆర్చిడ్ ఆ విషయానికొస్తే - అక్క ఏమి చేయగలదు

సన్: అలా మాట్లాడవద్దు. ఆమె ఈసారి ఎన్నుకోబడుతుంది

ఆర్చిడ్ చాంగ్ అన్నా! నిన్ను ఒక విషయం అడుగుతా ఈసారి ఎన్నికలలో అక్క ఆదర్శగృహిణిగా ఎన్నుకోబడితే నీవేమి అంటావు?

చాంగ్: ఆమె ఈసారి నిజంగా ఎన్నుకోబడితే ఆమెకు అభినందనలర్పిస్తా ఆర్చిడ్

అయితే ఈసారి ఎన్నుకోబడితే

(48-వ పేజీ చూడండి)

మా చిట్టిపాప

శారదానాథ్

మామయ్యలొచ్చేరు మద్రాసునుండి,
లేవరా చిన్నారి లేనవ్వుబండి!
పసిడిబుగ్గలతండ్రి బంగారుతండ్రి,
రతనాలతండ్రి మహారాజు నాతండ్రి.
ముత్యాలుగురియు నీముద్దులనోట,
పలుకరింపర వింతభావాలుచాట.
కలకలలాడు నీ కన్నుదామరలు,
కలసిజోడుగ నవ్వ కాంతినింపాలి
మాబాబుకెన్నియో మంచికానుకలను,
తెచ్చేరుఅన్నలూ ముచ్చటలు మీర.
చూడండిఅన్నలూ చూడండిబాగ,
లేచేడు మాబాబు చూచేడు మిమ్ము.
ఆడపిల్లలకన్న అయ్యలు మీరు,
అల్లుడి అందంబు నరసిచూడండి.

చారుసుందరుడు, విస్ఫారితాక్షుండు,
పసిడినవ్వులవాడు, బంగారు తండ్రి;
మా బాబుమోముతో మంతనమ్మాడు
గగన సీమను ఆడు కలువలరేడు.
మాకన్ననవ్వితే మాకు వెన్నెలలు,
మాచిన్నమాట కమ్మని వీణపాట.
మంచిమాటల వీని మచ్చికకొండు,
మర్యాదనిల్పు మా మాటయునిల్పు,
లేకుండె మీరి చేకోడువీడు,
ఏ రాజకూతునో ఏలుకొంటాడు
రండి శ్రీఘ్రము చేతులందిగైకొండి,
ఎత్తుకొండి వీని పొత్తునందండి.
చిట్టిచేతులచాపి చేరవచ్చేడు,
తియ్యండి, మామలూ దీవించుకొండి.



మూలం: ఆల్ఫాన్స్ డాడే

జరిగిన కథ

[మా నాన్నగారు—మస్యూ ఐసెట్టీ—లాంగ్వెడాక్‌లో పెద్ద సిల్కు వ్యాపారి. సొంత ఫ్యాక్టరీ ఒకటి వుండేది. నేను (చిన్నా) పుట్టినరోజు లగాయతూ మా కుటుంబాన్ని ఏదో ఒక ఆపద చుట్టు ముట్టేస్తూనే వుంది. చివరికి దేశంలో వచ్చిన విప్లవం మూలంగా మా నాన్నగారిస్థితి పూర్తిగా చితికి పోయింది. కొంతకాలానికి మా నాన్నగారు దివాలా తీసి మా ఫ్యాక్టరీని అమ్మేశారు. మేము మా స్వస్థలం విడిచిపెట్టి లయన్స్ పటణానికి వెళ్ళిపోవలసి వచ్చింది. ఆ తరువాత కొంతకాలానికి మా నాన్నగారు వ్యాపారంలో మళ్లా దెబ్బతిన్నారు. మా సంసారం రెండోసారి చితికి పోయింది ఉన్న నలుగురం విడిపోవలసి వచ్చింది. మా అమ్మని పుట్టింటికి పంపేశాం. వాక్ నిలయ్యన్స్‌లోని ఒకకొట్లో గుమాస్తాగా చేర్చారు మా నాన్న. తను సారా వుత్పత్తిదార్ల సంఘంతరఫున ఒక వుద్యోగం సంపాదించు కొన్నారు. నన్ను తనదగ్గరకు పంపితే బాతిబార్య విశ్వవిద్యాలయంలో 'అషర్' వుద్యోగం యిప్పిస్తానని మా నాన్నగారి స్నేహితుడైన 'రెక్టర్' జాబు రాశాడు. తక్షణం బయలుదేరి అక్కడకు వెళ్లాను. ఆయన సిఫార్సు మూలంగా సర్లాన్డ్ కాలేజీలో 'అషర్'గా చేరాను. మొదట్లో జూనియర్ తరగతిలో పని చేశాను. తరువాత కొంతకాలానికి నన్ను ఇంటర్‌మీడియెట్ క్లాసుకి మార్చారు.

7. 'అషర్' గిరీ.

ఇంటర్‌మీడియెట్ క్లాసులో చార్జి తీసుకొన్నాను.

ఆక్లాసులో దాదాపు ఏభైమంది దుక్కల్లాంటి పిల్లలుండేవాళ్లు. వాళ్లువయస్సులో పన్నెండు పధ్నాలుగుఏళ్ళకు మించకపోయినా, కొండల్లో పుట్టి పెరిగినవాళ్ళవటంచేత ఒక్కొక్కడూ ఒక్క చిన్న సైజు దున్నపోతులా వుండేవాడు. ఇలాంటి పశువుల్ని వాళ్ల తల్లితండ్రులు పాలిష్‌పట్టి పెద్దమనుషులుగా తయారుచేయించటంకోసం మా కాలేజికి తోలేవాళ్లు.

వాళ్ళూ, వాళ్ళవాలకమూ మహా కరుకుగా వుండేవి. మాట్లాడేభాషలోకూడా కొండజాతి బండ యాస కొట్టవచ్చినట్లు వినిపించేది. నాకు ఒక్కముక్కకూడా అర్థం అయ్యేదికాదు. వాళ్లు మాట్లాడుతుంటే నా చెవులకి కోళ్ళు కొక్కొరొయిలూ పోట్లాడు కొంటున్నంత కఠోరంగా వుండేది.

నన్ను చూడనైనా చూడకముందే వాళ్ళకి నామీద ఎందుకనో అవ్యాజమైన పగా, కసీ ఏర్పడ్డాయి. క్లాసులో అడుగుపెట్టీ పెట్టగానే నేను వాళ్ల పాలిటి 'నెంబర్ ఒన్' శత్రువునైనాను. మొదటి రోజునే వాళ్లు నామీద కత్తికట్టి యుద్ధం ప్రకటించారు. కావటానికి చిన్నపిల్లలే అయినా, నన్ను వాళ్లు నిజంగా నానాహింసా పెట్టారు! ఆ రోజులు అన్నీ గడిచి యిప్పటికి యిన్నిఏళ్ళు అయినా, యీ ముక్కలు రాస్తున్న యీ క్షణంలోకూడా వాళ్ళ మీది కోపంతో నా నరాల్లో రక్తం వుడికిపోతోంది.

బహుశః వాళ్ళు ఎవ్వరూ యీరోజున నన్ను గురించి తలుచుకోనైనా తలుచుకోకపోవచ్చు; అసలు జ్ఞాపకంకూడా వుండనేమో. పెరిగి పెద్దవాళ్లై ఏవేవో వుద్యోగాలు చేసుకొంటూవున్న ఆనాటి నా శిష్యులు, యివ్వాళ ఒకళ్లకొకళ్లు ఎక్కడైనా తారసిల్లితే, అలనాడు కాలేజీలో వాళ్లు గడిపిన ఆనందమయ

అనువాదం: [illegible] నరసింహమూర్తి

జీవితాన్ని స్ఫురణకు తెచ్చుకొంటూ, ఆమాటల సందర్భంలో నామాటా మననం చేసుకొంటే చేసుకొంటారు. నన్ను ఎంతగా ఏడ్పించిందీ వాళ్లల్లోవాళ్లు చెప్పుకు మరిసిపోతారు కాబోలు!

అవును; ఏడ్చాను! అనేకరాత్రులు పక్కలో పడుకొని పుబికిపుబికివస్తున్న వెక్కిళ్లు నన్ను ఏడిపించే ప్రబుద్ధులకి వినిపించకుండా వుండటంకోసం కప్పుకున్న దుప్పటిఅంచుల్ని నోటినిండా కుక్కుకుని మరీ ఏడ్చాను.

ఎటుచూసినా వైషమ్యమే ఎదురయ్యేచోట వూపిరిపీల్చుకు బ్రతకటమే మహాకష్టం. ఏ నిమిషాన ఎవరివల్ల ఏ అవమానం జరుగుతుందో, ఎవడిటోపీలో పడవలసివస్తుందోనని అహర్నిశలూ భయాందోళనలు పడుతుండేవాణ్ణి. నిద్రపోతున్నా, భోజనం చేస్తున్నా, ఒకటే ఆలోచన—వీళ్లు నన్ను యింకా ఎన్ని రకాల వడిపిస్తారోకదా అని!

లేదు—నే నింకా వందేళ్ళు బతికినా, ఆఖరి రోజుదాకాకూడా, నర్లానడీకాలేజీలో ఇంటర్మీడియెట్ గ్రూపుకి 'అపర్'గా పనిచేసిన ఆరోజుల్ని ఛస్తే మరిచిపోలేను.

ఐనా—అబద్ధాలు ఆడటం నాకు యిష్టంలేదు కనుక చెప్తున్నాను—జూనియర్ గ్రూపునుంచి ఇంటర్ గ్రూపుకి మారినందువల్ల నాకు ఒక్క మంచి మాత్రం జరిగింది: రోజుకి రెండుసార్లు వొచ్చేవ ప్రతిరోజూ విరామసమయాల్లో ఆ సీ 'లోత్సలంతు'ని చూచే అవకాశం లభించింది.

పిల్లల్ని ఆటలకి వదిలిపెట్టి నేను ఎదురుగుండా కనుపించే యింటి కిటికీవంక చూస్తూ నిలబడేవాణ్ణి. ఎప్పుడుచూసినా ఆమె అక్కడే కూర్చుని కుట్టుపని చేస్తుండేది కళ్లద్దాల ముసలిరాకాసి యీ అతిలోక సుందరిచేత అర్ధరాత్రివరకు కుట్టుపని చేయిస్తుండేది. కేవలం కుట్టుపని చేయించటంకోసమే ఆ రాకాసి, తల్లీ తండ్రీలేని యీ ముగ్ధమోహనమూర్తిని అనాధశరణాలయంనుంచి తీసుకువచ్చిందికాబోలు.

అపురూపంగా దొరికిన ఆ విరామసమయాల్లో, ఆమే నేనూ కళ్లతో మాట్లాడుకొనేవాళ్లం. ఒకళ్లు పడుతున్న బాధని రెండోవాళ్లు అర్థంచేసుకొని పరిస్పరం అనునయించుకొనేవాళ్లం.

అటువంటిమధురక్షణాలలో వియట్‌గారి కాళ్లం చెవులచప్పుడు ఎక్కడ వినవలసివస్తుందోనని భయపడుతుండేవాణ్ణి. నాప్రాణానికి వియట్‌లాగే, సీలోత్సలాతుకి ఆ కళ్లద్దాల రాకాసి! ఆ రాకాసి ఎక్కడ చూస్తుందోనన్నభయంతో ఆమె అరనిమిషమైనా గడవకముందే నామీదనుంచి తనచూపులను మరలించుకోవలసివచ్చేది.

ఆ స్నిగ్ధసుకుమారమూర్తి, ఆ కుసుమకోమలి, మధురలోచని—ఆమెసాన్నిధ్యాన్ని నేను కేవలమూ బెదురుచూపులతో తప్ప యితరవిధాల చేరలేకపోయినప్పటికీ, ఆమెను హృదయపూర్వకంగా ప్రేమించాను.

మరొక వ్యక్తినికూడా అంత గాఢంగాను ప్రేమించాను: అయితే ఆవ్యక్తి స్త్రీకాదు; పురుషుడు- పేరు 'ఎబ్బీ జెర్మేన్.'

ఎబ్బీ జెర్మేన్ మా కాలేజీలో ఫిలాసఫీ చెప్పే ప్రొఫెసరు. అదొకరకమైన కయ్యాళిమనిషి అని ఆయనకు పేరు పడింది. అంచేతనే కాబోలు, కాలేజీలో ప్రిన్సిపాలూ, వియట్‌గార్లతోసహా ఆయన అంటే అంతా హడిలిపోతుండేవారు ఆయన చాలా మితభాషి. కంఠస్వరం చాలా గంభీరంగా వుండేది. ఆజానుబాహుడు. మంచి రీవిగల మనిషి. చాలా రోజులవరకు దూరంనుంచి చూసి యీాయన మంచి అందగాడనుకొనేవాణ్ణి; కాని ఒకసారి దగ్గిరచూడటం జరిగింది. తీరాచూస్తే ముఖమంతటా స్ఫోటకం మచ్చలు!

కాలేజిభవనానికి ఆ కొసను దూరంగా వుండే ఒక గదిలో ఆయన ఒంటరిగా కాపురం వుంటుండేవాడు. ఆయన తమ్ముళ్లు యిద్దరు మా కాలేజిలో చదువుతుండేవాళ్లు. వాళ్లిద్దరూ తప్ప మరెవ్వరూ ఆయనగదికి వెళ్లేవారు కాదు. అర్ధరాత్రి చూసినా అపరాత్రిచూసినా ఆయన వుండే గది కిటికీలోనుంచి దీపకాంతి కనుపిస్తుండేది. ఇటీవల ఆయన ఏదో మహోత్తర వేదాంతగ్రంథరచనలో నిమగ్నుడై వున్నాడని కాలేజిలో చెప్పుకొంటుండేవారు

ఆయనతో పరిచయం కలుగకపూర్వంనుంచీ నాకు ఆయనపట్ల ఎందుకనో విపరీతమైన గౌరవభావం ఏర్పడింది. మేధాసంపత్తిసీ, మానసిక వికా

★ అన్నా - విన్నా ★

సాన్ని ప్రతిబింబించే ఆయన ముఖవర్ఛస్సు నన్ను ఎంతో ఆకర్షించింది అయినా — ఆయన్నిగురించి అందరూ చెప్పుకొనే కబుర్లు విని, ఆయనతో పరిచయం చేసుకోవటానికి మొదట్లో, సాహసించలేకపోయాను కాని తరువాత ఒకందుకు సాహసించి ఆయనతో ముఖాముఖ పరిచయం ఏర్పరచుకొన్నాను

ఆరోజుల్లో నేను వేదాంతజిజ్ఞాసలోపడి, వివిధ సిద్ధాంతాల పుట్టుపూర్వోత్తరాలు మధిస్తున్నాను అది అంత తేలిగ్గా అయ్యేపనికాదు

ఆ సందర్భంలో నాకు ఒకసారి 'కాన్‌డిలాక్' రాసిన పుస్తకంతో అవసరం వచ్చింది కాలేజి లైబ్రరీలోగాని, బయట పుస్తకాల షాపుల్లోగాని ఎక్కడా కాపీలు లేవు ఎబ్బీ జెర్మైన్‌గారివద్ద దాదాపు రెండువేలుదాకా పుస్తకా లున్నాయని ఆయన తమ్ముళ్ళద్వారా విన్నాను ఈ పుస్తకం ఆయనదగ్గర తప్పకుండా వుంటుందని తెలిసి, ఎలాగైతేనేం ధైర్యం చేసి ఒకరోజున ఆయనవుండే గది మెట్లు ఎక్కాను కాని తీరా తలుపుదగ్గరకు పోయేసరికిమాత్రం కాళ్లు వొణకటం మొదలుపెట్టాయి అయినా సరే—ధైర్యం చేసి తలుపుమీద రెండుసార్లు కొట్టాను

"రండి" లోపలనుంచి గంభీరమైన కంఠస్వరం వినిపించింది

ఎబ్బీ జెర్మైన్, ఎత్తు తక్కువ కుర్చీమీద కాళ్లు జాపుకుకూర్చుని చాలా లావైన పుస్తకం ఏదో ముందు వడేసుకు చదివేస్తున్నాడు. పళ్లసందున బిగబట్టివుంచిన పైపు గుడగుడమని చప్పుడు చేస్తోంది

"ఓ! నువ్వా? కులాసాయేనా? ఏపనిమీద వచ్చావ్?" అన్నాడు ఎబ్బీ జెర్మైన్, పుస్తకంలో పంక్తులవెంట పరిగెత్తుతున్న చూపుల్ని నావైపుకి తిప్పి

ఆయన్ని, ఆగదిని చూస్తూంటే నాకు నోట మాటరాలేదు అయినా ఎలాగో మాట పెకలించుకు చెప్పాను—నాకు యిలాగ 'కాన్‌డిలాక్' రాసిన గ్రంథం కావలసి వచ్చిందని

"కాన్‌డిలాక్? కాన్‌డిలాక్ చదువుతావా నువ్వు?" అంటూ చిన్న మందహాసం చేశాడు "చాలా గమ్మత్తుగావుంది. అంతకంటే మంచిపని ఒకటి చెప్తాను చెయ్యరాదూ! అక్కడ ఎదురుగుండా గోడమీద కనుపించే పైపుల్లో ఒకటి తీసుకుని యిలా వచ్చి నాతోపాటు కూర్చుని హాయిగా పొగతాగు కాన్‌డిలాక్ చదవటంకంటే యిది సర్వోత్కృష్టమైన పని"

నేను సిగ్గుపడుతూ పైపు కాల్చనన్నాను

"అయితే సరే! నీయిష్టం నీకు కావలసిన 'కాన్‌డిలాక్' ఆ ఎదురుగుండా కనిపించేవాటిలో ఎడంచేతివైపు మూడో షెల్ఫులోవుంటుంది పట్టుకెళ్లి పాడుచేశావంటేమాత్రం వూరుకోను, ముక్కుచెవులూ కోసేస్తాను!" అన్నాడు నవ్వుతూ

ఎడంచేతివైపు మూడో షెల్ఫులోనుంచి కాన్‌డిలాక్ తీసుకొని బయటకు వచ్చేద్దామని చూస్తున్నాను

"ఐతే నీకు వేదాంతంపిచ్చి పట్టుకొన్నదన్న మాట! దానిజోలికి వెళ్ళితే వెళ్లావుకాని అందులో ఒక్కముక్కఅయినా నమ్మేవ్ సుమా! నమ్మేవంటే ఎందుకూ పనికి రాకుండాపోతావ్ ఏముంది అందులో? పుక్కిటకబుర్లు తప్ప! ఫిలాసఫీప్రొఫెసర్నై నేను బోధించేదేమిటి? ఉత్తచెత్త! అంతకంటే నన్ను ఏ నక్షత్రవీక్షణశాఖ ఇన్‌స్పెక్టర్ జనరల్‌గానో, లేకపోతే ధూమశకటాల కంట్రోలరుగానో వేస్తే యింకా బాగుండేది ఏమిటో; — ఒక్కొక్కప్పుడు పొట్టకోసం అర్థంలేని పనులు ఎన్నో చేయవలసి వస్తుంటుంది ఆవిషయం నీకూ యీపాటికి బోధపడి వుంటుందనుకొంటాను అరె! అదేం? అలా దిగాలు పడతావెందుకు? అవును, ఆసంగతి నాకూ తెలుసు; పాపం ఆపిల్లలు ప్రాణాలు తోడేస్తున్నారు కదూ!"

ఎబ్బీ జెర్మైన్ కంఠం క్షణంసేపు మౌనంగా వుండిపోయింది నన్ను ఏడిపించేపిల్లలమీద ఆయనకు చాలా కోపం వచ్చినట్లుంది పైపులో నుసి విసురుగా దులిపాడు

నావైపు ఎబ్బీ జెర్మైన్ కనుపరచిన సానుభూతికి నా మనస్సు తట్టుకోలేకపోయింది భాష్పాకులితమైన నా నేత్రాలు ఆయనకంటపడటం యిష్టంలేక 'కాన్‌డిలాక్' గ్రంథరాజాన్ని ముఖానికి అడ్డంగా పెట్టుకు విప్పుకున్నాను

"అన్నట్లు నిన్ను ఒకమాట అడగడం మరచిపోయాను—భగవంతుడిమీద నమ్మకం వుందా నీకు? ఉండాలి తప్పకుండా వుండితీరాలి ఆయన్నే నమ్మి ఆయన్నే సదా ఆరాధిస్తుంటేతప్ప, జీవితంలో పైకి రాలేం కష్టభూయిష్టమైన యీ జీవితపథాన్ని సునాయాసంగా దాటేందుకు నాకు తెలిసినంతమట్టుకు మూడేమార్గసాధనా లున్నాయి' ఒకటి కర్మ, రెండు కృషీ; ధ్యానము మూడోది సేవ! అందులోనూ మట్టితో చేసిందీ పొట్టిదీ అయితే మరీ మంచిది ఇక పోతే వేదాంతులసంగతంటావా?—వాళ్ళల్లో ఒక్కళ్ళే నమ్మకు; ఒక్కడూ నీకు అక్కరకు రాడు ఏమిటిలా మాట్లాడుతున్నా వనుకొంటున్నావేమో? నేనేం మాట్లాడుతున్నానో స్పష్టంగా తెలిసే మాట్లాడుతున్నాను"

"లేదు ఫాదర్ మీరు చెప్పినదాంట్లో ప్రతి మాటా నేను నమ్ముతున్నాను"

"శభాష్ అయితే ఇక పోయిరా కూతురా,—నీ కెప్పుడు ఏ పుస్తకం కావలసివచ్చినా సరాసరి వచ్చి పట్టుకెళ్లు నన్ను అడగక్కర్లేదు నా గది తాళంచెవి ఎప్పుడూ తలుపుకే వుంటుంది నీకు యిష్టమైన వేదాంతులందరూ — అదుగో ఆ ఎడంచేతివైపు మూడో బీరువాలో మూడుమూరకు పడుకొన్నారు నీ కిష్ట

★ అన్నా-చిన్నా ★

వచ్చినవాణ్ణి లేపి, దుమ్ముదులిపి పట్టుకుపో...ఆఁ! ఆఁ! అదేమిటి, యీమాత్రానికేనా దణ్ణాలూ, ధన్యవాదాలూను? పోయిరా!"

మొదట చదువుకున్న పుస్తకం మళ్ళీ ముందుకు లాక్కుని చదువుకుపోతున్నాడు ఎబ్బీ జెర్మేన్. నేను గదివదిలి వచ్చేస్తుంటే నావంక చూడనైనా చూడలేదు.

ఆరోజునుంచీ ప్రపంచంలో పుట్టిగిట్టిన వేదాంతులందరూ నాకు అందుబాటులోకి వచ్చారు. నాకేపుస్తకం కావలసివచ్చినా సరాసరి ఫాదర్ జెర్మేన్ గదికి పోయి ఆయనతో చెప్పనైనా చెప్పకుండా తెచ్చేసుకొని, చదివి మళ్ళీ అక్కడే పెట్టేస్తుండేవాణ్ణి. సామాన్యంగా నేను ఆయనగదికి వెళ్ళేసమయమూ, ఆయన క్లాసురూములోవుండే సమయమూ ఒకటి అవుతుండేది. ఒక్కొక్కప్పుడు ఆయన గదిలోనే రాసుకొంటూనో, చదువుకొంటూనో లేకపోతే దీర్ఘంగా యోచిస్తూ అటూ యిటూ పచారుచేస్తూనో వుండేవాడు. ఎదురైనప్పుడు పలకరించకపోతే బాగుండదేమోనని అప్పుడప్పుడు దణ్ణం పెట్టేవాణ్ణి ఆయన అదికూడా అందుకొనేవాడు కాదు. నేనక్కడకు

వచ్చానన్న విషయమైనా ఆయన గమనించాడో లేదో కూడా బోధపడేది కాదు. సంవత్సరం మొత్తం మీద ఆయనా నేను మహా అయితే ఒక డజను మాటలు మాట్లాడుకొన్నామేమో! ఐతేనేం — మా యిద్దరిమధ్యా ఏర్పడ్డ ఆత్మీయత సామాన్యమైనది కాదనిమాత్రం నా అంతరాత్మకు తెలుసు.

రోజులు దొర్లిపోతున్నాయి: పెద్ద శెలవులు దగ్గరపడుతున్నాయి స్కూలు మూసేసేరోజు దగ్గర కొస్తున్నకొద్దీ పిల్లల్లో ఎక్కడలేని వుత్సాహమూ తాండవమాడుతోంది ఆఖరురోజు కార్యక్రమం కోసం అందరూ ఎదురుచూస్తున్నారు. పాటలు పాడే వాళ్లు, సంగీతవాయిద్యాలు వాయించేవాళ్లు ఎడతెరిపి లేకుండా రిహార్సల్సు చేస్తున్నారు. క్లాసుల్లో పాఠాలు చదవటంకాని, చెప్పటంకాని జరగటంలేదు. చదువుల కాదరబందీ లేనందువల్ల ఈ 'అవర్'మీద కసి తీర్చుకోవటానికి వాళ్ళకు మంచి అవకాశం దొరికింది. నన్ను ఎన్నివిధాల ఏడిపించగలరో అన్నివిధాలా ఏడిపించి వదిలిపెట్టారు.

ఎలాగైతేనేం ఆఖరురోజు వచ్చేసింది. ఇంటర్మీడియెట్ క్లాసుముందు వున్న ఆవరణలోనే బహుమతిప్రదానోత్సవానికి ఏర్పాట్లు జరిగాయి. పెద్ద పందిరి వేశారు. గోడలకి రంగురంగుల కాగితాలు అంటించారు. విద్యార్థుల తల్లిదండ్రులు, అప్పచెల్లెళ్లు అన్నతమ్ములు చాలామంది నాటి వుత్సవానికి వచ్చారు. పందిరికి ఒక చివరను ఎత్తుగా ఒక దిమ్మ కట్టారు. కాలేజీఅధికారులు ప్రొఫెసర్లు అంతా దానిమీద మహాఠీవిగా కూర్చున్నారు. వాళ్లల్లో ఎబ్బీ జెర్మేన్‌కూడా వున్నాడు. కాని ఆయన అందరిలా గొప్పగా కనిపించాలని పోజులు కొట్టలేదు. కుర్చీలో ఏటవాలుగా పడుకొని పక్కవాళ్ల సంభాషణలను పరధ్యాన్నంగా వింటున్నాడు.

దిమ్మకు దిగువ, ముందువరుసలో బ్యాండు వాయించే కుర్రాళ్లు కాచిపెట్టుకు కూర్చున్నారు. వాళ్ల వెనుకవరుసల్లో స్కూలుపిల్లలు కిక్కిరిసి వున్నారు. వీళ్ల వెనుక విద్యార్థుల తల్లిదండ్రులు, తోబుట్టువులు గుమిగూడారు. ఆలస్యంగా వచ్చే ఆడవాళ్లని కొందరు ప్రొఫెసర్లు చెయ్యిపట్టుకు నడిపించుకువచ్చి కుర్చీలో కూర్చోపెట్టుతున్నారు. వియట్‌గారి హడావుడి సరేసరి. సర్వాంతర్యామిలా ఎక్కడ చూసినా తానే అన్నట్లు తోకంచెవులు ఆడించుకొంటూ తిరుగుతున్నాడు.

బహుమతుల పంపకం ప్రారంభమైంది. అప్పటికే పందిరిలో వుడికిపోతోంది. ఎవరిముఖంచూసినా కందగడ్డలా ఎర్రగా కందిపోయింది. మొత్తం ముగ్గురు కాబోలు వుపన్యాసాలు యిచ్చారు. అందులో నేనొక్కటీ వినలేదు. నా దృష్టిఅంతా ఆవతల కిటికీమీద వుంది. సిలోత్సలాకీ అక్కడే కూర్చుని యథాప్రకారం ఏదో కుట్టుతునే వున్నది. అందరూ యింతగా వేడుకలూ వినోదాల్లో మునిగి తేలుతున్న సమయంలో కూడా ఆ కళ్లజోడు తాతాసి యీ మూలను వదిలిపెట్టలేదు కాబోలు!

బహుమతులు యివ్వటం ఐపోయింది. అంత వరకు స్తంభించిపోయినట్లున్న వాతావరణం ఒక్కసారిగా సడలింది పందిట్లో ఏమూల చూసినా చాలా సందడిగా వుంది. విద్యార్థులందరూ తమతమ తల్లిదండ్రుల్ని వెతుక్కొంటూ తిరుగుతున్నారు. ఒకళ్లకొకళ్లు కనిపించగానే గట్టిగా కౌగలించుకొని ఆనంద బాష్పాలు కారుస్తున్నారు.

ఆ అందమైన ఆడవాళ్లు, భారీమైన మగవాళ్లూ కోచీలలో ఎక్కిపోతూవుంటే యీ 'డింభకుడు' ఒంటరిగా దూరాన వున్న చెట్టునీడను నిల్చుని చూస్తూ వుండిపోయాడు.

జనం క్రమంగా పలచబడుతున్నారు. గేటు దగ్గర నిల్చున్న ప్రిన్సిపాలూ, వియట్‌గార్లు వెళ్లిపోతున్న పిల్లలకీ, వాళ్ల తల్లిదండ్రులకీ వీడ్కోలు చెపుతున్నారు.

ఇళ్ళకు వెళ్లిపోతున్న పిల్లల్లో కొందరు ప్రభుత్వ మొహారులు చెక్కివున్న కోచీలలో ఎక్కారు. అలాంటి గొప్పవారి పిల్లలు యీ శెలవులలో ఎటువంటి గొప్పగొప్ప యిళ్లల్లో ఎంత భోగలాలసమైన జీవితం గడుపుతారో వూహించాను. సాదా అద్దె బళ్లల్లో ఎక్కిన విద్యార్థులూ వున్నారు. వీళ్లంతా పల్లెల్లో పొలాల్లో ఎంత స్వేచ్ఛగా తిరుగుతూ ఎంత హాయిగా ఎంత నిరాడంబరంగా కాలం గడిపేస్తారో — అదీ వూహించాను.

నిజంగా నా కాక్షణంలో వీళ్లంతా ఎంత అదృష్టవంతులులా అనిపించింది! వాళ్లలాగా నేను కూడా ఎక్కడికైనా పోగలిగితే ఎంత బాగుండును...

(ఇంకా వుంది)

తోడుదొంగలు

1 రంగము

[శంకరం, కృష్ణవేణి, చెల్లాయి]

కృ: తమ్ముడూ! ఇదిగో! సినిమాపాటల పుస్తకం! (అని పుస్తకం చూపిస్తూ మురిపుగా గుండెలకు అదుముకుంటుంది)

శం: ఏదీ! ఏదీ! చూపించూ! ఎక్కడ తెచ్చావక్కా!

కృ: ఎక్కడో ఒక చోట తెచ్చాను.

శం: ఎక్కడ తెచ్చావు? కొన్నావా?

కృ: కొనడానికి డబ్బెక్కడిదీ!

శం: అయితే పుస్తకం ఎక్కడిదీ!

కృ: నిన్న సీత నావద్ద ఉన్నదియిస్తానని చెప్పింది గాదూ. చెల్లాయిని పంపి తెప్పించాను.

శం: అయితే పాటలు అన్నీ ఉన్నాయా?

కృ: అన్నీ ఉన్నాయి.

శం: 'నందామయా గురుడ నందామయా, ఉన్నదా. 'శివ శివ మూర్తివి గణనాథా' ఉన్నదా?

కృ: ఆ అన్నీ ఉన్నాయి. చక్రపాణిలో జోలపాటగూడా ఉన్నది.

శం: సీతకు ఈ పుస్తకం ఎక్కడి దక్కా?

కృ: వాళ్ల పెద్దక్కయ్య పుస్తకంట.

శం: అయితే ఆపుస్తకం తీస్తే వాళ్లక్కయ్య కొట్టదూ?

కృ: కొట్టుతుందిట. అందుకే చూడకుండా ఇచ్చింది. నన్ను దబ్బు దబ్బున వ్రాసుకొని యిమ్మన్నది.

శం: అయితే తొందరగా వ్రాసుకుందామా?

కృ: వ్రాసుకుందాం గాని ఉత్తకాగితాల పుస్తకమేదీ?

శం: నా నోట్సుపుస్తకం తేనా?

కృ: వద్దు. క్లాసుపుస్తకాలమీద వ్రాస్తే మాష్టారు కొట్టుతాడు.

శం: అయితే ఏంచేద్దాము?

కృ: అమ్మ పాటలపుస్తకం ఉన్నది. దాని నిండా బోలెడు వట్టి కాగితాలున్నాయి.

శం: అమ్మమాత్రం కొట్టదూ?

కృ: కొట్టదులే అది పాటలు వ్రాసుకునే పుస్తకమేగా!

కనుపర్తి వరలక్ష్మమ్మ

శం: కలమో?

కృ: నాన్నకలం తీసుకురా!

శం: అమ్మో! (గుండెమీద చెయ్యి పెట్టుకొని భయం ప్రకటిస్తూ) నేను తీసుకురాను. నాన్న కొట్టుతారు.

కృ: కొట్టరులే. ఇవ్వాళ ఆదివారం కాదూ! నాన్నగారి కలం కోటుజేబులోనే ఉంటుంది. నెమ్మదిగా వెళ్లి తీసుకురా?

శం: గదిలో నాన్న లేరూ?

కృ: లేరుగా. నాన్న వరండాలో పేకాడుతున్నారుగాదూ. గదిలోకి వెళ్లి కలం తీసుకురా పాటలు వ్రాసి మళ్లీ జేబులో పెట్టేద్దాం.

శం: నాన్నకలం ముట్టుకోడానికి నాకు భయంగా ఉన్నదక్కా!

కృ: భయం ఎందుకు? మనం కలం ఎక్కడికైనా ఎత్తుకుపోతున్నామా? ఎవరికైనా ఇచ్చేస్తున్నామా. వ్రాసి మళ్లీ అక్కడే జాగ్రత్తగా పెట్టేస్తాంగా.

శం: అయితే నీవు పుస్తకం తెస్తావా?

కృ: తెస్తాను.

శం: సరే నేను కలంతెస్తాను. అమ్మ పురాణం విని వచ్చేలోగా వ్రాసిపెట్టేద్దాం.

(ఇద్దరు చెరి ఒకవైపునా వెళ్లి ఒకరు పుస్తకము ఒకరు కలమూ తెస్తారు)

శం: (కలంచూపిస్తూ) అక్కా నీవు వ్రాస్తావా? నేనువ్రాయనా?

కృ: నీ పాటలు నీవు వ్రాసుకో. నా పాటలు నేను వ్రాసుకుంటాను సరేనా?

శం: సరే.

(కృ: చెల్లాయిని బుజ్జగిస్తూ)

శం: చెల్లాయి అమ్మతో నాన్నతో చెప్పవుగాదూ!

చె: చెప్పను. నన్నుగూడా వ్రాయనియ్యాలి.

కృ: (నవ్వుతూ) నీకు వ్రాయడం రాదుగా ఎట్లా వ్రాస్తావు?

చె: అఆలు రాయడం వచ్చుగా!

కృ: అచ్చే అ, ఆ, ఇ గాదమ్మా మంచి మంచి పాటలు సినిమాలో పాడుతారే అవి వ్రాసుకోవాలి. అ, ఆ, ఇ వ్రాస్తే అమ్మ కొట్టుతుంది. తమ్ముడూ, చెల్లాయి మనం చెప్పినట్టు వింటుంది. సరే డాబామీదకు వెళ్లి వ్రాసుకుందాంరండి.

రంగము 2

[తల్లి, తండ్రి]

తం: ఇదిగో ఇట్లారా! ఏమి చేస్తున్నావు!

త: (వచ్చి) ఎందుకూ?

తం: ఇదిగో చూడు ఈ ఫౌంటెన్ పెన్ ఎట్లా తగలేశాడో! ఈ కాగితం మీద ఇన్షల్ చేదామంటే రెండక్షరాలు పడటంలేదు. అసలు పెద్దవాళ్లే ఒకరి కలంతో ఒకరు వ్రాస్తే కలాలు పాడైపోతాయి. ఇంక ఈ చిన్నకుంక వ్రాస్తే కలం బాగా ఉంటుందా! ఏడీ శంకిగాడు? వీడికి మరీ అల్లరితనం బలిసిపోతున్నది. నా కాగితాలు కలాలు ముట్టుకోవద్దని వీడికి ఎన్నిసార్లు చెప్పాను.

త: వాడికేం తెలుసు వెర్రివెధవ. అన్నిటికీ ఉన్నది మా కృష్ణవేణమ్మ తల్లి. గుట్టుచక్కంగా ఏదో ఒకటి రేపెట్టి వాడిచేత చేయించి వాడిని తిట్లుతినిపించి తాను చల్లంగా తప్పుకుంటుంది. అదేమంటే మా అమ్మ పేరు పెట్టానని దానిని చూస్తే నీకు గిట్టదంటారు. నా పూజపాట పుస్తకమంతా పాటలు వ్రాసి ఎట్లా తగలేసిందో చూడండి! దానివన్నీ ఇటువంటి పనులే.

తం: చాల్లే ఊరుకో. మీ నాయన పేరు పెట్టుకున్నాను గదా అని వాడిమీద యీగవాలనీయవు. నీ సంగతి నాకు తెలియదూ. వాడు చేసే వన్నీ వెధవపనులే. అన్నిటికీ వా డెరగడంటూ వెనకేసుకొచ్చి వాడిని మరీ మరీ మీరబెట్టుతున్నావు. నీ మూలంగా వాడు ఎందుకూ కొఱగానివాడుగా అయిపోతున్నాడు.

త: మీ రేమన్నా చెప్పండి. అది రేపెట్టింది వాడు ఒక్క పనీ చేయడు. అసలు రెండో క్లాసు చదువుతున్న సన్నాసి కలంతో వ్రాయడం వాడికేంవచ్చు! అదే వ్రాసిఉండాలె. శాశ్వతంగా ఉంటుంది గదా అని చక్కగా బైండు పుస్తకం కొని పూజపాటలు, అష్టోత్తరాలు స్తోత్రాలు ఇవీ అవీ వ్రాసి అట్టిపెట్టుకుంటే దాని నిండా సినిమా పాటలు వ్రాసి తగలేసింది.

తం: సినిమాపాటలా? అయితే యింకా సందేహ మెందుకూ? శంకరంగాడే వ్రాసిఉండాలె. వాడు సందామయాగురుడ సందాను మా అంటూ రోజూ సినిమాపాటలు పాడుతుంటే నేను వింటుండలే. వాడే వ్రాసిఉండాలె.

త అదేమంటే మీరు వాడిమీదికి ఒంటికాలిమీద పోతారు. దానిలో వ్రాసినపాట అదేం కాదు. మీ రేమన్నా చెప్పండి అది మీ ముద్దుల కూతురిపనే.

తం: నేను నమ్మను అది నన్ను అడగకుండా నా కలం ఎన్నటికీ ముట్టుకోదు. ఇది నీ కొడుకు చేసిన పనే.

త మీ రట్లాగే అన్యాయంగా వాడివంటారుగాని నిజం చెప్పండి.



★ తోడు దొంగలు ★

అది పెద్దదా? వాడు పెద్దవాడా?

తం: నీవో తెలివితక్కువ ముఖానివి. అల్లరితనానికి చిన్నేమిటి పెద్దేమిటి? అసలు పెద్దవాళ్లకంటె చిన్నవాళ్లకే చిలిపితనం జాస్తి. అయినా మనవాదనెందుకు? వాళ్ళనే పిలిచి కనుక్కుంటే నిజం తేలిపోతుందిగా. అమ్మా! కృష్ణవేణీ ఇట్లా రామ్మా! (అనిపిలుస్తాడు)

త: నాయనా ఉమాశంకరం! చెల్లాయి నీవు ఇట్లా రండి.

[కృష్ణవేణీ శంకరం చెల్లాయి వస్తారు. కృష్ణవేణి వాళ్ల నాన్న వద్దకుపోయి నిలబడుతుంది. శంకరం వాళ్ల అమ్మపక్కన వచ్చి నిలుచుంటాడు నడుంగా చెల్లాయి నిలబడుతుంది. కృష్ణవేణీ శంకరం ఇద్దరూ ఏడ్పుముఖాలతో ఉంటారు- భయంచేత గుండె లదురుతూంటాయి - చెల్లాయి అమాయకంగా నిలబడి చూస్తుంటుంది]

తండ్రి: (ఉరిమిచూస్తూ) ఒరేయి యిట్లా రా! నాకలం ఎందుకు తీశావో చెప్పు?

శం: (భయంతో వణుకుతూ) నే...నే...తియ లేదు నాన్నా!

తం: (పిల్లవాణ్ణి దగ్గరకు లాక్కొని) అదిగో విన్నారా! వాడెందుకు తీస్తాడు? కృష్ణవేణీ నా బైండు పుస్తకమంతా ఛడాబడా వ్రాసి ఎందుకు పాడుచేశావో చెప్పు. పాడు సినీమాపాటలు వ్రాయడానికేనా ఆ పుస్తకం?

కృ: ఆఁ ఆఁ నే...నే వ్రాయలేదమ్మా!

తం! నే చెప్పలా అదెందుకు తీస్తుంది. అది పిడివనే.

త: పసినన్నాసివాడిననబోకండి. వాడేమి వ్రాయగలననితీస్తాడు! అది కృష్ణవేణివనే.

తం: చిన్ననన్నాసి అదేమి వ్రాయగలదు? అయినా దీని నడుగుదాం. (చెల్లాయిని దగ్గరకు తీసుకొని) అమ్మడూ నిజం చెప్పు. నా కలం ఎవరు తీశారు?

చె: ఊఁ ఊఁ చెప్పను.

తం: భయంలేదమ్మా చెప్పు.

చె: మరే అన్న...

తం: అదిగో విన్నావా?

త: వింటూనేఉన్నా అక్క తీయమంటే తీశాడుకాబోలు అంతేనా చెల్లాయి. నిజం చెప్పు.

చె: అక్కాయే...

త: అదిగో విన్నారా!

తం: చాల్లే మొదట చెప్పించే నిజం. పిడివనే యిది. (పండ్లు కొరుకుతూ) పిడిపీపు చిట్లగొట్టాలె.

త: సరే బాగుంది పసినన్నాసి వాడిననబోకండి. వాడు మీ కలం ముట్టుకొని ఉండడు దానిపనే అది. అదిగో బుంగమూతిపెట్టుకొని బెల్లం కొట్టిన రాయిలాగా మాట్లాడకుండా ఎట్లా నిలబడ్డదో చూడండి. సిరాచుక్కలు తుడుపులు గీతలు పుస్తకమంతా ధ్వంసంచేసింది. రెండు చెంపలూ వాయిస్తే సరి.

తం· (కృష్ణవేణిని దగ్గరకు లాక్కొని) దానిజోలికిపోతే నే నూరుకోను. కావలిస్తే నీకింకో బైండు పుస్తకం కొనుక్కొచ్చి పారవేస్తా దానిమీద వ్రాసుకో

త: అయితే దానితోబాటు ఇంకోకలంగూడా కొనుక్కొచ్చుకోండి. వాడినననెందుకూ?

తం: ఏడిసినట్టే ఉంది తెలివి! బైండుపుస్తకం అరణాలు. కలం పాతికరూపాయలు తెలుసా!

త: అయినా కలమంతా చెడిపోలేదుగా! ఒక్కసారీ వేయిందుకొంటే సరిపోతుందిగా. అదీ అరణాలేగా.

తం: అఘోరించినట్టే ఉంది సలహా. అరణాలసారీ వేయడాని కిది పద్నాలగణాలకల మనుకున్నావా? ఇరవై అయిదురూపాయలకలం ఇది. దీని నిబ్బుకూడా నాలుగైదురూపాయలకు తక్కువ ఉండదు. అయినా వాడిని నీవిట్లా వెనుకేసుకొస్తే వాడెందుకూ కొఱగాకుండా పోతాడు. మీనాయనగారు మన్నుబుగిరీ చేశారని మురిసిమురిసి ముద్దుముద్దుగా కొడుక్కు పేరు పెట్టుకున్నావు. వీడు జవాన్‌గిరీకన్నా పనికిరాడు.

త: అపశకునాలు పలకబోకండి నవ్విననాపచేనే పండుతుంది. పరాయియింటికి పోవలసినపిల్లగదా దాన్నిమాత్రం మీరవెట్టవచ్చా! అయినాచూస్తాముగా మీఅమ్మాయి ఏకలెక్టరు భార్య అవుతుందో.

తం: ఏమిటి చూసేది? అఁ కలెక్టరుభార్యే అవుతుంది. దర్జాగా అవుతుంది. (శేఖరం ప్రవేశిస్తాడు)

శే: ఏమిటిబావా! దర్జాగా అవుతుందంటున్నావు?

తం మా అమ్మాయి ఐ. సి. ఎస్. ఆఫీసరు భార్య అవడంరా.

శే: (ఎగతాళిగా నవ్వుతూ) అవునులే బావా నీకేమి సామం

తుడిచి. ఆ ఐ. సి. యస్ నాకైనా. చెప్పిస్తే మీ అమ్మాయి వరించ డానికైనా నేను పనికి వస్తాను.

తం: ఆ ఛోరా. సినిమాటలూ నీవూను. నీకటరా మా పిల్ల నిచ్చేది? ఆ కట్టుకున్న దాన్ని పోషించు కుంటే చాలు.

శే: బాబూ వద్దులే ఈ గయ్యాళితో నే వేగ లేను. ఇంతకు ఏమిటి కమామిష్. ఇద్దరూ చెరిఒక బిడ్డను దగ్గిర తీసుకున్నారు. నడుమ చిన్న దాన్ని నిలబెట్టారు. ఏదో పెద్ద కేసు నడుస్తూ ఉన్నట్టున్న దే.

తం: ఈ శంకరంగాడు నా పాతిక రూపాయలకలం తగలేశాడురా.

త: ఇది నా పూజపాటల పుస్తకం ధ్వంసం చేసింది.

శే: అయితే (బావవంక వేలు చూపిస్తూ) నీ కలంతో (అక్కవంక వేలుచూపిస్తూ) నీ పుస్తకంమీద వ్రాసి, (శంకరం కృష్ణవేణీ లిద్దర్నీ చేతితో చూపుతూ) ఈ యిద్దరూ కలము పుస్తకమూ రెండూ ధ్వంసం చేశారన్నమాట. అయితే ఈ కేసు వీళ్లవల్ల బుజావు కాదు. ఏ కేసుకైనా అప్రూవరుండాలె. ఇదిగో దీనినందుకు తీసుకుందాము. (అని చెల్లాయిని దగ్గిరకు లాక్కొని ఒళ్లో కూర్చోపెట్టుకొని) చెల్లాయి నీవు చెప్పమ్మా! నీకు మంచి తాయిల్లా పెట్టుతా. నిజం చెప్పు. నాన్న కలం ఎవరు తీశారు?

చె: ఊఁ నేను చెప్పను. (అని అంటూ అన్నవంక చూస్తుంది)

శే: భయంలేదు చెప్పు. వాళ్లకు ఏమీ చెప్పను. నీకే పెద్ద బిస్కట్లు కొల్లమిస్తా.

చె: (తలవంచుకొని) అన్నయ్య.

తం: అదిగో వింటున్నావా! ఇందాకటినుంచీ కొడుకును వెను కేసుకొచ్చి మహా వాదిస్తూ ఉంటివే.

శే: సరే నిజం చెప్పావు మంచి దానివి. పుస్తకం ఎవరు తీశారు చెప్పూ?

చె: ఊఁహూఁ చెప్పను అక్క కొట్టుతుంది (అంటూ అక్కవంక చూస్తుంది.)

శే: ఊఁ చెప్పేశేయ్. అక్క కొట్టితే నేను మళ్లీ కొట్టుతాగా నిజం చెప్పూ నీ రెండు చేతులా పిప్పరమెంట్లు పెడ్తాను

చె: (తలవంచుకొని) అక్కయ్య.

త: అదిగో వింటున్నారా! దాని మద్దతులేంది ఏదీ జరగదు.

శే: అయితే పుస్తకంలో ఎవరు వ్రాశారు?

చె: అన్నయ్య! అక్కయ్య!

శే: వీళ్ళ తస్సదియ్యా! ఇద్దరూ వ్రాశారు?

చె: ఊఁ ముందేమో అక్క వ్రాసింది. తర్వాత అన్న వ్రాశాడు.

శే: అయితే సినిమా పుస్తకం ఎక్కడిదే?

చె: సినిమా పుస్తకమా! అక్కయ్య తెమ్మంటే సీతగారి యింటికి పోయి నేను తెచ్చానుగా.

శే: అక్కయ్యా! బావా! విన్నారా వీళ్లుముగ్గురూ తోడుదొంగలే.

(తల్లి తండ్రి రిచ్చబోయి చూస్తారు. శంకరం తల్లి పమిట ముఖానికి అడ్డపెట్టుకుంటాడు. కృష్ణవేణి తండ్రి కూర్చున్న కుర్చీ చాటుకుపోతుంది. చెల్లాయి శేఖరం చొక్కాలో తలదూరుస్తుంది.)

తం: వీళ్లను గట్టిగా శిక్షించాలి. మరీ రౌడీలైపోతున్నారు.

శే: ఏమి శిక్ష. విధిస్తారు మంచి మీగడపెరుగు పోసి బొజ్జనిండా బువ్వపెట్టండి. అసలు ఉద్రేకంతో ఆవేశంతో చేసేపనికి శిక్ష లేదు. ఈ నిందితులు దేశవ్యాప్తమైన సినిమాపాటలు వ్రాసుకుందామనే ఉత్సాహంతో ఉద్వేగంతో కలము పుస్తకము తీసుకున్నారు కనుక వీళ్లు శిక్షార్హులు కారు. కనుక నేరస్థులను నిర్దోషుల క్రింద లెక్కకట్టి క్షమించి విడువవలెను. అప్రూవరు శిక్షాపాత్రుడు కాడు గనుక చెల్లాయికి యిస్తామన్నవన్నీ తప్పక తెచ్చి యివ్వవలెను.

తం: సరేలేరా! నీ హాస్యాలు నీవూను పాతికరూపాయల కలం పాడైపోయేను.

శే: ఓస్. ఈ భాగ్యానికే ఇంతగొడవ చేస్తున్నావే బావా! మా ఆవిడ నా నూరురూపాయల రిస్టువాచీ పిల్లవాడు ఆడుకోడానికి ఇమ్మని ఏడ్చాడని ఇచ్చి ఊరుకుంది. వాడు దబీమని క్రింద పడ వేశాడు. ఇంకేముంది నూరురూపాయల గడియారమూ మసి. అంతే మంచి పిల్లలుగల యింట్లో అన్నీ చెక్కుచెదరకుండా ఉంటాయా? అని ఎదురొక్కన్నది.

తం: మీ ఇంట్లోనూ ఇంతేనా?

శే: మీ ఇంట్లోనూ, మా యింట్లోనూ పిల్లలున్న అందరి ఇళ్ళ లోనూ ఇంతే. ఇంతకూ ఆ సినిమా పాటలు వ్రాసుకోడానికి వాళ్ళెంత తిప్పలుపడ్డారు. వాళ్ళ తప్పేముంది? నిజమైతే ఆ సినిమావాళ్ళ మీద వ్యాజ్యమేసినాటే తేవాలె

తోడు దొంగలు

తం: ఏమిరోయి మాట మాటలోనూ న్యాయశాస్త్ర ప్రావీణ్యమంతా గుప్పించేస్తున్నావు. ప్రముఖ లాయరయ్యేట్టున్నావే.

శే: నీ ఆశీర్వచనంవల్ల అంతవాడినే అయితే నీ నోటినిండా కలకండ కుక్కేస్తాను. ఆఫీసులో ఒక్కక్షణం కూడా లేక కునికిపాట్లొస్తున్నాయి.

తం: సరేలే పదండి భోజనాలు చేద్దాం. (భార్యవంక చూచి) ఏం నుంచున్నావు! వెళ్ళి వడ్డన సాగించు ఆలస్యమైంది. అందరం ఒకేమాటు భోజనం చేద్దాం నీకంచం కూడా పెట్టుకో. ★

భార్యాభర్తలు

(౩౮-వ పేజీ తరువాయి)

కాకా ఎందుకు – ఇప్పుడే ఆపని నీవు చేయవచ్చు (ఆర్చిడ్ "ఆదర్శ ఆరోగ్యవనిత" అనే మాటలు అలంకారపతాక తీసి యిద్దరకు చూపుతుంది)

సన్. శభాష్! చాంగ్! ఇప్పుడే మనం (ఆమెతో) అభినందనాలమ్మ

ఆర్చిడ్: చాంగ్ అన్నా! ఇప్పుడన్నా ఆమె సమర్థురాలని అంగీకరిస్తావా?

చాంగ్: (సంతోషంతో) ఇలా జరుగుతుందని ఎప్పుడూ అనుకోనే అనుకోలేదమ్మా

ఆర్చిడ్: నీవు నమ్మని విషయాలెన్నో ఉన్నవి. అక్క పూర్వపు అక్క కాదు. పాత పద్ధతులతో ఆమెను చూడకు. ఆమె చాల బాగా చదువుతున్నది. ఇప్పుడామె గృహపరిశ్రమల సంఘంలో కూడా నిపుణంగా పనిచేస్తున్నది. ఆమె పనికి పడి ఉందనడానికి నీకేమి అధికారముంది?

చాంగ్ (భార్యతో) నిజంగా నీవు అంత బాగా చదువుతున్నావా? గృహపరిశ్రమల జట్టులో ఎప్పుడు చేరావు నాకు ఈసంగతి ఎప్పుడూ చెప్పలేదే!

భార్య. నేను చెప్పలేదా మీకు?

చాంగ్: ఆఁ ఆఁ – వినలేదనే అనుకుంటాను.

ఆర్చిడ్ ఆఁ ఆఁ నీవెందుకు వింటావు అదే నీతో వచ్చిన చిక్కు. అక్క ఏది చెప్పినా నీవు వినవు.

చాంగ్. నిజమే – నాదే లోపం. నామీద కోపం పోయిందా?

సన్ అదీ పద్ధతి – నీవు తప్పు చేస్తే ఒప్పుకో. శ్రామికవర్గంలో నిజమైన సభ్యుని యొక్క గొప్ప అదొక్కటే

ఆర్చిడ్ అక్కా!—చాంగ్ అన్న వంక చూడు (చాంగ్‌తో) అన్నా! చాంగ్!! ఆమెకు క్షమాపణ చెప్పబోతావా లేదా?

భార్య: ఆర్చిడ్! నీవు బొత్తిగా హద్దు మీరిపోతున్నావు

సన్: నీకో మంచిమాట చెప్తానమ్మా

ఆర్చిడ్: ఏమిటది?

సన్: చాంగ్‌ను టెక్నికల్ ట్రయినింగుకు పంపుతున్నారు

భార్య: ఆఁ నిజంగా అది సంతోషించదగ్గవిషయమే (చాంగ్‌తో) మీరెప్పుడు వెళ్తారు

చాంగ్ రేపే

భార్య: (సన్‌తో) రేపే! ఆయన అక్కడ ఎన్నాళ్ళుండాలనో?

సన్. ఆయననే అడుగు.

చాంగ్ అప్పుడు అక్కడనే ఉండాలి రేపు పదింటికల్లా స్టేషనుకు హాజరు కావాలి

భార్య ఐతే నిన్న మీకోటు పూర్తి చేయడం మంచిదే అయింది

ఆర్చిడ్: అక్కా – దాన్ని తీసి చాంగ్‌కు చూపించు (భార్య కోటు చాంగ్‌కు యిస్తుంది. కోటు తొడుక్కొని చూస్తాడు)

భార్య సరిపోయిందా లేదా? బాగున్నదా?

ఆర్చిడ్: అక్క ఏపనిచేసినా చక్కగా ఉంటుంది

సన్ (ఆశ్చర్యంతో) చాలా బాగున్నదమ్మా. అక్క చేసే పనులగూర్చి నీకెప్పుడైనా ఇకనైనా యద్దీనా చేయకుంటావా?

చాంగ్. (కోటు తొడుక్కుంటాడు) చక్కగా అంటుకుపోయినట్లున్నది ఇంత వేగంగా ఎట్లా పూర్తిచేశావు

భా. మీరు ఫ్యాక్టరీకివెళ్ళినప్పుడే ఇట్లాంటి పనులు చేస్తుంటాను. మీరువెళ్ళి శ్రద్ధగా చదువుకోండి ఆదర్శవిద్యార్థిగా మెలగండి ఇంటివిషయం నేను జాగ్రత్తపడతాను ఏ విషయాన్ని గురించీ ఆందోళన చెందవద్దు.

చాంగ్: నీకు యింట్లో ఎంతో బండ చాకిరి ఉన్నదే, నీవు చదువు సాగుతుందా?

భార్య: మరేమీ భయంలేదు కొంచెం శ్రమ పడుకోండి. అయితేనేమి? నేను త్వరగా చదువుచేర్పే తరగతులలో చేరబోతున్నా. దాన్ని రేపే ప్రారంభిస్తారు

ఆర్చిడ్ చాంగ్ అన్నా! ఇంటి విషయాలు గూర్చి నీవేమీ ఆందోళన చెందవద్దు. శాంతంగా [illegible] అక్కకు తోడుగా ఉంటాను నీవు మాత్రం అక్కను తిరస్కారభావంతో చూడకుండా ఉంటే [illegible] సాక్షిగా సాగిపోతాయి

చాంగ్ నేను ట్రయినింగ్‌కు వెళ్ళినప్పుడు మీరు అప్పుడప్పుడు ఆమెను చూస్తూ ఉంటారని అనుకోంటా

సన్ ఓ – తప్పక

చాంగ్ నేను తిరిగి వచ్చినతర్వాత ఆమెకు తప్పకుండా...

సన్ (అందుకొని) తప్పకుండా ఆమెకు ఎంతైనా సాయం చేస్తావు (నాల్గింటా నవ్వుతారు)

చాంగ్ (అకస్మికంగా ఏమో గుర్తుకు తెచ్చుకొని) నీవు క్రిందటిసారి కొనుక్కోని ఉన్న నోటుపుస్తకం యివ్వటం మరచిపోయాను. (అని పుస్తకం యిస్తాడు) నా కిచ్చిన పని ముందుగా ముగించినందుకు మన ఫ్యాక్టరీ వారు యీ పుస్తకం బహుమతి యిచ్చింది నీవు దాన్ని ఉపయోగించుకో నీవు ఆదర్శవిద్యార్థినివి కావాలని నా ఆశ

భార్య: ట్రయినింగ్ తరగతికి వెళ్ళుతున్నారుగా మీరు అవసరమౌతుంది అట్టే పెట్టుకోండి.

చాంగ్: అక్కరలేదు నీవే ఉంచుకో.

సన్ ఇద్దరూ కలిసి మెలిసి ఒద్దికగా ఉండటం అంటే యిదే ఇదంతా చూస్తే మీరు ఆదర్శదంపతులుగా కనిపిస్తున్నారు. అక్కను ఆదర్శగృహిణిగా ఎన్నుకోవడం మా కెంతో ఆనందంగా ఉన్నది బాల్యమిత్రుడైన చాంగ్‌కు మంచి సీజన్లో యిద్దాము. బజారుకెళ్ళి విందుకు మంచి కొలకల వస్తువులు తెస్తాను.

భార్య: ఎందుకు సన్ – నీవు వెళ్ళక్కరలేదు అన్నీ యింట్లోనే ఉన్నాయి.

సన్: ఐతే ద్రాక్షరసం నా వంతు. (అలమరనుండి ఒక సీసా బయటికి తీసుకుంటాడు.)

చాంగ్. నేను కూడా నేను వెళ్తాను.

ఆర్చిడ్: చాంగ్ అన్నా! సన్ను వెళ్ళనియ్యి (సన్ వెళ్తాడు ఆర్చిడ్ అతన్ని పిలుస్తూ) అన్నా! అన్నా!! ఉండు, నేనూ వస్తాను

భార్య ఆర్చిడ్ నీవు త్వరగా తిరిగిరా.

ఆర్చిడ్: ఎంతో సేపుండను గా. (ఆర్చిడ్ వెళ్ళిపోతుంది)

[చాంగ్, అతని భార్య ఒకరి నొకరు చూస్తూ మెదలకుండా ఉంటారు.]

చాంగ్ : మనం వంటపనికి పూనుకుందాం పద.

భార్య : ఆ పని నేను చేస్తాను. మీరు విశ్రాంతి తీసుకోండి

[ఆమె కూరలు తరుగుతుంటే అతడు ఆమెను చూస్తూంటాడు ఏదైనా పనిచేయాలని అనుకొంటాడు. చీపురు తీసికొని నేల ఊడుస్తుంటాడు.]

భార్య : (టేబుల్ శుభ్రం చేస్తుంది డిజయిన్ డ్రాయింగు తీసి అతనికి చూపి) ఈ కాగితాన్ని ఏమి చేయమంటారు?

చాంగ్ (డ్రాయరులో ఉంచు- ఉంచు తాపుకదూ? (పనివాడు ఏడుస్తుంటాడు చాంగ్ వాడివద్దకు పరుగెత్తుతాడు) అః బాబు! మేలుకొన్నావా? నాన్న ఎత్తుకుంటాడు గా నిన్ను - (సవుదాయిస్తూ బిడ్డను ఎత్తుకొంటాడు)

భార్య (చాంగ్ వద్దకువెళ్లి) అబ్బాయిని యిలా యివ్వండి

చాంగ్ : వద్దు! వద్దు!! నేనిప్పుడు చేసే పనీ లేదుగా - అబ్బాయిని కాసేపు ఎత్తుకుంటాను. (పిల్లాడిని బుజ్జగిస్తుంటాడు)

(తెర) ★

చాకిరి

(20-వ పేజీ తరువాయి)

అమ్మాయి పేరు విమల. ఇంటర్ ప్యాసయింది. నాజూకయిన మనిషి మితభాషిణి. ముహూర్తం నిశ్చయమయింది

పెళ్లయింది కూడా—వదిన కూడా వచ్చింది ఇరుగుపొరుగుల రాక హెచ్చింది. వాళ్ల హాస్యాలు మా వదినకి సరిపడలేదు.

ఒకరోజు నాతో అంది

"చూడవోయ్ వీళ్ళు వీళ్ల హాస్యాలు చూస్తే నాకు ఒళ్లు మండుతుంది నన్నంతా వాళ్లు 'ఎగ్జిబిషను'లో మృగాన్ని చూచినట్లు చూస్తున్నారు అయినా వీళ్లతో వస్తున్నాం. ఒకావిడ అంటుంది 'ఎంత చదివేవని 'ఇంటర్'ని చెప్పా 'మా వాడు అదే చదువుతున్నాడు. అయినా ఈకాలపు ఆడవాళ్లతో వేగలేక చస్తున్నాం. ఎందుకమ్మా యింతింత చదువులు చాకలిపద్దు వ్రాయడం వస్తే చాలు కదా. ఎంత చదివినా వుండలే గతి మనకి' అంటుంది. మరొక నారీమణి 'వంట చేత వవునా' అంటుంది. చూడవోయ్ గోపీ! నేను చదువుకున్న దానిని. నాకు వంట రాదు. వంటంటే తలనొప్పి. ఎప్పుడూ చీపురు చేత్తో పట్టలేదు. 'ఉద్యోగం' చేయమన్నా చేస్తా కానీ ఈవంటా గింటా చేయలేను" నేనీ విషయం అమ్మతో చెప్పా.

'అయ్యో ఖర్మ వంట రాదూ. ఇంకేం నలుగురల్లా అయిగుగురయాం బండెడు చాకిరీ వంట వచ్చేమో ఇద్దరం సర్దుకుపోగలం అనుకున్నా బాగానే వుంది" అంది అమ్మ

మర్నాడీ విషయం ఇరుగుపొరుగులకి తెలిసింది అంతా 'వింతమృగం'లా చూస్తున్నారు వదినని

ఏపని చెప్దామన్నా వదినకి లాభం లేదు ఒకరోజు అమ్మ వదినతో

'మాపమ్మా నేను ఈ పనితో వేగలేకుండా వున్నాను ఎదో కాస్తయినా పనిలో సహాయం చేయాలి. ఆ వంకాయలు కాస్త కోసి పెట్టమ్మా' అంది

వదినకి జాలి వేసింది కాబోలు

'సరే అత్తమ్మా నేను యిలా కూరోవ్వడం బాగలేదు 'డొమెస్టిక్ సైన్సు' చదివినా బాగుండేది అంది వదిన.

వంకాయలు కోయడంమాట అటుంచి చెయ్యి కోసుకుంది

గంజి వార్చడంలో కాళ్లమీద పోసుకుంది కాలంతా కాలింది ఆస్పత్రిలో నెలరోజులు గడిపాక తిరిగి వచ్చిందింటికి.

సుకుమారి అయిన తన భార్యకి ఇంత అన్యాయం జరగడం చూచి అన్నయ్య అమ్మతో 'ఇంకే పనీదానికి చెప్పొద్దు' అని నిష్కర్షగా చెప్పేశాడు.

ఇంక అమ్మేం చేస్తుంది

'బ్రోకాంబార్ ' అన్నట్టు రోజూ తనపని తాను చేసుకుంటోంది అమ్మ వదినకి ఒక పని చెప్తే ఒట్టు. అయినా మా అమ్మకి బండెడు చాకిరీ తప్పలేదు పాపం. ★

పన్నెండు గంటలు

(10-వ పేజీ తరువాయి)

తున్నది నిద్రలో మాలతి నిద్రపోతున్నదీ, కళ్లుమూసుకుని ఊరికే పడుకున్నదీ తెలియడం లేదు నెమ్మదిగా వెళ్లి లలిత దగ్గర కూర్చున్నాడు. వళ్లు పట్టుకు చూశాడు సలసల కాగిపోతున్నది మాలతిని పిలవడానికి ధైర్యం చాల్లేదు లలితవైపు చూస్తూ కొంచెంసేపు కూర్చున్న తరువాత .మాలతి "మీరు పడుకోగూడదా దేనికి అంత ఆదుర్దాపడతారు .. తెల్లవారేటప్పటికి జ్వరం జారుతుంది .." అన్నది మాలతి తన నుద్దేశించి అమాట చెప్తున్నదని అతనికి తోచలేదు. నిద్దలో మాట్లాడుతుంటున్నదేమో .మరి

నిద్ర సరిగాపట్టడం లేదు లలితకు జ్వరం తగ్గిందేమోనని చూస్తున్నాను ..దాని విషయమై నాకేమీ ఆదుర్దా లేదు ." అని అక్కడ నుండిలేచాడు చంద్రశేఖరం

మాలతికి నవ్వొచ్చినట్టు అనిపించింది. చంద్రశేఖరం వింత ప్రకృతి ఆమెకు తెలియంది కాదు

మళ్ళీ వెళ్ళి పడుకున్నాడన్న మాటే గాని అతనికి నిద్రపట్టలేదు తెల్లవారితే అతనికి కొంచెం ధైర్యం వచ్చేటట్లుగా ఉంది కాని తెల్లవారటంలేదు. రాత్రి ఎనిమిది గంటలనుండీ అతని మనసు స్వాధీనం తప్పింది చిన్న చిన్న విషయాలను ఈరకంగా బాధపడటం చంద్రశేఖరానికి అలవాటయినప్పటికీ, ఆరోజు మాత్రం అతన్ని పీల్చి పిప్పిచేస్తున్నది తనకు సైకాలజిస్టు తెలుసును తను అనవసరంగా ఎందుకు ఇంత బాధపడుతున్నాడో కారణం కని పెట్టడానికి ఆలోచించి విఫలుడైనాడు "నా బాధ ఇంత ..బాధపడి. బాధ.. బాధ.. అని నా మనసులో బోర్డు కట్టాడు భగవంతుడు ఎవరని ఎందించినా అను బింధింపుకున్నా తెల్లవారడం మాత్రం ఇంకా జరగలేదు నేనీ రకంగా బాధపడుతూ జీవించలేను నా జీవితానికి ఒక ఫుల్‌స్టాప్ పెట్టమని ప్రభుత్వం ఒక వరం అడుగుదామనుకున్నాడు "

ఇతన్ని ఇంకా బాధపెట్టేగాని తెల్లవార చంద్రశేఖరం కళ్లు గట్టిగా మూసుకుంటే ఉన్నాయి అతనికోసమే అన్నట్టుగా తెల్లవారింది సూర్యభగవానునికి నమస్కారం పెట్టి లేచి కూర్చున్నాడు చంద్రశేఖరం

ఆరు. ఏడు ఎనిమిది కావస్తోంది. ఏడుగంటలకు కాఫీ ఇస్తూ, "లలితకు జ్వరం కొంచెం జారింది " అన్నది మాలతి

శేఖరం ఏమీ మాట్లాడలేదు " తగ్గక ఏం చేస్తుందీ నీవంత ఆదుర్దాపడటం ఎందుకు " అన్నాడు.

"ఈపూట కూడా దానికి అన్నం పెట్టకుండా ఉంటే సాయంకాలానికి పూర్తిగా తగ్గిపోతుంది" అన్నది మాలతి

—ఎనిమిది గంటలయింది లలిత దగ్గరకువచ్చి "నాన్నగారూ. నాకు జ్వరం తగ్గిపోయింది మాతో దా అమ్మ అన్నం పెట్టనంటున్నది నే నివ్వాళ అన్నం తింటా. కలని దూరం చేసింది

దాదాపు పన్నెండుగంటలు మనస్సుతో పెనుగులాడుతున్న చంద్రశేఖరం లలితను దగ్గరకు తీసుకుని ముద్దు పెట్టుకున్నాడు ★



ఫ్రాణే వారి "అమర సందేశం" లో సుధాకర్‌గా మాస్టర్ టి మోహన్.



జంపన శ్రీ నంది వారి "మేనరికం"లో పేకేటి శివరాం, చంద్రశేఖరం.

చక్కని సాంఘికచిత్రం "పరివర్తన"

ఈ నెల ఒకటవ తేదీన విడుదల అయిన జనతా వారి "పరివర్తన" చక్కని సాంఘికచిత్రం. దీని దర్శకుడు తాతినేని ప్రకాశరావు, సంభాషణలు పినిశెట్టి శ్రీరామమూర్తి, పాటలు అనిసెట్టి సుబ్బారావు వ్రాశారు. సంగీతం సమకూర్చినవారు మోహనదాసు, చలపతిరావు. ఫొటోగ్రాఫర్ కమల్ ఘోష్. నిర్మాత వీరసింహ.

ఆనందరావు (ఎన్. టి. రామారావు) చంద్రశేఖరంగారి దత్తపుత్రుడు. లక్షాధికారి అయిన చంద్రశేఖరంగారు చనిపోతూ పసివాడైన ఆనందరావును తన దివాన్ రామయ్య (గౌరస్వామి)కు అప్పగించి, ఆస్తిని జాగ్రత్తగా కాపాడే బాధ్యత కూడా అప్పగిస్తాడు. రామయ్య స్వతహాగా మంచివాడవడంచేత, దానధర్మాలు చేస్తూ, విరాళాలిస్తూ, పనివారికి ఏటా బోనసులిస్తూ మంచివాడనిపించుకోవడమే కాక రెండు లక్షల ఆస్తిని ఎనిమిది లక్షలు చేస్తాడు. ఆనందరావు పెరిగి పెద్దవాడై ఇంటికి తిరిగి వస్తాడు. రామయ్య అతని ఆస్తిని అతనికి అప్పగిస్తాడు. ఆనందరావు స్వతహాగా తొందరపాటుకలవాడు. అందులో ఒక్కసారిగా ఆస్తి చేజిక్కడంతో అధికారగర్వం ఎక్కువౌతుంది. మొదట్లో రామయ్యపై అతనికి సదభిప్రాయం ఉన్నప్పటికీ, ప్రతివాళ్ళూ రామయ్యమంచితనాన్నే నిరంతరమూ కీర్తిస్తూ ఉండడం సహించలేకపోతాడు. అతనికి చలపతి (రమణారెడ్డి) సిచ్చయ్య (కుటుంబరావు) సలహాదర్లుగా చేరి రామయ్యమీద లేనిపోనివన్నీ చెప్పి ఇంకా పురెక్కిస్తారు. దీనికితోడు రామయ్య ఏటా మామూలుగా పనివారికి ఇస్తున్న బోనసులు ఆనందరావుతో చెప్పకుండా ఇస్తాడు. ఆనంద

★ పరివర్తన ★

తాను ఇళ్ల మీద ఇవేమీ సాగవని చెప్పి రామయ్యను అవమానిస్తాడు. రామయ్య దివాన్గిరీకి రాజీనామా ఇచ్చి వెళ్ళిపోతాడు.

రామయ్యకు సత్యం (నాగేశ్వరరావు), శివం (జూనియర్ నాగేశ్వరరావు), అని ఇద్దరు కొడుకులు, సుందరమ్మ (సావిత్రి) అనే కూతురు ఉన్నారు. సత్యం ఇంటర్ ఫస్టుక్లాసులో ప్యాసై పై చదువుకి వెళ్ళడానికి చూస్తూ ఉంటాడు. తండ్రికి ఉద్యోగం పోయినందువ డబ్బు లేదు. రామయ్య తాను ఇదివరకు సహాయం చేసిన వారు కొందరిదగ్గిరికి వెళ్ళి అర్థిస్తాడు. కాని వారెవ్వరూ సహాయం చేయరు. చివరికి చేసేదిలేక సత్యం తన చదువు కిదివరలో ఆనందరావు సహాయం చేస్తానన్నాడు కనుక అతనివద్దకు వెళ్ళి అర్థిస్తాడు. ఆనందరావు అవమానించి పంపిస్తాడు. ఈకష్టాలు భరించలేక రామయ్య మరణిస్తాడు. చెల్లీ తమ్ముల పోషణార్థమై సత్యం బస్సుకండక్టరుగా కుదిరి పనిచేస్తూంటాడు. అతనిమీద కత్తు కట్టిన ఆనందరావు ఆ బస్సురూట్ కొని వేసి సత్యాన్ని డిస్మిస్ చేస్తాడు.

ఆతరవాత ఆనందరావుదగ్గిర చేరిన దుష్టగ్రహాల్లో ఒకడైన చలపతి సుందరమ్మతో అశ్లీలాలాడి అవమానిస్తాడు. దీన్ని సహించలేక సత్యం చలపతిని బజార్లో పట్టుకుని తంతాడు. ఆనందరావు పోలీసులకు రిపోర్టు చేసి సత్యాన్ని జైల్లో పెట్టిస్తాడు. ఆతరవాత సుందరమ్మను, శివాన్ని ఇంట్లోనుంచి వెళ్ళగొడతాడు. వీథులపట్టిన సుందరమ్మ, శివం చెరోకదారీ అయిపోతారు. సుందరమ్మను అన్నదానసమాజం నడిపే సంజీవయ్య (మిక్కిలినేని) చేరదీసి ఆదరిస్తాడు. అక్కను కనుక్కోలేకపోయిన శివాన్ని బజార్లో బొమ్మలు అమ్ముకుంటూ తిరిగే తాత (రామకోటి) చేరదీస్తాడు.

ఈలోగా, ఆనందరావు ఆస్తిపై కన్ను వేసిన సాంబయ్య (కోడూరి) అనే వారకుడు చలపతినీ, పిచ్చయ్యనూ వశపరుచుకుని, వారికి డబ్బిస్తానని ఆశగొలిపి, చంద్రశేఖరంగారు ఆనందరావును పెంచుకున్నప్పుడు వ్రాసిన దత్తత డాక్యుమెంటును అపహరించవలెనని, అప్పుడు తనకు ఆస్తి వస్తుందనీ, కుట్రపన్నుతాడు. ఒక రోజున ఆనందరావు జన్మదినోత్సవం సందడిలో ఉండగా, చలపతి దొంగతనంగా ఇనప్పెట్టె తెరిచి డాక్యుమెంటు తీసి పిచ్చయ్యకిస్తాడు. తరవాత సాంబయ్య కోర్టులో ఆనందరావు ఆస్తికి వారసుడు కాడనీ, తానే వారసుడననీ కేసుపెట్టి గెలుస్తాడు. ఆనందరావు బికారియై, రౌడీలచేత తన్నులుతిని, జ్వరపడి అన్నదానసమాజానికి చేరుకుంటాడు. సమాజం నడిపే సంజీవయ్య తన కిదివరలో విరాళమిమ్మని అడిగినప్పుడు ఆనందరావు నిరాకరించినప్పటికీ అతన్ని ఆదరిస్తాడు. అక్కడే ఉన్న సుందరమ్మ ఆనందరావుకు పరిచర్యలు చేస్తుంది. ఈలోగా సత్యం జైలునుండి విడుదలై సమాజంలో తన చెల్లెలుందని విని అక్కడికి వస్తాడు. మొదట తన విరోధిఅయిన ఆనందరావుకు చెల్లెలు పరిచర్య చేయడం చూసి ఆగ్రహించినప్పటికీ, అతనికి పశ్చాత్తాపం కలిగిందని గ్రహించి, క్షమిస్తాడు. తరవాత పోయిన డాక్యుమెంటును పట్టుకోడానికి ఆనందరావూ, సత్యం ఆరాత్రి పిచ్చయ్య ఇంటికి రహస్యంగా వస్తారు. అక్కడ తనతరఫున కొంతమంది రౌడీలతో సాంబయ్యా, మరికొంతమంది రౌడీలతో చలపతి, పిచ్చయ్యా ఉంటారు. వారిదగ్గిరనుంచి డాక్యుమెంటు తస్కరించి ఆనందరావూ, సత్యం పారిపోతూవుండగా రౌడీలు వెంటబడి పట్టుకుంటారు. గలభా జరుగుతుండగా, పోలీసులువచ్చి సాంబయ్యా, చలపతి, పిచ్చయ్యా, ఇతరరౌడీలను అరెస్టు చేస్తారు. డాక్యుమెంటు ఆనందరావుకే దక్కుతుంది. పోయిన ఆస్తి తిరిగివస్తుంది. దాన్ని అనుభవించే అర్హత తనదగ్గిర లేదంటూ ఆనందరావు దాన్ని తనుపసితనంలో దిక్కులేక తిరుగుతున్నప్పుడూ, పెద్దయి ఆస్తి పోగొట్టుకుని తిరుగుతున్నప్పుడూ ఆశ్రయమిచ్చిన అన్నదాన సమాజానికి రాసి ఇస్తాడు. చనిపోయిన చంద్రశేఖరం, రామయ్యల పరస్పర వాగ్దానాలను చెల్లించడానికి సుందరమ్మను ఆనందరావు వివాహమాడతాడు. కథ సుఖాంతంగా ముగుస్తుంది.

ఈ చిత్రంలో దర్శకుడుగా తాతినేని ప్రకాశరావుగారు పరిణత ప్రతిభ కనబరచారు. ఈయన ఇదివరలో డైరెక్ట్ చేసిన చిత్రాలన్నిటికంటె ఈ చిత్రం బాగున్నది. ఈ చిత్రంలోని కథావస్తువును పోలినవి ఇదివరలో మనం చూసి ఉన్నప్పటికి చిత్రణంలో ఉన్న కొత్తదనంవల్ల ఎంతో రక్తికట్టింది. సాధ్యమైనంతవరకూ లోపాలేమీ లేకుండా ప్రతి పాత్రనూ పోషించుకుంటూ వచ్చారు. ధనగర్వం కళ్ళకెక్కిన ఆనందరావుకూ, ఆత్మాభిమానమే ప్రధానంగా భావించే సత్యానికీ సంఘర్షణ బలంగా చిత్రించబడింది. కథలోని ప్రతి అంశాన్నీ జాగ్రత్తగా ఎస్టాబ్లిష్ చేసుకుంటూ బాగా నిర్వహించారు. దీనంతటికీ ప్రకాశరావుగారిని అభినందించవలసి ఉంది.

చిత్రం రక్తికట్టడానికి పినిశెట్టి శ్రీరామమూర్తిగారి సంభాషణలు చాలా తోడ్పడ్డాయి. చాలచోట్ల ఈయన వాడిన మాటలు వాడి, వేడి ఉన్నాయి. కొన్నిచోట్ల నాటకీయంగా నడిచిన ఈ సంభాషణలే సన్నివేశాలకు చురుకుదనం కలిగించాయి. కాని అవకాశం చిక్కడం తరవాయిగా, రచయిత పాత్రలచే ఉపన్యాసాలు అంటకట్టడం, కాపీబుక్కు నీతిసూత్రాలను విరివిగా వాడడం, ప్రాసమీద మోజు కనబరచడం కనిపిస్తుంది.

తరవాత ప్రశంసించవలసింది ప్రధాన పాత్రధారులైన ఎన్. టి. రామారావు, నాగేశ్వరరావులను, నాయిక సావిత్రిని. రామారావు, నాగేశ్వరరావు చాలకాలం తరువాత ఒకే చిత్రంలో నటించినందుకు తగ్గట్టుగా, తమ తమ పాత్రలను బాగా నిర్వహించారు. ఈ చిత్రంలో ఇద్దరూ సమఉజ్జీలుగా కనిపిస్తారు. రామారావులో అధికార దర్పం, నాగేశ్వరరావులో అభిమాన దర్పం మూర్తీభవించాయి. సావిత్రి కివ్వబడిన పాత్ర కథలో నిర్వహించిన దెక్కువ లేకపోయినప్పటికీ, సత్యానికి తగిన చెల్లెలుగా చక్కగా నటించింది. రమణారెడ్డి, కుటుంబరావు యథాప్రకారంగానే బాగా నటించారు.

మోహన్ దాసు, చలపతిరావు గార్ల సంగీతధోరణి ఆహ్లాదకరంగా ఉన్నది. ప్రజలు పదేపదే పాడుకొనేవిగా లేకపోయినా, బాగున్నాయి. అనిశెట్టి సుబ్బారావుగారు వ్రాసిన పాటలు చక్కగా ఉన్నాయి. ప్రత్యేకం బాక్సాఫీస్ ఆకర్షణలుగా కొన్ని సన్నివేశాలు, పాటలు, నృత్యాలు చేర్చబడినా అవి అసలు కథను పాడుచెయ్యలేదనే చెప్పాలి.

మనిషి ధనవంతుడైనంత మాత్రాన కళ్ళు మూసుకుపోయి ప్రవర్తించగూడదనీ, నైతికంగా మానవత్వాన్ని మించిన విలువ లేదని ఈ చిత్రం ఋజువు చేస్తుంది. అలా ఋజువు చేయడానికి అనుగుణంగానే కథకుడు కథ వ్రాసుకున్నారు. కథకుని ఆశయం స్పష్టంగా, సూటిగా వ్యక్తపరచబడడం వల్ల, కథ లోకసాంఘిక ప్రయోజనం ఉండడంవల్ల ఈచిత్రం విలువ హెచ్చింది. ఇంత మంచి సాంఘికచిత్రం తీసినందుకు దర్శకుడు ప్రకాశరావుగారినీ, జనతా నిర్మాతలను అభినందిస్తున్నాము. ★

సినిమాను గూర్చి టాల్‌స్టాయ్

ప్రపంచసారస్వతంలో టాల్‌స్టాయ్‌తో పోల్చదగినవారు అరుదుగా కనిపిస్తారు. తన జీవితకాలంలోనే ఆయన విశేషఖ్యాతి ఆర్జించాడు. రచయితగాను, వ్యక్తిగాను కూడా ఆయన అనేకులకు అభిమానపాత్రుడయ్యాడు. అందుచేత ఆయనపై సినిమా పరిశ్రమవారు మోజు పడడంలో ఆశ్చర్యం లేదు. కథావస్తువుగా అంతకంటె గొప్ప వ్యక్తి ఎక్కడ దొరుకుతాడు?

చనిపోయేనాటికి టాల్‌స్టాయ్ వయస్సు 82 ఏళ్లు. రష్యన్ సినిమాపరిశ్రమ వయస్సు 2 ఏళ్లు మాత్రమే. అనేకులు ఫొటోగ్రాఫర్లు ఆయన్ని అనేకసార్లు ఫొటోగ్రాఫ్ చేయడానికి అనుమతించమని కోరారు; వేధించుకుతిన్నారు. కాని ఆయన ఎవ్వరికీ అనుమతి ఇవ్వలేదు. అప్పటికి ప్రపంచ సినిమాపరిశ్రమ ప్రారంభదశలో కాకపోయినా ప్రాథమిక దశలో ఉంది. టాల్‌స్టాయ్ సినిమా లేమీ అప్పటికి చూడలేదు. ఆయనకు సినిమాల్ని గూర్చి ఏవిధమైన నమ్మకమూ లేదు. అందుచేత తన్ను ఫొటోగ్రాఫ్ చేయడానికి వచ్చేవారందర్నీ కసిరి పంపించేవాడు. కాని ఉత్సాహి అయిన ఒక రష్యన్ ప్రొడ్యూసరు, అలెగ్జాండర్ డ్రాంకోవ్ అనే ఆయన మాత్రం చివరికి సాధించగలిగాడు. 1908 ఆగస్టు 28 న టాల్‌స్టాయ్ 80 వ జన్మదినోత్సవాన్ని, ఆయన దినచర్యవివరాలను సినిమా తీస్తానని డ్రాంకోవ్ కోరాడు. టాల్‌స్టాయ్ ఒప్పుకోలేదు. "నాకు ఎందుకో బావుండదు. కంగారుగా ఉంటుంది. నేను అనుమతి ఇవ్వను. నా అనుమతి లేకుండా నువ్వు తీశావంటే—" అని టాల్‌స్టాయ్ బెదిరించాడు. ఆ తరవాత ఎన్నోసార్లు డ్రాంకోవ్ టాల్‌స్టాయ్‌ను బతిమాలడం, టాల్‌స్టాయ్‌కు కోపం రావడం, చివరికి విసిగిపోయి ఒప్పుకోవడం జరిగింది. అప్పుడాయన యాస్నాయా పోల్యానాలో ఉండేవాడు. ఆయన అక్కణ్ణించి మాస్కో వెళ్లే ప్రయత్నంలో ఉన్నాడు. ఆయన మాస్కో ప్రయాణాన్ని, మాస్కో వీధుల్లో భార్యాసహితుడై నడవడాన్ని డ్రాంకోవ్ ఫిలిమ్ తీశాడు.

మాస్కోలో ఉండగా టాల్‌స్టాయ్ భార్య సోఫియా ఆండ్రియెవ్నాతోనూ, కుమార్తె అలెగ్జాండ్రా టాల్‌స్టాయాతోనూ కలిసి బోల్‌షాయ్ థియేటరులో వీదన్నా ప్రదర్శనం చూద్దామని వెళ్లాడు. అప్పుడు వేసవికాలం కనుక థియేటరు మూసివేసి ఉంది. అందుచేత ఆయన ఏదో సినిమాకు వెళ్ళాడు. సినిమా హాలులో వాళ్ళందరూ ఆయన్ని గుర్తుపట్టి పదేపదే వెనక్కి చూడ మొదలుపెట్టారు. సినిమా చాలా పాడుగా ఉంది. సినిమా చూస్తూ టాల్‌స్టాయ్ ఇలా అన్నాడు:

"ఇది చూస్తుంటే నాకు విచారం కలుగుతోంది. విజ్ఞానాన్ని, గొప్పగొప్ప ఆశయాలను వెదజల్లడానికి ఉపయోగపడవలసిన మహత్తరసాధనం ఫిలిమ్. అటువంటిది ప్రజల మెదళ్లలో చెత్తనింపడానికి ఉపయోగపడుతోంది. ఫిలిమ్‌ద్వారా ఎంత జాగ్రత్తి చూపించవచ్చును! వివిధ దేశాల, జాతుల జీవితాన్ని స్టడీ చేయడానికి దీన్ని ఉపయోగిస్తే ఎంత బావుంటుంది!"

సినిమా ముగియకముందే ఆయన లేచి వెళ్ళిపోయాడు.

ఆ తరవాత డ్రాంకోవ్ తను తీసిన ఫిలిమ్ చూపించాడు. టాల్‌స్టాయ్ అదివరకు కనీసం ఒక్క సినిమానైనా చూసి ఉన్నాడు. కాని తనను తనే చలనచిత్రంలో చూసుకునేటప్పటికి ఆశ్చర్యపడ్డాడు. ఆయన డ్రాంకోవ్‌తో ఇలా అన్నాడు!

"రష్యన్ వాస్తవ వాతావరణాన్ని సినిమా చూపించాలి. భయానకమైన యథార్థంయొక్క పరిణామాన్ని ఫిలిమ్‌పై రికార్డు చేయాలి. అతుకులు బొతుకులైన ఇతివృత్తాలకోసం వెదకడం మానివేసి రష్యన్ జీవితాన్ని ఉన్నదున్నట్లుగా చూపించాలి."

టాల్‌స్టాయ్ కుమార్తె డ్రాంకోవ్‌కు సలహా ఇచ్చింది: రష్యన్ రైతుల ఆచారవ్యవహారాలను, వారి వేషధారణను సినిమా తీస్తే బాగుంటుందని. ఈ సలహాను టాల్‌స్టాయ్ సమర్థిస్తూ "అవునవును. ఆమె అన్నది నిజమే. ఆమె సలహా విను. అది చాలా బావుంటుంది. మన రైతుల జీవితం నుంచి నేర్చుకోవలసింది చాలా ఉంది," అన్నాడు. అని తన చేతులో ఉన్న "రష్యన్ రైతు" అనే తన పుస్తకం పేజీలు తిరగవేస్తూ, "ఈ పుస్తకం చూడు, ఫొటోగ్రాఫర్‌కు కావలసిన ఇతివృత్తం ఇందులో ఎంతఉందో," అన్నాడు.

డ్రాంకోవ్ ఆయన్ని ఏదైనా రాసిపెడితే తను సినిమా తీస్తానని అడిగాడు. "ఊహూఁ నేను రాయను" అని ఆయన నిరాకరించాడు. తరవాత కొంత చర్చ జరిగింది. చివరి కాయన "నేను సినిమటోగ్రాఫ్‌కు తప్పకుండా రాస్తాను" అని వాగ్దానం చేశాడు.

రచయితలకు మనవి

మాకు కథలు, గేయాలు, చిత్రాలు, ఫొటోలు పంపేవారు ఈ క్రింది అంశాలను గమనించ ప్రార్థన.

ప్రచురించని వానిని తిప్పిపంపగోరే వారు బుక్ పోస్టుకు అవసరమైన స్టాంపులను, రచనలూ, చిత్రాలూ, ఫొటోలతోనే చేర్చిపంపాలి.

బుక్ పోస్టుకు అణా స్టాంపుకు తక్కువ కాకుండా పంపాలి.

రచనలను కాయితానికి ఒకే వైపున సిరాతో వ్రాసిపంపాలి.

ఫొటోలు కనీసం కార్డు సైజులో వుండాలి. నెగటివ్‌లు స్వీకరించబడవు.

చిత్రాలు ఇండియన్ ఇంకుతో వేసిపంపాలి. రంగుల చిత్రాలు స్వీకరించబడవు.

• ప్రచురణ విషయాన్ని వెంటనే తెలియచెయ్యడం కష్టం


నిరాకరించబడిన రచనలను తిప్పి పంపడానికి మాకు కనీసం ఒక మాసమైనా వ్యవధి అవసరం. ఫొటోలు, చిత్రాల విషయంలో యింకా ఎక్కువ వ్యవధి కావలసివుంటుంది.

ప్రచురించే వానిని గురించి ప్రచురించే ముందు మాత్రమే తెలియపరచగలము.

మాకు పంపిన రచనలను, ఫొటోలను, చిత్రాలను గురించి మా కార్యాలయం నుంచి ఎవ్విధమైన సమాచారమూ అందనిదే, వాటి ప్రతులను యితర పత్రికలకు పంపవద్దని ప్రార్థన.

రచయితలూ, చిత్రకారులూ, సహృదయంతో సహకరించగలరని విశ్వసిస్తున్నాము.

—సంపాదకుడు.



"మా గోపి"లో జమున, వెంకటేశ్వర్, నరసింహారావు.

★ సినిమానుగూర్చి టాల్‌స్టాయ్ ★

తరవాత టాల్‌స్టాయ్ స్వయంగా ప్రోత్సహించగా డ్రాంకోవ్ రష్యన్ రైతులను గూర్చి ఒక సినిమా తీశాడు అందులో రష్యన్ రైతుల వివాహ సంప్రదాయాలు, నృత్యాలు, విందులు వివరంగా ఉన్నాయి టాల్‌స్టాయ్ ఆ చిత్రం తీస్తున్నప్పుడు దగ్గిరే ఉన్నాడు కెమెరాముఖం ఎరగని రైతులు తమతమ పాత్రలను చక్కగా నిర్వహించడం చూసి ఆయన మెచ్చుకున్నాడు అయితే ఈచిత్రానికి ఆయన సలహాదారుగా మాత్రమే ఉన్నాడు కాని, ఆయన ఒక్కముక్క రాయలేదు, డైరెక్టు చేయలేదు

టాల్‌స్టాయ్ భార్య సోఫియా తననూ, తన భర్తనూ సినిమా తీయవలసిందని డ్రాంకోవ్‌ను బంప్రుకుతి నేది ఒకసారి ఆమె అతన్ని "నేను నాభర్తను విడాకు లిచ్చానని ఒక పత్రిక వ్రాస్తపడింది అది అబద్ధమని నిరూపించడానికి నన్నూ నాభర్తనూ సినిమా తీయ"మని అడిగింది ఇదంతా టాల్‌స్టాయ్‌కు మహోచిరాగ్గా వుండేది "సోఫియా ప్రవర్తన రోజురోజుకీ విపరీతంగా ఉంటోంది," అని ఆయన తన ఆఖరి రోజుల్లో డైరీలో వ్రాశాడు

టాల్‌స్టాయ్ చనిపోయిన రెండుసెలల తరవాత డ్రాంకోవ్ "రైతు వివాహం" అని తను తీసిన చిత్రం విడుదలచేస్తూ "రచయిత డైరెక్టరు టాల్‌స్టాయ్" అని పబ్లిసిటీ చేశాడు ఇది శుద్ధ అబద్ధమైనా ఆయన భార్య సోఫియా ఖండించకుండా ఊరుకుంది

ఈసంగతులన్నీ టాల్‌స్టాయ్‌కుమార్తె అలెగ్జాండ్రా "ట్రాజెడీ ఆఫ్ టాల్‌స్టాయ్" అనే పుస్తకంలో వ్రాసింది (ఒక బ్రిటిష్ పత్రికలో వ్యాసం ఆధారంగా)

సినిమా వార్తలు

"వదినగారి గాజులు"

గోపుల్ పిక్చర్సువారి "వదినగారి గాజులు" ప్రారంభమవుతున్నది ఈ చిత్రంలో అంజలీదేవి, అమరనాథ్, చలం, రేలంగి మున్నగువారు నటిస్తున్నారు మాటలు పినిశెట్టి, పాటలు అని శెట్టి వ్రాశారు సంగీతం ఘంటసాల వెంకటేశ్వరరావు

ఈ నెలా వచ్చే నెలా చాలా చిత్రాలు విడుదలకావచ్చు అయిదేశ్యగా నిర్మాణంలో ఉన్న "మేనరికం" ఒకటే, "వద్దంటే డబ్బు", "అమరసందేశం", "అన్నదాత" మొదలైనవి విడుదలకావచ్చును

విజ్ఞానవీధులు

"డాక్టర్"

చిట్టిప్రశ్నలకు జవాబులు

గు. శ్రీనివాసకృష్ణశర్మ, గుంటూరు

మా ఇంటిప్లాను—ముందు వరాండా ఇదీ, వరండామీద గది ఇదీ, ఇది హాలు, ఇది గది, ఇది వంటయిల్లు అని—ప్లాను చూపగలరు కదా? అలాగే మా ఊరి రోడ్లూ, పార్కులూ, రైలుస్టేషనూ, ఫ్యాక్టరీలూ చూపే ప్లాను మా ఊరి మ్యునిసిపల్ ఆఫీసులో వుంటుంది. అది ఎవరు రాశారూ? సర్వే డిపార్ట్మెంటువాళ్లు అదేరీతిగా జిల్లా మ్యాపులూ, రాజధాని మ్యాపులూ రాస్తారు.

తీరాల మ్యాపులుకూడా తీరరేఖ వెంబడి ప్రయాణించే స్టీమర్లలోనుంచిగాని, విమానాలైతే తీరము వెంబడిని సర్వే చేస్తూ ప్రయాణము చేస్తూగాని కొలతలు తీసుకుని, రాస్తారు.

రాకెట్లలో కెమేరా లమర్చి నూరు మైళ్ల దూరానికి అవి వెళ్ళిన తరవాతనే భూమియొక్క ఫోటో తీసే ఏర్పాటుచేస్తే తీరరేఖ ఏర్పాటుగా తెలియడమే కాక, భూగోళపు వంపుకూడా ఫోటోలో తెలుస్తుంది.

ముందు ముందు ఇలాటి మ్యాపులు తయారు చెయ్యబోతారనుకో వచ్చును.

ఇంగ్లండుకి దక్షిణమున ఉన్న వైట్ ద్వీపపు తీరరేఖ చాలా చక్కగా వచ్చింది ఏరో ప్లేనుల ఫొటోగ్రాఫులలో. ఈ ఫొటోగ్రాఫు పద్ధతివల్ల సముద్రపు తాకిడికి తీరరేఖ ఏరీతిగా తరిగిపోయేదీ బాగా తెలుస్తుంది.

* * *

ము. నరసింహారావుగారు, ఖమ్మంమెట్టు

నిద్ర అనగా నూటికి నూరుపాళ్ళు మైమరపు - అనగా చావు - కాదు. నిద్రలో ఉన్న మనిషిని లేపడము సాధ్యమే కదా! పెద్దదెబ్బతో, వెలుగో, ఉష్ణతో, శరీరానికి సోకితే లేచిపోతారు కదా? అంటే నిద్ర నూటికి నూరుపాళ్ళు నిద్రకాదు. నిద్ర కంటె క్లోరోఫారమ్ మైకము గొప్పది.

—మబ్బు అంటే చల్లబడిన నీటియావిరి అన్నమాట. పగలల్లా మంచి యెండకాస్తే సాయంత్రానికి మబ్బు లేర్పడడములో వింతయేమిటి? వేసంగిలో సాయంత్రపు జల్లులు చూడలేదా మీరు?

బి. శ్రీహరనాథ్ గారు, కనిపారవుపేట

—'భూమి సూర్యుడిచుట్టూ ఎందుకు తిరుగుతోంది?' అన్న ప్రశ్నకి జవాబుగా "రాయికి తాడుకట్టి తిప్పితే రాయి తిరిగినట్టు" అని సామాన్య సమాధానము చెప్తాము గాని, రాయీ భూమీ తిరిగే శక్తులలో భేదము లేదనగలమా? రాయి వర్తులాకారంలో తిరుగుతుంది, భూమి అండవృత్తమార్గములో తిరుగుతుంది. కారణమేమిటంటారా? ఒక సూర్యుడివంటి గోళము చుట్టూ విలోమవర్గ సూత్రము (*Inverse square law*) ననుసరించి తిరిగే గోళము (భూమీ, అంగారకుడూ, గురుడూ మొ॥) అండవృత్తమార్గములో తిరుగును" అన్న సూత్రము వర్తించడమువల్ల. తాడు కట్టి తిప్పే రాయి తాడుయొక్క పొడవు కంటె ఎక్కువ దూరము పోలేదుకదా! ఆ పొడవే రాతిని అండవృత్తమార్గములో తిప్పవలెనంటే రాతిని చేతివైపు లాగే శక్తి విలోమవర్గ సూత్రవర్తి కావలెను. ఆచరణలో అది కాదు. కనుక రాయి అండవృత్త మార్గములో తిరగదు.

* * *

యం. బి. వి. ప్రసాదరావుగారు, రేలంగి

—వెంట్రుకలు నెరసిపోడానికి కారణాలు చాలావున్నాయి. అయితే చిన్నతనంలోనే వెంట్రుకలు నెరసిపోడానికి గాని, ఊడిపోయి తలఅంతా కాని కొంత కాని బట్టతల కావడానికి కాని వంశపరంపరాగతమే కారణమంటున్నారు ఆధునిక వైజ్ఞానికులు.

—త్రాచు పగగాథలు తప్పులుతప్పులు. కాని ఆ పామే ఒకణ్ణి వెంటబెట్టినట్టు ఊహ శక్తిలేదు. కోరలున్న పామునే వేర్పుగా పట్టి దాన్ని "ఆడించి" చివ్వరికి పుట్టదగ్గర వదలిపెట్టిన వారిమీద పాము పగబట్టదు!

* * *

లా. డి. గంగరాజుగారు, గుణుపురం

—సినీమాలలో అద్దాలకు విడిగా మాత్రమే కాక ఆ అద్దాలలో ఒక పాత్ర బింబము కనబడేటట్టుకూడా ఫోటో తీస్తారు. ఇలాగ తీసేటప్పుడు కెమెరాని ఒకపక్కకి పెట్టి ఫోటో తీస్తారు. గోడకి ఏటవాలుగా రబ్బరుబంతిని కొట్టినప్పుడు బంతిగోడనించి ఏటవాలుగా ప్రక్కకి తూలినట్లే, సినీమాలో పాత్రధారి ముఖము నించి ఒయల్దేరే వెలుగు కిరణాలు అద్దము మీద పరావర్తమై కెమేరాకి అందుతాయి. కెమేరా ముఖము పాత్రధారికి కనబడుతుంది. అతను నటి[illegible]ని ఫోటో తియ్య బడుతుండదుగదా!

* * *

వై. కోటేశ్వరరావు, తెనాలి

—ఏ వస్తువుకేనా ఆధారమున్నది ఉండి తీరుతోంది అంటారా? ఆకాశములోని చంద్రబింబమూ సూర్యబింబమూ, గ్రహములూ, నక్షత్రములూ—అన్న ఖగోళములకన్నిటికీ ఆధారమున్నది కనపడదే! వాటికి ఆధారమున్నదే ఉండియుంటే కంటికి దూరదర్శినికి కనపడాలికదా? ఇక భూమికి మాత్రము ఆధారము ఉండితీరాలని ఎందుకనుకోవాలి?


* * *

డి. వి. దుర్గాప్రసాద్, ఒంగోలు

—తెల్లని మేఘాలు దూదిపేళ్ళలాగ కనబడేవి, గాలి ఆవిరి చేరి, పైపైకి లేచిపోతూన్న మబ్బులు. నల్లటివి ఆవిరి చల్లబడి దట్టమైన నీటిబిందువులుగా ఏర్పడి మిగతా ఆవిరితో కలిసి ఉన్నట్టివి. నల్లమేఘమే వాన కురుస్తుందన్న నమ్మకం మిందువల్లనే.

—పరమాణువు విచ్ఛేదమై ఆ ముక్కలలో బరువు ఏమైనా తక్కువైందంటే ఆ తగ్గిన బరువు శక్తిగా మారియుంటుందని అందరికీ నేడు తెలుసు. అయితే అన్ని పరమాణువులనుంచీ ఇలాగ శక్తి లభించదు. యురేనియమ్ అనే మూల పదార్థముయొక్క మూడు రూపాంతరములలోనూ కనిష్ఠరూపి యగుఅణువుమాత్రమే భిన్నమైనప్పుడు శక్తి నివ్వగలదు. మామూలుగా గనిలో దొరికే యురేనియము ఖనిజములో నూటికి ఒకటిలు కూడా ఈరకపు యురేనియముండదు. కనక యురేనియము ఖనిజమునుండి పనికివచ్చే యురేనియమును విడదియ్యాలి. తర్వాత ఈ పేలుడు వరుసను అపాయము లేకుండా ఎంత ముద్దవరకూ కూర్చవచ్చునో తెలుసుకోవలెను. అపిమ్మట ఈ ముద్దలోని యురేనియము అణువులన్నీ పేలితీరటానికి ఎన్ని న్యూట్రానులను విడుదల చెయ్యవలెనో లెక్క కట్టుకుని, అన్ని న్యూట్రానులూ తయారు చేయగల పొలోనియమ్ రేడియమ్ మిశ్రమమును కావలసిన క్షణంలో చక్కగా కలిసేటట్టూ, ఈ మిశ్రమము కావలసిన క్షణంలో యురేనియమును కొట్టుకొనునట్లూ చేయవలెను. అకస్మాత్తుగా ఇది పేలిపోకూడదు. కనక ఎవరెస్టుకి దారి తెలుసుకోడానికీ ఎవరెస్టు శిఖరాన్ని చేరుకోడానికీ చాలా అంతరు వున్నట్లే ఏటంబాంబు నిర్మాణము బహుశా ఈసూత్రాన్ని అనుసరించివుంటుందని తెలుసుకోడానికీ, ఏటంబాంబు నిర్మించడానికీ అంత కాకపోయినా కొంత అంతరు వున్నది.

—బుద్ధుని చెవులు దీర్ఘములని వాడుక ఉండినది. ఈ వాడుకనుబట్టియే శిల్పులు బుద్ధవిగ్రహాలకు దీర్ఘకర్ణము లమర్చినారు.



“అమర సందేశం”లో ఒక సన్నివేశంలో అమరనాథ్.



“గాంధీ పథ్”లో ఒక సన్నివేశం

గ్రంథ స్వీకారము

గ్రామాయణం రచన ఆరుద్ర ప్రచురణ కుబేరా ఎంటర్‌ప్రైసెస్ లిమిటెడ్, 21, సుంకు రామ చెట్టి వీధి, మద్రాసు 1 వెల రు 1

అలనాటి రామాయణగాథ యీనాటి తెలుగు గ్రామంలో పునరావృత్తం అయితే ఎలా వుంటుందోననే వూహ కలిగి ఆరుద్ర తామీగ్రామాయణాన్ని రచించానని ‘చెప్పవలసిన’ దాంట్లో చెప్పారు ‘కాని అనుకున్న బాణీలో రాయలేకపోయా’నని ఆయన చెప్పనే చెప్పారు ఆ ‘అనుకున్న పద్ధతి’ ఎలా వుంటుందో తెలియదు కాని, వున్న పద్ధతిమాత్రం మొదట్లో మహా బాగానూ పోనుపోను పేలవంగానూ, అంతకంటే పేలవంగానూ తయారైంది అందుచేతనే అనిపిస్తుంటుంది — ఆరుద్రలాంటి రచయితలు కూడా అస్తమానం ‘బ్లూ ప్రింట్లు’లో బయటపెట్టేపద్ధతి ఎప్పటికైనా మానేస్తే బాగుంటుందని ★

Edited Printed & Published by S Sambhu Prasad at the Andhra Patrika Press 7 Thambu Chetty St, Madras



విసనకర్రలాగ
విచ్చుకున్న వెంట్లు



ఎవరెవరో అడుగ
లిడి నడిచిన చోట్ల.

ఫొటోలు బి రంగ
నాథన్ (మద్రాసు)